పై గ్రంథప్రకటనమువలన తంజావూరిలో నిక్షిప్తములై యున్న గ్రంథముల విలువ యోగ్యత ఆంధ్రసాహిత్యమున వానికి గల ప్రాముఖ్యత తెలుఁగు వారికి తెల్లమైనది. వాని విశిష్టత వెల్లడియైనది. అందలి గ్రంథములను గూర్చి యింకను హెచ్చుగా తెలుసుకొనవలె నని కుతూహలము గలిగినది. ఆ కారణముచేత సరస్వతీ మహాలు గ్రంథాలయము వారందలి గ్రంథములను గూర్చి యీ ద్వితీయసంపుటము నాంధ్రమహాజనులకు నందఁజేసియున్నారు. దీనికి సంపాదకులు శ్రీ వి. సుందరశర్మగారు.

ఈ ద్వితీయసంపుటమున పూర్వసంపుటము లేక ప్రథమసంపుటము కన్న కొన్ని విశేషములు గలవు.

1. ప్రథమసంపుటమున కేవలము సాహిత్య కావ్యప్రబంధ వాఙ్మయమును గూర్చియే హెచ్చుగా వివరణములు గలవు. ఈ సంపుటమున సంగీత, నాట్య, పద, గేయ శాఖలను గూర్చిన గ్రంథసంచయ వివరణము సంపూర్ణముగా గలదు. మఱియు జ్యోతిషము, వైద్యము, గజవైద్యము, పశువైద్యము మున్నగువానినిఁ గూర్చి వివరణ కలదు. వీనిలో చాల యపూర్వ గ్రంథములు సూచితములైనవి.

2. తంజావూరు తెలుఁగు తాళపత్ర ప్రతులు మహారాష్ట్ర రాజుల కాలములో చాలవఱకు గ్రంథలిపి, దేవనాగరిలిపి, మహారాష్ట్రలిపులలోను వ్రాయఁబడినవి. పూర్వసంపుటమున నది "గ్రంథలిపిలో నున్నది" అని చెప్పుట తప్ప వివరణలు లేవు. ఈ సంపుటమున సంపాదకులు ప్రతి తాటియాకును పరిశీలించి, వానిలో వ్రాయఁబడిన పద్యములను, విశేషములను నుదాహరించిరి.

3. గ్రంథభాగములు ప్రత్యేకముగా లభింపగ, నేఁడు నేఁడుగా నొకటి, రెండు, కొన్నిచోట్ల యంతకన్న నెక్కువగ దొరకిన పద్యములను "చెదరిన ముత్యాలు" అన్న శీర్షిక క్రింద నిచ్చి, యనుబంధముగా నిందు సంపాదకులు ప్రకటించినారు. ఇది యెంతయును సముచితము. దీనివలన నాయా పద్యములను వ్రాయసకాం డ్రెందునుండి సంగ్రహించిరో మనము తెలిసికొనగలుగుదుము.

ఇట్టి ప్రత్యేక విశిష్టలక్షణములు గల యీ మహా గ్రంథమును, సంధానించినవారు గ్రంథాలయమునందలి తెలుఁగు పండితులు శ్రీ విఠల దేవుని సుందరశర్మగారు. కేవల మొకే లిపితోఁగాక బహు లిపులతో

నుండి తల తోకయు లేని తాళపత్రములను జాగరూకతతో పరిశోధించి సంధానించి, గ్రంథవర్గీకరణ మొనర్చి, దిద్ది తీర్చినవారు శ్రీ సుందరశర్మగారే. ఈ సందర్భమున వారు చేసిన వాఙ్మయపరిశ్రమ యసాధారణమైనది. ఇందులకై వారిని మనఃపూర్వకముగా నభినందించుచున్నాను. ఈ గ్రంథము సర్వాంగసుందరముగా నున్నదని యన్న నందతిశయోక్తి లేదేమో! సంధానకర్తల నామధేయమే- "సుందర" శర్మగదా!

ఇట్లే యాంధ్రసాహితి కావశ్యకముగాఁ గావలసిన "తంజావూరి సరస్వతీ మహాలు తెలుగు గ్రంథసూచిక తృతీయభాగమును" వీరి సంపాదకత్వమున వెలువడుఁగాత.

ఈ గ్రంథమునకు ప్రారంభమునుండియు మున్నుడి వ్రాయుఁడని కోరుటయే గాక, అనేక విషయములు నాతో సంప్రతించి, యాంగ్లేయ భాషలోఁ గూడ పీఠికను వ్రాయఁ బ్రోత్సహించిన శ్రీ సుందరశర్మగారికి నే నత్యంతము కృతజ్ఞుఁడనై యున్నాను.

ఈ గ్రంథమునకు తెలుఁగున మున్నుడిని, యాంగ్లేయ భాషలో పీఠికను వ్రాయుట కనుజ్ఞ నిచ్చిన తంజావూరి సరస్వతీమహాలు గౌరవ కార్యదర్శి శ్రీ యస్. గోపాలను గారికి సర్వదా సర్వథా కృతజ్ఞుఁడనై మత్ప్రణామాంజలి సమర్పించుచున్నాను.

మదరాసు.
౩౧-౧౦-౧౯౫౮.

నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.
విద్యారత్న
మద్రాసు విశ్వవిద్యాలయాంధ్రభాషా శాఖాధ్యక్షుఁడు.

ఉపోద్ఘాతము

I

చారిత్రకభూమిక :

విజయనగరసామ్రాజ్యకాలమునకుఁ దర్వాత ఆంధ్ర సారస్వత ప్రపంచమున ముఖ్యముగఁ బేర్కొనఁదగిన కాలము తంజావూరు ఆంధ్ర నాయకరాజులకాల మనియే చెప్పనొప్పును. అనితరసాధారణప్రతిభా సంపన్ను లగు కవిపండితులతో విరాజిల్లిన నాటి నాయకరాజసభా మంటపమును మన భావనావీథిలోనికి రానిచ్చినచోఁ బులకాంకిత దేహులమై దిగ్భ్రమకు లోనగుదుము. ఆంధ్రభాషాభ్యున్నతిపై నాటివారి కుండిన స్పృశసమ్మకము, అకుంఠితదీక్ష, నిర్విరామకృషి మొదలగునవియే వారిని చిరస్మరణీయులను జేసినవి. అప్పటివారి నిరంతరకార్యవ్యగ్రత నేటికిని మనల ముగ్ధులఁ జేయుచున్నది. అట్టివారి యకుంఠితదీక్షా ఫలితమే, నేటి విశ్వవిఖ్యాత మగు సరస్వతీమహాల్ గ్రంథాలయ మను టలో సందియము లేదు. ఉత్తమోత్తమము లగు ప్రబంధములు, ద్విపద కావ్యములు, యక్షగానములు, దండకములు, పదములు, కీర్తనములు మొదలగు నిర్మాణములలోను, గీర్వాణభాషలో విఖ్యాతము లైన గ్రంథ ముల నాంధ్రమున ననువదించి యందఱికి నందుబాటులోనికిఁ దెచ్చుట లోను వారి యమోఘమైన కృషి వేనోళ్ళ శ్లాఘింపఁదగినది. గీర్వాణ భాషలోను వారి నిర్మాణము లత్యుత్తమములుగ విలసిల్లినవి.

తంజావురాంధ్రనాయకరాజ్యపరిపాలనాకాలమును బేర్కొనుపట్ల ముఖ్యముగ రఘునాథనాయకుని (1614-1633) కాలము, నతని కుమా రుఁడు విజయరాఘవనాయకుని (1633-1673) కాలమును నాంధ్ర వాఙ్మయజగత్తునకు స్వర్ణయుగ మనుటలో నత్యుక్తి యుండదు. ప్రభువు లనే గ్రంథనిర్మాణమునకుఁ బ్రోత్సహించి నిరర్గళముగ వారి లేఖినిని బ్రసరింపఁజేసిన మధురాతిమధుర మైన కాల మది. తత్ఫలితముగ రఘు

నాథనాయకునిచేతను విజయరాఘవనాయకునిచేతను విరచింపఁబడిన పెక్కు గ్రంథములు నేటికిని మనకు లభించుచున్నవి. తంజాపు రాంధ్రనాయకరాజుల కాలమునాటి యాంధ్రగ్రంథము లెన్నియో మనకు దొరకుట లేదు; కాని కాలక్రమమున నవికూడ దొరకవచ్చునని యాశ యింకను సడలిపోలేదు.

ఈ ప్రకారము A. D. 1535 న మొదలుపెట్టి 1675 వరకు తంజా వూరును బరిపాలించిన ఆంధ్రనాయకరాజవంశ మంతరించిన వెనుక 1676న మహారాష్ట్రరాజుల రాజ్యపరిపాలనాకాలము వచ్చినది. 1676న మొట్ట మొదటఁ దంజాపురమును బాలించిన మహారాష్ట్ర రాజు 'ఏకోజి'. మహారాష్ట్రరాజుల రాజ్యపరిపాలనాతంత్రములును, రాజకీయపరిస్థితులును వేరువిధముగ నుండుట సహజమే. కాని నాయకరాజులవలెనే మహా రాష్ట్రరాజులును సారస్వతోపాసకులై యథాప్రకారముగ సారస్వత వ్యాసంగముల నడిపించుచుండిరి. మహారాష్ట్రరాజుల కాలమున నాయక రాజుల కాలమునాటి రీతు లెన్నియో మార్పుఁ జెందియుండినప్పటికిని వాఙ్మయాభివృద్ధి మాత్రము కుంటువడక దినదినాభివృద్ధి నందుచుండినది. అద్దానికి మహారాష్ట్రరాజుల నిరవధికసారస్వతతృష్ణయే ముఖ్యకారణ ముగఁ జెప్పవలసియున్నది. తత్ఫలితముగ మహారాష్ట్రరాజులకుఁ బూర్వు లైన నాయకరాజుల కాలమునాటి వాఙ్మయసమృద్ధి యంతయు మనకు దొరికినది. ఈ విషయమున సారస్వతజగత్తు మహారాష్ట్రరాజవంశమున కెంతయో ఋణపడియున్నది.

మహారాష్ట్రరాజులును స్వయముగ కవులై నిరాఘాటముగ నాంధ్రగ్రంథములను సృష్టించి తమ యాంధ్రవాఙ్మయాభిరుచిని ప్రపంచ మునకుఁ జాటి యాంధ్రవాఙ్మయసృష్టిలో నాయకరాజులకు తాము తీసి పోలేదని నిరూపించుకొనిరి. అందులో శాహామహారాజు (1684-1711) సంస్కృతాంధ్రములలో నసమానప్రావీణ్యము గల కవి. ఆంధ్రభాషలోఁ జాల యక్షగానములను రచించెను. సంగీతశాస్త్రములో నాట్యశాస్త్ర ములో నసమానప్రజ్ఞ గలవాఁడు. ఇతఁడు అభినవభోజుఁ డని ప్రఖ్యాతిఁ

గన్న శాస్త్రశ్రేష్ఠుఁడు. ఇతనిని గుఱించి యనేకు లగు పండితు లనేక విధములుగ వ్రాసియున్నారు.

(D. 822) B. 10305 సంఖ్యగల గ్రంథములో :

క. కవిరాజు లైన రాజులు
భువిలో మీరొకరు మున్ను భోజుం డొకఁడే
యినతేల మీతో సము లగు
కవిరాజులు లేరు భువిని గన శాహేంద్రా !

ఇతని కాలమున సంగీతనాట్యశాస్త్రములలో సకలవిధపరిశోధనలును జరిగినవి. నేటికిని శాహామహారాజు కాలమునాటి తెలుఁగులో వ్రాయఁబడిన సంగీతగ్రంథములు సరస్వతీమహాల్ గ్రంథాలయమున భద్రపరుపఁబడియున్నవి. అనేకవిధముగ పదములు, కీర్తనలు మొదలగు గానవిభాగములును నితనికాలమున సర్వతోముఖవ్యాప్తిని జెందినవి.

మహారాష్ట్రపరంపరలోని రాజు లందఱును ఆంధ్రవాఙ్మయపోషకులే ; అందఱును తెలుఁగుకవులే. కడపటి మహారాష్ట్రరాజు శరభోజి (1798-1832) ఈ సరస్వతీమహాల్ గ్రంథాలయము నత్యున్నతికిఁ దెచ్చిన మహనీయుఁడు. అతఁ డనేకభాషలను నేర్చినవాఁడనియు, గ్రంథాలయాభివృద్ధికై యనేకవిధములఁ బాటుపడి యనేకగ్రంథముల సేకరించి, బహుగ్రంథముల వ్రాయించి, యుత్తమశ్రేణికిఁ జెందిన గ్రంథముల బహుధనవ్యయము చేసి సంపాదించి, మఱియు నెన్నియో విధముల గ్రంథాలయమును విశ్వవిఖ్యాత మగుదానినిగఁ జేసినవాఁడనియుఁ జరిత్రపుటలు చెప్పుచున్నవి. అట్టి మహనీయుని పేరనే నేటికి నీ గ్రంథాలయము "తంజావూరు రాజా శరభోజీ సరస్వతీమహాల్ గ్రంథాలయము" అని పిలువఁబడుచున్నది. నాయకరాజుల కాలములోవలెనే మహారాష్ట్ర రాజుల కాలములోఁగూడఁ దెలుఁగు రాజకీయవ్యవహారభాషగా కులికింది. ఈ శరభోజికి సమకాలికుఁ డైన పంచనదక్షేత్ర (తిరువైయ్యారు) నివాసి యగు శ్రీ త్యాగయ్యగారియొక్క శ్రీ శామాశాస్త్రియొక్కయుఁ గీర్తనల

లోని మధురిమను వేరుగఁ జెప్పనక్కఱలేదు. ఈ విధముగ నించుమించు 300 వత్సరము లాంధ్రభాషామతల్లి కాస్థానపీఠముగ నుండిన దీ తంజావూరు.

II

ఆంధ్రగ్రంథముల సూచిక - ప్రథమభాగము :

ఈ సరస్వతీమహాల్ గ్రంథాలయమున భద్రపరుపఁబడియున్న ఆంధ్రగ్రంథములకు 1933 న "ఆంధ్రవిశ్వవిద్యాలయము" వారు [1]సవివరణసూచికను బ్రచురించియున్నారు. ఆభాగము కీ. శే. శ్రీ P P S శాస్త్రిగారి సంపాదకత్వమున శ్రీ కురుగంటి సీతారామయ్యగారి ప్రయత్నమునను వెలువడియున్నది. నాటి యాంధ్రవిశ్వవిద్యాలయము వారి ప్రయత్నమువలననే నేఁడు మనము తంజావూరు ఆంధ్ర వాఙ్మయమును గుఱించి కొంతకుఁ గొంతైనఁ దెలిసికొనఁగలుగుచున్నా మనుటలో నత్యుక్తి లేదు. వారి ప్రయత్నము దక్షిణదేశీయాంధ్రభాషా పరిశోధన కెంతయో సహాయపడినది. భాషాపరిశోధకులే కాక ఆంధ్ర ప్రజానీకమే యీ విషయమున నాంధ్రవిశ్వవిద్యాలయమువారి కెంతయో ఋణపడియున్నారు. ఈ రెండవ సంపుటమును బ్రచురించుటలోఁ గూడఁ బ్రథమభాగపు రీతులు కొన్ని యనుసరింపఁబడినవి.

III

ఆంధ్రగ్రంథముల సూచిక - ద్వితీయభాగము :

ఈ యాంధ్రగ్రంథములయొక్క రెండవ భాగమును బ్రచురించు టలో ననివార్యముగఁ గొంత యాలస్య మేర్పడినది. ఇచ్చటి యాంధ్ర గ్రంథములలో (సమగ్రముగ కాకపోయినను) సత్యధికభాగమునకు "ఆంధ్రవిశ్వవిద్యాలయము" వారిచే నొక సూచిక ప్రచురింపఁబడియుం డుటచేతఁ బై సూచికలోఁ జేరని గ్రంథములను వెదకి యవి పై సూచి కలోఁ జేరియున్నవా లేదా యను విషయమును బరిశోధించి వానిని

1. Descriptive catalogue.

రెండవ భాగమునఁ జేర్చుట, అదేవిధముగ సంస్కృతవిభాగమునుండి పై ప్రథమభాగమునఁ జేరని యాంధ్రగ్రంథముల నీరెండవ భాగమునఁ జేర్చుట, ఇదేవిధముగ మరాఠీవిభాగమున దొరికిన కొన్ని గ్రంథములను జేర్చుట, ఇత్యాది బహుశ్రమసాధ్యమైనందున దీని ప్రచురణము కొంత తామసించినది. నిర్ణీతక్రమమున నొక విభాగముగ లేక యనేకస్థలములఁ బరిశోధించి యాంధ్రగ్రంథములను మాత్ర మొకపట్టికలోఁ జేర్చవలసి వచ్చినది. 3, 4, వత్సరములకు పూర్వమే ప్రారంభింపఁబడిన యీ కార్యము సాధ్యపడినంతవరకు నిర్దుష్టముగ నుండవలయు నను యభిప్రాయ మీ యాలస్యమును గూడ సహింపఁజేసినది. అట్లుండియుఁ గొన్ని ప్రమాదికములు నివార్యముగ నేర్పడియుండవచ్చును.

IV

సూచికలోని విభాగములయొక్క గ్రంథములయొక్కయు వివరములు :

ఈ రెండవ సంపుటములో గ్రంథముల విభాగము ప్రథమసంపుటములోవలెనే చేయఁబడియున్నది. ఈ భాగములో వివరింపఁబడిన గ్రంథము లన్నియు నీ క్రిందఁ గనిన రీతిని మూఁడు ప్రధానవిభాగములుగ విభజింపఁబడియున్నవి.

A. కావ్యవాఙ్మయము No. 817- 857.
B. శాస్త్రవాఙ్మయము No. 858-1041 and 1043.
C. ప్రకీర్ణకవిభాగము No. 1042.

A. కావ్యవాఙ్మయము

1. ప్రబంధములు :

ఈ విభాగమున ముఖ్యముగఁ బేర్కొనఁదగిన గ్రంథము D. 821 సంఖ్యగల [1]రామాయణము. ఈగ్రంథము తంజాపురాంధ్రనాయకరాజశ్రేష్ఠుండును విద్వత్కవియు నగు అచ్యుతరఘునాథనాయకునిచే విరచింపఁ

1. ఈ గ్రంథము 1937 సంవత్సరమున కాకినాడ ఆంధ్రసాహిత్యపరిషత్తు వారిచేఁ బ్రకటింపఁబడియున్నది.

బడినది. ఉత్తమశ్రేణికిఁ జెందిన ప్రబంధము. ఈ గ్రంథ మసంపూర్ణముగ నున్నది. మూఁడాశ్వాసములు పూర్తిగను నాల్గవ యాశ్వాస మసంపూర్ణముగను నున్నది. విద్వత్ప్రభు వగు రఘునాథనాయకమహారాజు యొక్క యద్భుతకృషికి నిదర్శనమైన యీ రామాయణ మసంపూర్ణముగ నుండుట భాషాపరిశోధకులకు విజ్ఞప్రపంచమునకు నాశాభంగమును గల్గించక మానదు. కాని యీ రామాయణముయొక్క యవశిష్ట భాగముకూడ కాలక్రమమున దొరకగల దని యాశింపఁబడుచున్నది.

2. ద్విపదకావ్యములు :

ఈ విభాగమున 824 "భేతాళపంచవింశతి" అను గ్రంథ మొకటి మాత్రమే కలదు. ప్రథమ విభాగము (Descriptive Catalogue of Telugu Mss. Vol. I.)న 571 సంఖ్య క్రింద వివరింపఁబడిన "రామనాటకము" అను గ్రంథమే "సీతాకల్యాణము" అను పేర నీ విభాగమున 825 సంఖ్య క్రింద మరల వివరింపఁబడియుండుట ప్రామాదికము.

3. శతకములు :

ఈ విభాగమున సంపూర్ణమైన శతకము లేవియు లేనప్పటికిని 828 వేంకటశైలనాయకశతకమును, 830 శత్రుసంహారశతకమును గ్రొత్తగ నున్నవి.


4. యక్షగానములు :

ఈ విభాగమున ముఖ్యముగఁ బేర్కొనఁదగిన గ్రంథములు,

1. 831, కొరవంజి.
2. 832, భక్తవత్సలవిలాసనాటకము.
3. 836, రాజరంజనవిద్యావిలాసనాటకము.
4. 843, శ్రీకృష్ణవిలాసనాటకము.

భక్తవత్సలవిలాసనాటకము శాహామహారాజుచే రచింపఁబడినది. రాజరంజనవిద్యావిలాసనాటక మను వేదాంతరూపకము తుళజమహా

రాజుచే రచింపఁబడినది. ఈ తుళజమహారాజు తంజాపురమును పాలించిన ప్రథమమహారాష్ట్రరాజు ఏకోజియొక్క పుత్రులలోఁ గనిష్ఠుఁడు. వారి వంశక్రమ మీా విధముగ నున్నది.



* ఈవంశచక్రము ఆంధ్రగ్రంథముల సూచిక ప్రథమభాగమునుండి గ్రహింపఁబడినది.

1. భక్తవత్సలవిలాసనాటక కర్త.
2. రాజరంజనవిద్యావిలాసనాటక కర్త.
3 850, 851 సంఖ్యలగల "ఏకోజిసాహిత్య" గ్రంథకర్త.
4. ఈతనిపేరనే గ్రంథాలయము వ్యవహరింపఁబడుచున్నది.

843 సంఖ్యగల 1 శ్రీకృష్ణవిలాసనాటకము తంజాపురాంధ్రనాయకరాజ శిఖామణి యగు విజయరాఘవనాయకునిచే రచింపఁబడినది. నాయక రాజుల కాలమునాటి యాంధ్రభాషాభ్యున్నతియొక్క పరాకాష్ఠను దెలుపుట కిది యొక మచ్చుతునుక.

5. స్తోత్రములు :

ఈ విభాగమున ప్రసిద్ధసంస్కృతగ్రంథము (845-847) శ్రీకృష్ణ కర్ణామృతమున కాంధ్రానువాదము, (844) ఆంజనేయనవరత్నమాలిక యిత్యాదులు ప్రధానములు. శంకరభగవత్పాదుల కృతి సౌందర్యలహరికి (849) వచనరూపమున నాంధ్రానువాద మీ విభాగమున జాల ముఖ్య ముగఁ బేర్కొనఁదగినది.

6. పదములు - కీర్తనలు :

ఈ విభాగమున మహారాష్ట్రరాజుల కాలమునాటి పదసాహిత్యము మాత్రమే ప్రధానస్థానము నాక్రమించి యున్నది. ఏకోజీ (1735-1736) శహాజీ (1684-1711) గిరిరాజకవి, సోమకవి మొదలగువారి పదకవితా మాధుర్య మీ విభాగమునఁగల గ్రంథముల మూలముగ ననుభవింప వచ్చును. 857 సంఖ్యగల గ్రంథము రామదాసు కీర్తన లని ప్రసిద్ధిఁజెందిన రామపరము లగు కీర్తనములు. ఈ గ్రంథముతోఁ గావ్యవాఙ్మయము పూర్తి యగుచున్నది.

వచనగ్రంథముల విభాగమునఁ జేరవలసిన "ఉత్తరగోపురము" (D 819)అను గ్రంథము ప్రబంధములనడుమఁ జేరియుండుట ప్రామాదికము.

B. శాస్త్రవాఙ్మయము

1. ఛందము :

ఈ విభాగము (శాస్త్రవాఙ్మయము) ఛందోగ్రంథముతోఁ బ్రారంభ మగుచున్నది. ఈ ఛందోగ్రంథము (D. 858) ప్రసిద్ధిఁజెందిన పూర్వ ప్రచురితము లగు ఛందోగ్రంథములలో నేదో యొకదాని భాగ

1. ఈగ్రంథము తంజావూరు సరస్వతీమహాల్ గ్రంథాలయపు జర్నలులోఁ బ్రచురింపఁబడినది. (See The Journal of The Tanjore Sarasvati Mahal Library, Vol XI. No. I. 1956.)

ముగఁ జూపఁబడినది. కాని యిదమిత్థ మని నిర్ణయింప శక్యము గాకున్నది. మల్లియ రేచనకవికృత "కవిజనాశ్రయము" లోని కొన్ని పద్యము లిందున్నవి. చిన్నగ్రంథముగ నున్నప్పటికిని సారతరమై యున్నది.

2. నిఘంటువులు :

అమరసింహవిరచిత నామలింగానుశాసనమునకుఁ బ్రతిపదాంధ్ర టీకయు సందంధుఁ గొన్నిగ వివరములును నీ విభాగములోని మొదటి మొని మిది (859-866) గ్రంథములలోఁ బ్రతిపాదితములు. తరువాతి యాఱు (867-872) గ్రంథములలోఁ బ్రతిపాద్యము తాళ్లపాక తిరువెంగళాచార్యు లచే విరచింపఁబడిన "గురుబాలప్రబోధిక" యనెడి నామలింగానుశాసన వ్యాఖ్య. ఒక్కొక్క శబ్దమునకును సంస్కృతాంధ్రముల వ్యుత్పత్త్యర్థ ములతోఁబాటు వివేచనమును గలదు.

3. జ్యోతిషము :

ఈ విభాగమునఁ గొన్ని గ్రంథములు ముఖ్యములుగఁ బేర్కొనఁ దగినవి గలవు. నెల్లూరు బూడి కృష్ణయామాత్యప్రణీత మైన (D. 873) గాళికాశకునప్రబంధము, వేములవాడ భీమన్నకవి పద్యములు (877-881) సాముద్రికలక్షణము. [1]బృహజ్జాతక హోరాప్రదీపికల కాంధ్రటీక యిత్యాది గ్రంథములు ముఖ్యము లని చెప్పనగును.

4. వేదాంతము :

తాళ్లపాక తిరుమలార్యప్రణీత మైన వచనరూప మగు ఆంధ్రటీకతోఁ గూడిన భగవద్గీత, పంచీకరణప్రక్రియాటీక యిందుఁ బేర్కొనఁదగిన

---

1. ఈ బృహజ్జాతకటీకా కర్త విష్ణువర్ధనదండనాయకుని కాలము క్రీ. శ. 1100 ప్రాంతము అని శ్రీ యుత నిడుదవోలు వేంకటరావు ఎమ్.ఏ. గారిచేఁ దమ "తెనుఁగు కవుల చరిత్ర" లోఁ బేర్కొనఁ బడియున్నది.

(See page 179 of Lives of Telugu poets (From earliest times to 1250 A. D.) by Sri N. Venkata Rao., M. A., Published bv the Universty of Madras in 1953.)

గ్రంథములు. ఈ యాంధ్రగ్రంథముల సూచిక (2-వ సంపుటము)ను సిద్ధముచేసిన తరువాత కనుఁగొనఁబడిన "బ్రహ్మవిద్యాసుధార్ణవము" అను గ్రంథ మీసూచికయొక్క కట్టకడపటఁ జేర్పఁబడియున్నది. పై గ్రంథము పరమానందతీర్థులచే విరచింపఁబడినది.

5. సంగీతము :

శాహమహారాజు (1684-1711) కాలమున సంగీతశాస్త్రమునను నాట్యశాస్త్రమునను బరిపూర్ణపరిశోధనలు జరిగినవి. శాహమహారాజు కూడ నన్ని శాఖలలోను విశేషించి సంగీతనాట్యశాఖలలో విశేషపరిశ్రమను జరిపిన విద్వాంసుఁడు. సంగీతశాస్త్రజ్ఞుల నందఱిని గూర్చి పరిశోధనల జరిపించి వారివారి యభిమతానుసారముగ సంగీతలక్షణ లక్ష్యగ్రంథముల వ్రాయించిన ఘనుఁడు శాహమహారాజు. ఇతని కాలపు పరిశోధనల ఫలితముగ నేర్పడిన గ్రంథము లన్నియు నేటికిని విస్మయావహము లగుచున్నవి. విశేషించి పై గ్రంథము లన్నియు నాంధ్రభాషలోను దెలుఁగు లిపిలోను వ్రాయఁబడి యున్నవి.

కర్ణాటకసంగీతసంప్రదాయానుసారముగ నాలాపములను గూడ గ్రంథస్థము సేయించియున్నాఁ డీ మహారాజు. ఈ యాలాపనగ్రంథములు నేటికిని తెలుఁగుభాషలో వివరముగ (తెలుఁగులిపిలో) వ్రాయబడినవై యీ గ్రంథాలయమున భద్రపఱుపఁబడియున్నవి. పంచనదక్షేత్రమున వసించిన ప్రసిద్ధభాగవతోత్తము లగు త్యాగబ్రహ్మమునకుఁ బూర్వ ముండిన సంగీతసంప్రదాయములును, రాగలక్షణములును, తాళలక్షణములును, గీతములును, సూళాది మొదలగు నవియు నీ భాగమునఁ బ్రధానస్థానము నాక్రమించినవి. సంగీతానుసారి సాహిత్యనిర్మాణమున కుపకరించు రీతిని 'తాననిఘంటువులు' (D. 909-910) ఆంధ్రటీకాసహితము లగు "సంగీతరత్నాకర" గ్రంథములు నీ విభాగమునఁ బేర్కొనఁదగినవి. విశేషించి సంగీతనాట్యగ్రంథము లన్నియు నించుమించు తెలుఁగుభాషలోను దెలుఁగులిపిలోను వ్రాయఁబడి యుండుటను బట్టి వీని నన్నిటిని నేనాఁడో ఆంధ్రగ్రంథసూచికలోఁ జేర్చియుండవలసినది.

విజయనగరసామ్రాజ్యకాలము నాటి సంగీతనాట్యసత్సంప్రదాయముల ప్రతిబింబములై ప్రకాశించు యీ గ్రంథము లీలనో ప్రథమభాగమునఁ జేర్చఁబడలేదు. ఆంధ్రదేశపు కళలలో నగ్రస్థానము వహింపఁదగిన సంగీతనాట్యకళలు (కర్ణాటక సంగీతము, భరతనాట్యము) పరిపూర్ణసమృద్ధి నందినది శాహమహారాజు కాలములోనే. పై రెండుశాస్త్రములలో మొదటిది పూర్ణముగ నీ విభాగమున గలదు. ఈ విభాగమున B. 11592 సంఖ్యగల గ్రంథము రెండుమార్లు పేర్కొనఁ బడియుండుట (D. 928, 938) ప్రామాదికము.

6. నాట్యము :

సంగీతనాట్యశాస్త్రములకు సంబంధించిన వివిధపరిశోధన లీ తంజావూరులో జరిగినట్లు పూర్వమే తెలుపఁబడినది. విజయనగరసామ్రాజ్య కాలమునాటి భరతనాట్యసంప్రదాయములు నేటికిని నిట సురక్షితముగ నుండుటకు మూలకారణము లీ సరస్వతీమహాలులోని భరతనాట్యగ్రంథ ములే యనుటలో సందియ ముండదు. చాలవఱకు నన్నిగ్రంథములు నాంధ్రానువాదములతోను వివేచనములతోను గూడిన సంస్కృతగ్రంథ ములు. వీనిలో "అభినయదర్పణము" (D. 948–956) 'అర్జునభర తము' (D. 960, 961) ఆదిభరతము (D. 962–965) భరతార్ణవము (D. 975, 976) మొదలగు గ్రంథములు విశేషముగఁ బేర్కొనఁదగినవి.

7. వైద్యము :

సంగీతనాట్యశాస్త్రములలో జరిగిన పరిశోధనలతో సమానముగనే ఆయుర్వేదవిధానములలోను నిర్విరామపరిశోధన లీ తంజావూరులో జరుగుచు వచ్చుచుండినట్లు తెలియుచున్నది. రెండవ శరభోజీమహారాజు (1798–1832) కాలమున నీ పరిశోధనలు పరాకాష్ఠ నందుకొన్నవి. తత్ఫలితముగ నాయుర్వేదవైద్యవిధానము నంతయు 18 భాగములుగ విభజించి 18 గ్రంథములను సిద్ధము చేయించియున్నాఁడు శ్రీ శరభోజీమహా రాజు. అవి యన్నియుఁ దమిళభాషలో ఛందోబద్ధములై యున్నవి.

వాని నిర్మాణమునకు నితరపరిశోధనలకు ననేకవిధముల నుపకరించిన గ్రంథములే యీ విభాగమున గల గ్రంథము లని చెప్పవచ్చును. ఈ విభాగమునఁ గూడఁ జాలగ్రంథము లాంధ్రానువాదముతోఁ గూడిన సంస్కృత గ్రంథములే. అభిధానరత్నమాల (978-982) అష్టాంగనిఘంటువు (983, 984) గుణపాఠము (987) ధన్వంతరినిఘంటువు (990-993) వైద్యనిఘంటువు (1018) మొదలగు నవి ఆయుర్వేదవైద్యవిధానము నభ్యసింపఁ గోరువారి కుపకరించు ప్రముఖనిఘంటుగ్రంథములు. వైద్యచింతామణి, వాజీకరప్రయోగములు, యోగచింతామణి మొదలగు ఆంధ్రటీకాసహితము లైన గ్రంథము లిత్యాదులు ముఖ్యములు.

8. పశ్వాదివైద్యము :

ఇందు ముఖ్యముగ నశ్వవైద్యము గజశాస్త్రము, గజవైద్యము, ఇత్యాదులు ప్రముఖస్థానమును వహించియున్నవి. ఇంచుమించు నన్నియు నాంధ్రటీకాసహితము లైన సంస్కృతగ్రంథములు.

C. ప్రకీర్ణకభాగము

ఇందు దక్షిణదేశీయాంధ్రసంప్రదాయానుసార మైన వివాహప్రయోగము కొంత తెనుఁగున గొంత సంస్కృతమునను వ్రాయఁబడిన గ్రంథ మొకటి మాత్రము గలదు. ఈ గ్రంథముతో నీ సూచిక పూర్తి యగుచున్నది. ఇదే విధముగ నింకను బరిశోధింపవలసిన శాఖలు గలవు. వాని పరిశోధన ముగిసినదే యవశ్యమైనచో నాంధ్రగ్రంథముల యొక్క మూఁడవ భాగము కూడ సిద్ధము చేయఁబడగలదు.

V
పరిష్కరణము

ఈ సూచికను సిద్ధముచేయునపు డనుసరించిన విధానములను గుఱించి తెలుపుట చాల ముఖ్యము. ఒక సంఖ్య గల గ్రంథమును గుఱించి వివాదాంశమే లేదు. కాని యొక తాళపత్రసంచయముయొక్క సంఖ్య యొకటియే యై యుండి యాగ్రంథసంచయమున నొకటికిఁ బైబడిన

గ్రంథము లున్న చోట నెన్ని గ్రంథము లా గ్రంథసంచయమున నున్నవో యన్నివిభాగములుగ నాసంఖ్య a, b, c, d అను క్రమమున విభజింపఁబడి యున్నది. ఉదాహరణముగ - 854, 855, 856 సంఖ్యలు గల “ శాహ రాజపదములు ” అను మూఁడు గ్రంథములు నొక్కే గ్రంథసంచయమున గలవు. ఆ గ్రంథసంచయముయొక్క సంఖ్య Vahi No. 605. ఆ సంఖ్యను (గ్రంథత్రయ ముండుటవలన) మూఁడుగ విభజించి మొదటి గ్రంథముయొక్క సంఖ్య 605 a, అనియు రెండవ గ్రంథముయొక్క సంఖ్య 605 b, అనియు, మూఁడవ గ్రంథముయొక్క సంఖ్య 605 b, అనియు వ్యవహరింపఁబడియున్నది. బహుళముగ నీ నియమమే యన్ని గ్రంథముల విషయమున ననుసరింపఁబడియున్నది. ఈ పద్ధతిలోని గుణదోషములతో నున కిపుడు పనిలేదు. కాని ప్రకృతనియమమును వివరించుటయే యీ ప్రయత్నము.

చెదరిన ముత్యాలు

ఈ గ్రంథాలయములోని సంస్కృతవిభాగమున నాంధ్రవిభాగము నను గల యనేక గ్రంథములందు గ్రంథముతో సంబంధములేని యాకు లలోఁ గొన్ని యమూల్యము లగు విషయములు పద్యములు మొదలగు నవి వ్రాయఁబడియున్నవి. వాని నాంధ్రపాఠకలోకమున కందిచ్చుటకు వేరు మార్గము కనబడదు. పైవానిని వ్రాసియుంచినవారి ప్రయత్న సాఫల్యమును గోరి “ చెదరినముత్యాలు ” అను శీర్షికక్రింద నవి పొందుఁ బఱచఁబడియున్నవి. ఈ విభాగము “ అనుబంధము-క ”గఁ జేర్చఁబడి యున్నది. ఈ విధముగ నెన్నియో “ ముత్యము ” లిందు దొరకగలవు. కాని యిప్పటి కింతవరకే సేకరింప వీలైనది. మఱియొక సందర్భమున దొరకగల యవకాశమును బట్టి యీ విధముగ దొరకగల “ ముత్యము” లను పాఠకలోకమున కందించఁగలము.

ఈ యాంధ్రగ్రంథముల సూచికయొక్క ద్వితీయసంపుటమును సిద్ధముచేయు భారము నాయందుంచి తత్పరిష్కరణమును గూడఁ జేయ బ్రోత్సహించి యన్ని విధముల సౌకర్యములను గల్గించిన యీ గ్రంథాలయపు నిర్వాహకసంఘగౌరవకార్యదర్శి యగు శ్రీయుత ఎస్. గోపాలన్ బి.ఏ.,బి.ఎల్.,గారికి నామనః పూర్వక నమస్కారములు. మా యీ యుద్యమమును సకలవిధములఁ బ్రోత్సహించి యీ సంపుటమునకు "మున్నుడి"ని గూడ వ్రాయుట కంగీకరించి యాదరాభిమానములఁజూపి శ్రేయస్కరములగు సలహాల నిచ్చి యాశీర్వదించిన విద్యారత్న బ్రహ్మశ్రీ నిడుదవోలు వేంకటరావు ఎం ఏ., గారికి కృతజ్ఞతాపూర్వకాభివాదములఁ దెలుపుచున్నాను. ఆరితేఱిన ముద్రాపకు లగు మదరాసు "రత్నం ప్రెస్స్" వారీ గ్రంథమును ముద్రించుటయం దనేకవిధములైన శ్రమములను పాటించక త్వరితముగను శుద్ధముగను ముద్రించుటలోఁ జూపిన కౌశల్యము మెచ్చఁదగినది. పై ప్రెస్సువారికి నా ధన్యవాదములు.

ఈ తంజావూరు సరస్వతీమహాల్ గ్రంథాలయములోని యాంధ్ర గ్రంథముల సూచిక రెండవ భాగమును సిద్ధముచేయుటలోను నద్దానిని ప్రచురించుటలోను ననివార్యముగను ప్రమాదికముగను నెన్నియో తప్పులు దొర్లియుండవచ్చును, విజ్ఞులు నీరక్షీరన్యాయమునఁ బరిగ్రహింపఁ బ్రార్థన.

సరస్వతీమహాల్ గ్రంథాలయము }
తంజావూరు, 15-7-1958 }

విరలదేవుని సుందరశర్మ

విషయసూచిక
DETAILED CONTENTS

I కావ్యవాఙ్మయము Kāvya Literature. 817-857.

పద్యకావ్యము - Padyakāvya 817-823.

ద్విపదకావ్యము Dwipadakāvya 824-825

శతకము - Śataka 826-830.

యక్షగానము - Yakshagānamu 831-843.

831. కొరవంజి — Koravanji
832, 833. భక్తవత్సలవిలాస నాటకము — Bhaktavatsalavilāsanāṭakamu
834. మన్యమాదిగ — Manyamādiga
835. రాజకన్యాపరిణయము — Rājakanyāpariṇayamu
836. రాజరంజనవిద్యా విలాసనాటకము — Rājaranjanavidyāvilāsa-nāṭakamu
837. శచీపురందరనాటకము — Śacīpurandaranāṭakamu
838-842. శ్రీకృష్ణలీలావిలాస నాటకము — Śrīkṛshṇalīlāvilāsanāṭakamu
843. శ్రీకృష్ణవిలాసనాట [కము — Śrīkṛshṇavilāsanāṭakamu

స్తోత్రము - Stōtra 844-849.

844. ఆంజనేయనవరత్న మాలిక — Ānjanēyanavaratnamālika
845, 846. శ్రీకృష్ణకర్ణామృతము — Śrīkṛshṇakarṇāmṛtamu
847. శ్రీకృష్ణకర్ణామృత (సంగ్రహ)ము — Śrīkṛshṇakarṇāmṛta(sangraha)mu
848. సూర్యదండకము — Sūryadaṇḍakamu
849. సౌందర్యలహరి — Soundarayalahrī

పదములు - కీర్తనలు - Padas - Kīrtanas 850 - 857.

850, 851. ఏకోజీసాహిత్యము — Ēkōjīsāhityamu
852, 853. త్యాగేశపదములు — Tyāgēśapadamulu
854-856. శాహరాజపదములు — Śāharājapadamulu
857. శ్రీరామకీర్తనలు — Śrīrāmakīrtanalu

II శాస్త్రవాఙ్మయము - Śāstra Literature 858 - 1041 and 1043.

ఛందస్సు - Chandas 858.

858. ఛందము — Chandamu

నిఘంటువు - Nighantu 859 - 872.

859-866. నామలింగానుశాసనము — Nāmalingānuśāsanamu
867-872. నామలింగానుశాసన వ్యాఖ్య — Nāmalingānuśāsanavyākhya

జ్యోతిషము - Jyōtisha 873 - 883.

873. గౌళికాశకునప్రబంధము — Gouḷikāśakunaprabandhamu
874, 875. ప్రశ్నచింతామణి — Praśnacintāmaṇi
876. బృహజ్జాతకటీకా — Bṛhajjātakatīkā
877-881. భీమన్నపద్యాలు — Bhīmannapadyālu
882. సాముద్రికలక్షణము — Sāmudrikalakshaṇamu
883. హోరాప్రదీపిక — Hōrāpradīpika

వేదాంతము - Vēdānta 884 - 885 and 1043.

884. పంచీకరణప్రక్రియా[టీకా — Pancīkaraṇaprakriyātīkā
1043. బ్రహ్మవిద్యాసుధార్ణవము — Brahmavidyāsudhārṇavamu
885. శ్రీమద్భగవద్గీత — Śrīmadbhagavadgīta

సంగీతము - Sangīta 886 - 947.

886-895. గీతములు — Gītamulu
896-902. గీతములు - రాగలక్షణములును — Gītamulu - Rāgalakshaṇamulunu
903. గీతాదులు — Gītādulu
904-908. జతి — Jati

909, 910.	తాననిఘంటువు	Tānanighantuvu
911, 912.	తాళదశప్రాణములు	Tāḷadaśaprāṇamulu
913.	తాళదశప్రాణలక్షణ	Tāḷadaśaprāṇalakshaṇamu
914.	తాళలక్షణము [ము	Tāḷalakshaṇamu
915, 916.	నానావిధగీతములు	Nānāvidhagītamulu
917.	ప్రస్తారలక్షణము	Prastāralakshaṇamu
918-938.	రాగలక్షణము	Rāgalakshaṇamu
939.	రాగలక్షణము – గీత ములు [సూళాది	Rāgalakshaṇamu-Gitamulu
940.	రాగలక్షణము –	Rāgalakshaṇamu-Sūḷādi
941-944.	సంగీతరత్నాకరము	Sangītaratnākaramu
945, 946.	సూళాది	Sūḷādi.
947.	స్వరజతి	Svarajati

నాట్యశాస్త్రము–Nātyaśāstra 948-977.

948-956.	అభినయదర్పణము	Abhinayadarpaṇamu
957, 958.	అభినయలక్షణము	Abhinayalakshaṇamu
959.	అభినయలక్షణము – హస్తలక్షణము	Abhinayalakshaṇamu - Hastalakshaṇamu
960, 961.	అర్జునభరతము	Arjunabharatamu
962-964.	ఆదిభరతము	Ādibharatamu
965.	ఆదిభరతము – హస్తాధ్యాయము	Ādibharatamu - Hastādhyāyamu
966.	చిత్రనాట్యవిధము	Citranātyavidhamu
967.	తద్ధిత్తోన్నం	Taddhittonnam'
968.	నక్షత్రాభినయము	Nakshatrābhinayamu
969, 970.	నాట్యవిషయసంగ్ర	Nātyavishayasangrahamu
971,972.	నాట్యలక్షణము[హము	Nātyalakshaṇamu
973.	నృత్యశాస్త్రసంగ్ర	Nṛtyaśāstrasangrahamu
974.	పూర్వరంగము[హము	Pūrvarangamu
975, 976.	భరతార్ణవము	Bharatārṇavamu
977.	హస్తాధ్యాయము	Hastādhyāyamu

వైద్యము - Vaidya - 978 - 1022.

978–982.	అభిధానరత్నమాల	Abhidhānaratnamāla
983, 984.	అష్టాంగనిఘంటువు	Ashtānganighantuvu
985.	ఔషధయోగములు	Aushadhayōgamulu
986.	గారుడప్రయోగములు	Gārudaprayōgamulu
987.	గుణపాఠము	Guṇapāṭamu
988.	చింతామణి	Cintāmaṇi
989.	ద్రవ్యశుద్ధ్యాది	Dravyaśuddhyādi
990–993.	ధన్వంతరినిఘంటువు	Dhanvantarinighantuvu
994, 995.	నానావిధవైద్యము	Nānāvidhavaidyamu
996–999.	నానావిధౌషధయోగములు	Nānāvidhoushadhayōgamulu
1000–1002.	భేషజకల్పము	Bhēshajakalpamu
1003.	యోగచింతామణి	Yōgacintāmaṇi
1004.	రసయోగములు [లు	Rasayōgamulu
1005.	రోగములు–నిదానము	Rōgamulu - Nidānamulu
1006.	లోహద్రావకాది	Lōhadrāvakādi
1007, 1008.	వాజీకరప్రయోగములు	Vājīkaraprayōgamlu
1009.	వాతరోగనిదానము–చికిత్స	Vātarōganidānamu - Cikitsa
1010.	వాతరోగనిదానము	Vātarōganidānamu
1011.	వృంతాకప్రయోగము	Vṛntākaprayōgamu
1012–1017.	వైద్యచింతామణి	Vaidyacintāmaṇi
1018.	వైద్యనిఘంటువు	Vaidyanighantuvu
1019.	వైద్యప్రక్రియలు	Vaidyaprakriyalu
1020.	వైద్యశాస్త్రము	Vaidyaśāstramu
1021.	శతశ్లోకి	Śataślōkī
1022.	సవావాయుగ్రంథము	Savāvāyugranthamu

పశువైద్యము మొదలగునవి- Veterinary Science 1023 - 1041.

1023. అశ్వవైద్యము Aswavaidyamu
1024-1026. గజవైద్యము Gajavaidyamu
1027-1035. గజశాస్త్రము Gajaśāstramu
1036, 1037. గజశాస్త్రము - వైద్యము Gajaśāstramu - Vaidyamu
1038. సహదేవపశు వైద్యము [సము Sahadēvapaśuvaidyamu
1039-1041. హయలక్షణవిలా Hayalakshanavilāsamu

III వివిధవిషయములు Miscellaneous 1

1042. వివాహప్రయోగము Vivāhaprayōgamu





A

DESCRIPTIVE CATALOGUE

OF THE

TELUGU MANUSCRIPTS

IN THE

TANJORE MAHĀRĀJA SERFOJI'S

SARASVATĪ MAHĀL LIBRARY

~oo~

Vol. II



817. ఆంధ్రభాగవతము

(దశమస్కంధము)

ĀNDHRA BHĀGAVATAMU (Daśam skandhamu)

No. 478/114. Marathı Bundle 230. Substance-paper. Sheets-50. Lines 9 to a page. Script—Devanagrı. No of granthas-1175. Author-Bammera Pōtana. Incomplete. printed.

Beginning:

శ్రీ గణేశాయనమః శ్రీ సరస్వత్త్యైనమః శ్రీ గురుభ్యోనమః.

క. శ్రీకంఠచాపఖండన, పాకారిప్రముఖవినుత భండనవిలస
త్కాకుస్థవంశమండన, రాకేందుయశోవిశాల రామనృపాలా.

వ. మహనీయగుణగరిష్ఠు లగు నమ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యాన
వైఖరీసమేతుండైన సూతుం డిట్లనియె. నట్లు ప్రాయోపవిష్టుండైన
పరిక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రుం గనుంగొని.

క. తెలిసితివి సోమసూర్యుల, కులవిస్తారంబు వారికులము ధరిత్రీ
శుల నడవళ్లును వింటిమి, కలరూపము లెల్ల మాకు కడువెఱుఁగులుగాన్,

End :

వ. మఱియును తల్లులుల్లంబుల పిల్లువెల్లి గొను వేమఱ నందనులకు నభ్యం
గనంబులుచేసి నలంగు లిడి మజ్జనంబులు గావించి గంధంబు లలంది తొడ
వులు దొడిగి నిటలఫలకంబుల రక్షాతిలకంబుల పెట్టి పదార్థసంపన్నంబు
లైన యన్నంబు లొసంగి సన్నంబులుగాని మన్ననలు చేసినా.

క. ఏతల్లులకే బాలకు, లే తెఱంగున దిరిగి ప్రీతి యొనగింతురు ము
న్నాతల్లుల కాబాలకు, లా తెఱగున ప్రీతిచేసి రవనీనాథా.

వ. ఆసమయంబున.

ఉ. పాయని వేడ్క-తో నునికిపట్టులకుం జని గోవు లెల్ల నం
బాయని చేరి హుంమనుచు సైకొని మూర్కొని పంచి డిల్లిపె
ల్లైయతిరేకమై పొదుగులం దెడలేక స్రవించుచున్న పా
లాయడ నాకుచుం సుముఖులై యొసంగెం (నిజవత్సకోటికిం.)

Colophon : Nil.

Subject :

ఆంధ్రభాగవతము (దశమస్కంధము, పూర్వభాగము) ఇందు దశమస్కంధారంభము మొదలు బ్రహ్మ గోవత్సములను గోపాలకులతో కూడ నంతర్ధానము చేయుటవరకు నున్నది. పూర్వభాగమున కొంత భాగము మాత్రమే లభ్యమగుచున్నది.

Remarks :

అసమగ్రము. వ్రాంత యందమైనది. శైథిల్యము గానరాదు. తప్పులున్నవి. గ్రంథపాతముగూడ నున్నది. ఈ ప్రతి కాగితములలో వ్రాయబడినది.

---

818. ఆంధ్రభాగవతము
(దశమ స్కంధము)

ĀNDHRA BHĀGAVATAMU (Daśam skandhamu)

Hindi Bundle - No. 83 - अ (Ms. 287) Substance—paper No. of Sheets-73. Lines 8 to a page. Script-Devanagari. No. of Granthas-1494. Author - Bammera Pōtanāmātya. Incomplete, printed.

Beginning :

శ్రీః శుభమస్తు అవిఘ్నమస్తు.

క. శ్రీకంఠచాపఖండన, పాకారిప్రముఖవినుత భండనవిలస
త్కాకుత్స్థవంశమండన, రాకేందుయశోవిశాల రామనృపాలా.

వ. మహనీయగుణగరిష్ఠు లగు నమ్మునిశ్రేష్ఠుల నిఖిలపురాణవ్యాఖ్యాన
వైఖరీసమేతుండైన సూతుం డిట్లనియె. నట్లు ప్రాయోపవిష్టుండైన
పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రుం గనుంగొని.

క. తెలిపితివి సోమసూర్యుల, కులవిస్తారంబు వారికులము ధరిత్రీ
శుల నడవళ్లను వింటిమి, కలరూపములెల్ల మాకుఁ గడువెఱఁగులుగాన్.

End :

ఉ. ఎన్నఁడు నైన యోగివిభు లెవ్వనిపాదపరాగ మింతయున్
గన్నుల గాన రట్టి హరి కౌగిట జేర్చుచు జెట్ట బట్టుచున్
తన్నుచు గ్రుద్దుచున్ నగుచు దద్దయు పైపడి కూడియాడుచున్
మన్ననచేసి వల్లవకుమారులు భాగ్యము నింత యొప్పునే.

క. విందులకును బ్రహ్మసుఖా, నందంబై భక్తగణమునకు దైవతమై
నందునికి బాలుఁ డగు హరి, పొందుగ నెరిగొల్లరిట్టి పుణ్యులుగలరే.

వ. అనిపలికి రంత.

క. అమరులమృతపానంబున, నమరినవారయ్యు నేనిశాటునిపంచ
త్వమునకు నెదుళ్లుచూతురు,తము నమ్మక ఇట్టి యఘుఁడుదరోద్ధతుఁడై.

Colophon : Nil.

Subject :

ఆంధ్రభాగవతము (దశమస్కంధము, పూర్వభాగము) దశమస్కంధా
రంభము మొదలు శ్రీకృష్ణుఁడు గోపకులతో గంగాతీరమున కేగుట
వరకు నున్నది. పూర్వభాగమున కొంతభాగముమాత్రమే లభ్య
మగుచున్నది.

Remarks :

అసమగ్రము. వ్రాఁత యొకతీరుగా లేదు, అందమైనదే. తప్పు లధిక
ముగఁ గలవు. గ్రంథపాతమును గలదు. శైథిల్యము గానరాదు. ఈ
ప్రతి కాగితములలో వ్రాయఁబడినది.

819. ఉత్తరగోపురము

UTTARAGŌPURAMU

M. 21. b. Substance - Palm-leaf Leaves-14. (49-62) Lines 4 to a page. Script - Telugu. No. of granthas 140. Author - ? Incomplete. Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు.

ఉత్తరగోపుర వచనం :

అయ్యవసరంబున దశకంధరుండు తన ప్రధానవర్గంబులం పిలిపించి యిట్లనియె. అదె సువేలాచలంబున రాఘువేశ్వరుం డబ్ధి దాటి మర్కట బలంబులతో వచ్చి విడిసె నని సుకుచారులు మాకుం జెప్పిరి. మీరా రామచంద్రుని బలంబు లీవలికి రాకుండా నాంగదమని నాతోనాడి పౌరుషంబులు విడింబోయెరా, యిక మిమ్ము నేమన నేర్తు నెరకున్నారె మమ్ము నొల్లకున్నారుగాక యనుచు రావణుం డప్పుడు రాముండు సువేలాద్రి నున్న తెరంగు చూతము రండనుచు,

*   *   *   *

బహుద్వారంబులం గలిగి శోభితంబై యొప్పందగినట్టి యుత్తరగోపుర బెక్కి చూచి రామబలంబులను సేనలు సేనాధిపతులును రామలక్ష్మణుల చూడ నపేక్షించి రథంబు డిగ్గి యా గోపురంబెక్కి ఇంద్రజిత్తు అతికాయాది కొమారులు వుభయపార్శ్వంబులున్నూ సమస్తాది మంత్రులు వినంగా శుకచారులం బిలిచి యిట్లనియె. మీరు రామబలంబులు చూచి వస్తిరి. యే మంత్రితో భాషించు, యెవ్వనిమీద కరుణ, యెవ్వనితో యిష్ట లాభంబులు బ(లు)కు, యెవ్వరు రాముని కాప్తులు.

End :

అతండీ వాక్యంబులకు సంతోషహృదయుండై కృపాదృష్టిం జూచి విను విభీషణ మీయన్న మిక్కిలి బంటువాని శౌర్యంబు నటిది యెనిన యే బవళించేకాని కూర్చుండేకాని నిలువంబడేకాని శరంబు తొడిగితినేని మనవంశంబు నాకేల భంగంబు తేలక్ష్మణా యని విల్లందు కొని అంగుష్టంబున గుణయు మెక్కించి గుణధ్వని సేసె, నంత దిక్కులు ప్రక్కలయ్యె, దిగ్గజంబులు వణంకె, తారలు డుల్లె, సముద్రంబులు

గలింగె, అంతాన, అర్ధచంద్రబాణంబు రంధ్రంబు విలుం దిగిచి యిక్ష్వాకువంశంబునఁ బుట్టితినేని జానకి పతివ్రత యగునేని వేదంబు సత్యంబు లయ్యేనేని రావణుండు అధర్మియేని తీవ్రగతిని అభిమంత్రించి యేసిన ఆశరంబు వొకటి పదియూ పదియూ నూరూ, వెయి లక్ష కోట్లై అర్బుదంబులై నిఖర్వదంబులై ఖర్వంబులై పద్మంబులై వేయు తుండంబులై రాయంచగతులం గల్గి తుమ్మెదపోలతుల చందంబున అంతా రావణునికి బట్టిన ఛత్రచామర అలవట్ట ధ్వజంబులు గ్రక్కున ద్రుంచి అది గాలిపడిగలా చందంబునా అబ్ధిలో గొన్ని అవనిపై గొన్ని ఆకాశంబుపై గొన్ని వనచరయూధంబుపై గొన్ని లంకలో గొన్ని యీ విధంబునం పాశిథువజనియె. అంతట భాస్కరుం డంబర మధ్యంబున వెలింగె. యింతా నేసి పోయె రాము బాణంబు.

Colophon : Nil.

Subject :

ఉత్తర గోపురము. రావణుం డుత్తరగోపురం బెక్కి రాముని సైన్యము గని చారులవలన సకలవృత్తాంతముల నరయుట యిందు ప్రతిపాదితము.

Remarks :

అసమగ్రము. వ్రాఁత రోఁత. తప్పులధికము. శైథిల్యగ్రంథపాతములు గానరావు. గ్రంథకర్తృనామము గానరాదు.

---

820. రాధామాధవసంవాదము

RĀDHĀMĀDHAVASAMVĀDAMU

M. 381. Substance - palm-leaf. Leaves-48. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas-1050. Author-Venkatapathi Complete. printed.

Beginning :

శుభమస్తు.

అభ్యుదయపరంపరాభివృద్ధిగా నారచియింపం బూనిన రాధామాధవ సంవాదం బను మహాప్రబంధంబునకు కథాక్రమం బెట్టి దనిన.

821. రామాయణము
RĀMĀYANAMU

M. 18 (b) Substance - palm-leaf. No. of Leaves-116 Lines 8 to a page. Script - Telugu. No. of Granthas 1650. Author—Raghunātha nāyaka. (King of Tanjore) Incomplete. printed.

Beginning :

శ్రీ రామచంద్రాయనమః.

శా. శ్రీ సీతాలలితాంగి యంకమున రంజిల్లంగ నంగాంగలీ
లాసంగంబునఁ జెంగలించుచును గల్పద్రుమస్ఫురచ్ఛాయ ను
ద్భాసిప్రోన్నతరత్నపీఠమున మోదం బొప్పగా నుండు నా
కౌసల్యాసుతుఁ డిచ్చు మాకు నెపుడుం గల్యాణసాకల్యముల్.

సీ. అనివార్యమాఖర్యహారిరత్నాకర
కాంచీమతల్లి యేకాంతతల్లి
మానిసమ్మానితానూనతత్వజ్ఞాన
వాసనోత్కంఠి యేవనితతండ్రి
పౌలస్త్యజయపటుప్రౌఢబాహాటోప
విశ్వోపకర్త యేవెలఁదిభర్త
సురనాథసాహాయ్యకరణ సముద్దామ
భుజధామసీమ యేపొలఁతిమామ

గీ. యాపరమమంగళైకవిఖ్యాతచరిత
జగదభిష్టుతపావనసుగుణజాత
సీత శీతలదృష్టివిశేషలీల
చేత రంజిల్ల మమ్ము బోషింపుగాత

ఉ. రామునియాజ్ఞ చేకొని తరంగకులాకులసత్వసంకులో
ద్దామగభీరసాగరము దాటె జవం బలరంగ నేఘనుం
డామరుదాత్మజాతుఁడ సహాయబలుండు సహాయుమైమ ముల్
రామకథాపయోధి జతనంబున దాటగఁజేయు గావుతల్.

మ. పదమంజీరఝుళంఝుళార్భటిజటాబంధామృతాంధస్తటి
న్యుదయద్భంగఘుమంఘుమస్వనముఁ దండూద్యన్మృదంగధ్వనిం
బొదలించంగ నటించు నాటినటుఁ డింపుల్ మీఱ నాడించుగా
తనయస్మద్రసనాగ్రరంగమున వాగ్దాటీనటి న్మాటికిన్.

* * * * *

వ. అని యిష్టదేవతానమస్కారంబునుం బురాతనాధునాతనమహాకవి
పురస్కారంబునుం గుకవితిరస్కారంబునుం గావించి యే నొక్క ప్రబం
ధంబు విద్వత్కవిహృద్యసౌశబ్ద్యగుణబంధు బంధురనవరసాస్పద
పదనిబంధంబుగాఁ జేయ నూహించియున్నచో నొక్కనాటి వేఁకువ
నస్వప్నతంబుగ మద్భాగ్యవశంబున.

సీ. శ్రవణకుండలముల చంద్రు గెల్చిన నెమ్మొ
గమునకు నీరాజనము లొసంగ
మొలక నవ్వద్దాల గెలిచిన చెక్కుల
కడలకుఁ దెల్లబావడలు వీవ
బంగరువిలు త్రైరిఁ బరిమార్చు కేలికిఁ
గనకాభిషేకంబు నొనర జేయ
మంజీరరవము పద్మముల భంగించిన
పదముల బిరుదసంపదలు వొగడ

గీ. వెంట జయలక్ష్మివలె మచ్చకంటి యొత్తు
నీడవలె నొక్క కొమరుండు గూడి నడవఁ
గన్నుల దయారసంబు చిల్కంగ నొక్క
నీలవర్ణుండు నాగ్రనోల నిలిచె లీల.

క. నిలిచి నను బ్రేమఁ జేర్కొని
పిలిచి కృపారసము నిండి వెడగొందెడుచూ
పుల జూచి వేడ్క నవ్వుచు
బలికె మృదుగంభీరమధురబంధురఫణితిన్.

క. నీ విప్పు డొక ప్రబంధము
గావించ దలంచు టెఱింగి కౌతుక మొప్పం
గా వచ్చితి నిను మెచ్చితి
భావంబున నేను రామభద్రుఁడఁ జుమ్మీ.

క. మామది సమ్మద మొదవఁగ
రామాయణకథయు నొడువు రఘునాథనృపా
నీమహితవాగ్విలాసము
భూమిం బొగడొందు సుకృతములు చేకూఱున్.

క. నీమృదులవాగ్విలాసము
రామాయణకథయు శర్కరయుఁ బాలుఁ బలెన్
ధీమత్కవిజిహ్వాల నెం
తేమధురిమ వొదలుచుండ నెలకొని యుండున్.

గీ. అచ్యుతాభ్యుదయాదిమహాప్రబంధ
ములు రసోచితపదబంధములు సెలంగఁ
జాల జెప్పితి వవి మాకు సమ్మదంబు
దెచ్చె హెచ్చుగ నచ్యుతాధిపకుమారా.

క. కావున రామాయణకృతి
గావింపు మదంకితంబుగా నవరసముల్
వేవేలు వగలఁ దగ నా
నావిధసందర్భమార్గనై పుణి మెఱయన్.

ఉ. శ్రీయొసఁగున్ యశోగరిమఁ జేకురుఁ బుణ్యఫలంబు లబ్బు దీ
ర్ఘాయువు గల్గు సంతతజయాభ్యుదయంబులు నించు సంపదం
బాయక పుత్రపౌత్రపరిపాటి ఘటిల్లుచు నుండు నెప్డు రా
మాయణసత్కథామహిమ నచ్యుత శ్రీరఘునాథభూవరా.

క. అని యానతిచ్చి చన నం
తన మేల్కని వేడ్క నెంత ధన్యుఁడనో యే
గనుంగొంటిం గలలోపల
ఘను రఘువల్లభు నటంచుఁ గౌతుక మొప్పన్.

* * * * *

షష్ఠ్యంతాలు

క. శ్రీరామచంద్రునకుఁ గరు
ణారసరుంద్రునకు నతజనవ్రజశుభవి
స్తారణనిస్తంద్రునకుం
జారణగణవినుతఘనయశస్సాంద్రునకున్.

క. ఖండపరశుకాండాసన
ఖండనపాండిత్యలసదఖండయశశ్శ్రీ
మండితదిఙ్మండలునకు
దండితశత్రునకు సురకృతస్తోత్రునకున్.

* * * * *

క. ధీరోదాత్తునకు జగ
ద్వీరోత్తంసునకు భవ్యదివ్యాకృతికిన్
వైరోచనకులమణికిన్
ఘోరోదక్షోభకరణచణబాణునకున్.

క. హైమవతీసన్నుతశుభ
నామునకు నిశాటపాటనపటూపటుసం
గ్రామున కగణేయగుణ
గ్రామున కభిరామునకును రఘురామునకున్.

వ. సమర్పితంబుగా నాయొనర్పం బూనిన నారామాయణంబునకుం గథా
క్రమం బెట్టి దనిన.

క. శ్రీయుక్తుండుఁ దపస్స్వా
ధ్యాయరతుఁడు బ్రహ్మసుతుఁడు నగు నారదు స
త్త్యాయత మగు హర్షమునం
బాయక వాల్మీకి యడిగె బంధురఘణశీలిన్.

End :

గీ. నీరుపాపలు గుమిగూడి నింగి కెగయు
వీచికారజ్జువులఁ గట్టి విడిచినట్టి
కాగితపు గాలిపటము నిష్కంపలీల
నున్నదో యన తెలిదీవి చెన్నుమీఱు.

గీ. వనధులకునెల్లఁ దారాజు గనుకపాల
కడలి పట్టించుకొను తెల్ల గొడుగనంగ
నెసఁగు దెలిదీవి తనమీఁద నింద్రనీల
కల మనగ శౌరి తనుశోభ గ్రమ్ముకొనఁగ.

గీ. ఏల నే నుండ గొల్లలయిండ్లు చొచ్చి
వెన్నదొంగిల నీవిద్య విడువు మనుచు
వారినిధి యల్లునికి నొకవంక వైచి
దిన్నగా వెన్న లనఁ దెల్లదీవి మెఱయు.

గీ. మహికి మగరాల మొగనూలు రహినహించు
బాలకడలిని హరినీలశాలిమధ్య
మైన తెలిముత్తియపు మొగ పనఁగ బరగు
దీప్రధవళప్రభల శీవి తెల్లదీవి.

గీ. నాఁ విభునకు వెరచి మైనాకపూర్వ
పర్వతంబులు లోనుండి పైనివేగు
నిలుపుగా జొప్పూమార్ప డిండీరపిహిత
దేహ మగు కొండ యన దెల్లదీవి మెఱయు.

గీ. కందుఁ గుందునుఁ జెందు నాయిందుసంధు
నంచుఁ జింతించి తప మాచరించి కడలి
గన్న కందునుఁ గుందునుఁ గనిన యిందు
చందమునఁ దెల్లదీవి చెన్నొందు నెపుడు.

క. అనుదినము వచ్చు బహునా
హీనులఁ గలయు కడలిపాల నేర్పరుపెఁగ వ
చ్చిన నంచనాసితచ్ఛద
మునఁదగు నద్ద్వీపమతిశీతాపం బగుచున్.

క. తెలిదీవి కలువరా(రా)
చలుపము రారాతినామచక్రస్థాంరుచిపీ
చులఁవో...రగ......పాండుర
సలిలంబులె నిండి దుగ్ధసాగర మయ్యెన్.

వ. అ...

Colophon : LL. 111. A.

ఇది శ్రీరామచంద్రసాంద్రకరుణాకటాక్షలబ్ధ సిద్ధసారస్వతవిశేష నిరర్గళ వాగ్వైభవశేష సరససాహిత్యకళాభోజ సత్యసంభాషితముఖాంభోజ సకలసామ్రాజ్యధౌరేయ నిత్యవితీర్ణిధారాధేయ నిరతావారితాన్నసత్రసంతోషితపంచాశత్సహస్రభూసుర బహువారావర్తిత మహోదానవైభవానర్తితకీర్తిభాసుర నిజనామాంకితాకళంకవస్తు సమగ్రబహుళాగ్రహారభూషితచోళధరామండల నిఖిలభోగవిభవ నిర్జితాఖండల సాధితసముద్రాంతరద్వీప పరనృపాలసంస్తుత ప్రతాప నేపాళభూపాలస్థాపనాచార్య కర్ణాటరాజపూజనీయధౌరంధర్య రామసేతుశ్రీరంగవిజయరాఘవపురకుంభఘోణాదిదివ్యస్థల ప్రతిష్ఠాపితరామభద్ర సర్వజనసంభావితగాంభీర్యముద్రావినిర్జితసముద్ర సదాశ్రితభరణదీక్షాదక్ష దక్షిణసింహాసనాధ్యక్ష రాజాధిరాజ సన్నుతాసాధారణశౌర్య దిగంతప్రసిద్ధతరౌదార్య సుజ్ఞానజనక సతత సంసేవితజనక పోషితవిద్వత్కవియూథ భువనశోభితగుణసనాథ బలవ

త్వరిపంథిగృహీతసామంతమహీకాంతవిమోచనశ్లాఘనీయబాహాబల మూర్తిమాంబాగర్భశుక్తిముక్తాఫల చినచెవ్వయాచ్యుతనృపాల పుత్ర సజ్జనస్తోత్రపాత్ర రూపరేఖావిజితకుసుమసాయక సకలధర్మ సంధాయక రఘునాథనాయకప్రణీతంబైన శ్రీమద్రామాయణంబున విబుధజనవినుతవివిధకథాశాఖాప్రకాండం బగు బాలకాండంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరామచంద్రార్పణమస్తు.

Subject :

రామాయణము. ఇందు మూఁడాశ్వాసములు మాత్రము సంపూర్ణ ముగా గలవు. నాలుగవ యాశ్వాసముయొక్క యాదిభాగము కొంతమాత్రమే లభ్యమగుచున్నది. దేవతలు బ్రహ్మతో గలసి రావణబాధలను నారాయణునియొద్ద నివేదించుటకై వెళ్ళి శ్వేతద్వీప మును చూచుట. శ్వేతద్వీపవర్ణనమువరకే ప్రతిపాద్యము లభ్య మనుచున్నది.

Contents :

1-A	to	31-A	ప్రథమాశ్వాసము
32-A	to	86-B	ద్వితీయాశ్వాసము
87-A	to	112-A	తృతీయాశ్వాసము
113-A	to	116-B	చతుర్థాశ్వాసము (అసమగ్రము)

Remarks :

అసమగ్రము. వ్రాఁత యందమైనది. తప్పులు లేకపోలేదు. గ్రంథ పాతము గానరాదు. శైథిల్యము స్వల్పము. ఈ గ్రంథము తంజావూరు రాజ్యమును పరిపాలించిన యాంధ్రనాయకరా జగు రఘునాథనాయ కునిచే రచింపఁబడినది (1614-1633). ఇతఁడు అచ్యుతాభ్యుదయా (ఇతని తండ్రి అచ్యుతుఁడు)ది కావ్యములను కూడ రచించెను.

ఈ గ్రంథము 1937 సంవత్సరమున కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తువారిచే బ్రకటింపఁబడియున్నది.

822. శాహరాజుమీది పద్యములు

ŚĀHARĀJUMĪDI PADYAMULU

B. 10305. b. Substance - Palm-leaf. Leaves 17. Lines 3 to 5 to a page. Script - Telugu. No. of Granthas-200. Author - ? Incomplete. Not printed.

Beginning: Leaf No. 5.

సీ. స్థానత్రయంబును ద్వావింశతిశ్రుతి
తత్పంచజాతివిధంబు లెఱిఁగి
శుద్ధసప్తస్వర సురుచిరవైకృత
ద్వాదశస్వరముల వరుస లెఱిఁగి
గ్రామద్వయస్థితసునచతుర్దశమూర్ఛ
నములు(శుద్ధ)క్రమాఖ్యము లెఱింగి
శుద్ధకూటా-ప్యాయశుభతానగాధిక
ముఖ్యప్రస్తారముల నెఱింగి

గీ. ఖండమేరునష్టోద్దిష్టఘటన లరసి
గాన మొనరించు వాగ్గేయకారతతికి
నైఖరులు దిద్దు సద్గురుస్వామి వీవు
సాహితీధామ శాహేంద్రసార్వభౌమ.

గీ. అయిదుజాతుల మేరువు లరసి యెత్తి
గురులఘుక్షితు లెఱిఁగి యాచరితఖండ
మేరు నగు మీకు నొకజాతి మేరు వరసి
యెత్తిన మహానటుండు శాహేంద్ర యెనయె.

సీ. అతులితతనులాభ మర్థించి మదనుండు
సంతతకాంతికై చందమామ
సకలాంగపటిమకై సంక్రందనసుతుండు
చిరతరస్ఫురణ గాంక్షించి సురభి
స్త్రీమాత్రమోహానస్థితికి పూరూరవుం
డెడపని సౌభాగ్య మెనయ నలుఁడు
యౌవ్వనపరిపూర్తి కాశ్వీను లాత్మకౌ
బేరత దీర కుబేరసుతుఁడు

గీ. నేకముగ గూడి పీరింద జెట్టిరాజ
తల్లజాకృతి గనిరి తథ్యం బటంచు
నీదు సౌందర్యగరిమ వర్ణించదగును
భాగ్యదేవేంద్ర శాహభూపాలచంద్ర.

End :

క. కవిరాజులైనరాజులు
భువిలో మీరొకరు మున్ను భోజుం డొకఁడే
యువతల మీతో సము లగు
కవిరాజులు లేరు భువిని గన శాహేంద్రా.

క. నిను గను కన్నులు కన్నులు
విన దగు మీకవిత వినెడు వీనుల్ వీనుల్
నిను గొలిచి యునుకు లునుకులు
జననుతసౌభాగ్యభాజ శాహబిడౌజా.

క. కవిరాజ మిమ్ము గొలిచిన
కవిరాజును జేయు టరుదె కనమా వినమా
భువి భ్రమరము కీటము గాని
హావణికఁ దనరూపు సేయుటా శాహేంద్రా.

క. దేవరవారికవిత్వము
లీవరకు న్వినియు సిబ్బి తింతయు లేక
వావిరి గవి నని నుడువఁగ
నేవీరిడి బూను శాహనృపసుత్రామా.

క. పోషించి తండ్రిరీతిని
భాషింపఁగ నేర్చి కవనపాండిత్యమున

. . . .

. . . .

Colophon : Nil.

Subject :

శాహరాజుమీఁది పద్యములు. ఇందు శాహమహారాజును యతని నైపుణిని వర్ణించుచు పలు పద్యములును సంస్కృతమున చూర్ణికలును గలవు. గ్రంథకర్త పేరు తెలియరాదు.

Remarks :

అసమగ్రము. వ్రాఁత రోఁత. తప్పు లున్నవి. శైథిల్య మధికము. చాలపత్రములు భగ్నములు. గ్రంథపాతము గానరాదు.

---

823. శివాజీసీసములు

ŚIVĀJĪ SĪSAMULU

B. 11614 (a) Substance - palm-leaf. Leaves-22 Lines 4 to a page. Script - Telugu. No. of Granthas 90. Author? — Incomplete. Not printed.

Beginning :

............................స్తు.

సీ. శ్రీవెలశిల్లిన శ్రీచంద్రమౌళీశు
పూర్ణదయాలబ్ధభోగవిభవ
ములుగల భోసలకులపావనుండైన
శరభమహీపతివరకుమార
నమ్మిన(వారిని) నానాటికిని వృద్ధి
బొందంగఁజేసిన............
............నాధార సత్కవిమందార
దానరాధేయ సద్ధర్మశీలుఁ

గీ. డనుచు బుధజను లెల్లను యనుదినంబు
నిన్నుఁగొనియాడ కనుగొంటి నింపుమీఱ
భళిర శ్రీమంత ధీమంత భవ్యగుణ
శ్రీశివాజిమహారాజ శ్రితసమాజ.

సీ. శ్రీసదాశివపూజ జేసిన సుకృతంబు
శ్రీసదాశివ మిచ్చు స్థిరముగాను
శ్రీవాణిపతి నీకు చిరతరాయుర్వృద్ధి
యొసఁగు వాక్సతి జిహ్వ నెసఁగు నెపుడు
శ్రీశచీపతి నీదు చిత్తానుసరణగా
భోగంబు లొసఁగును త్యాగరాజ
దివ్యులా దేవాదిదేవులు సతతంబు
విజయంబు లిత్తురు విమలహృదయ

గీ. నీ ప్రభావంబు నుతిజేయ నెవరితరము
మానినీజనమన్మథ మంజుభాష
భళిర శ్రీమంత ధీమంత భవ్యసుగుణ
శ్రీశివాజిమహారాజ శ్రితసమాజ.

సీ. శ్రీభోసలాన్వయక్షీరాబ్ధిచంద్రుఁడై
వెలసిల్లునట్టి నీవిభవములను
వర్ణన జేసెద వైఖరితోడను
దయజేసి గైకొను ధన్యచరిత
ఒకవంక మంత్రులు నొకవంక మిత్రులు
నొకవంకను వజీరు లొప్పి గొల్వ
నొకవంక బుధులును నొకవంక బాంధవుల్
నొకవంక కవులును గాయకులును

గీ. కొలువ పట్టాభిషిక్తుఁడై చెలువుదనరి
యుండ నీసభ కనుగొంటి నిండుప్రేమ
భళిర శ్రీమంత ధీమంత భవ్యసుగుణ
శ్రీశివాజిమహారాజ శ్రితసమాజ.

End :

సీ. చంద్రశేఖరుఁడు నీ కింద్రభోగము లిచ్చు
చంద్రదేవుఁడు నీకు చెలువ మిచ్చు
నందివాహనుఁడు నిన్ బొంది రక్షించును
నిందిరారమణుఁ డానంద మిచ్చు

స్కందుండు నీ యింట కాచి బ్రోచుచు నుండు
నందనందనుండు నిన్ బొంది బ్రోచు
నింద్రుండు నీకును యిష్టార్థ ఫల మిచ్చు
నింద్రాణి నీయింట నిమిడియుండు.

గీ. సింధుశయనుండు నీ హృదయమందు నుండు
విందులందున వెలుగొంది వేడ్కఁ జయ్యు
మందగమనుఁడై వెలసిన మన్మథాంగ
సుందరాకార శ్రీ శివాజీనృపాంగ.

సీ. శ్రీరంజితాకార శ్రీ సింధుగంభీర
శరభేంద్రుతనయుఁడై చెలఁగినావు
శ్రీమంజుభాషుఁడై మహిలోన పుట్టియు
శ్రీతంజపురిలోన వెలసినావు
యింద్రాది దేవులన్ యిష్టుఁడై ప్రార్థించి
చంద్రార్క ....గి నావు
మారాష్ట్రపతివై య్యువ............ను శివి
భూయిష్ఠభృత్యుల బ్రోచినావు

గీ. భళిర రణశూర కవిజనాధార ధీర
బలము శౌ..............ళియు
శరధి (గంభీర శర) భభూవర కొమార
భోగ దేవేంద్ర శ్రీశివా(జీంద్రచంద్ర).

Colophon : Nil.

Subject :

శివాజీసీసములు. ఇందు శివాజీమహారాజు (1832—1835) ను వర్ణించి వ్రాసిన పద్యములు గలవు.

Remarks :

అసమగ్రము. వ్రాత యొక్క తీరు. గ్రంథపాతము గానరాదు. కడపటి రెండాకులు కొంత విఱిగియున్నవి. తప్పు లధికము. గ్రంథకర్త పేరు గానరాదు.

---

824. భేతాళపంచవింశతి

BHĒTĀLAPANCAVIMŚATI

B. 9529 c. Substance - palm-leaf. Leaves-28. Lines 5 to a page. Script-Telugu. No. of Granthas-500. Author ? - Incomplete. Not printed.

Beginning :

అవిఘ్నమస్తు. భేతాళం.
శ్రీరామా నీవే గతి.

ద్వి. శ్రీసర్వమంగళ శ్రితభూమి యగుచు
నాసదాశివునకు నాలయం బైన
వారణాశీపుర(వర) మేలు విభుఁడు
వారిదరిపుఁడు......ప్రతాపశాలి
సూనాస్త్రురతిబోలు సుందర యతని
మానిని యొప్పు సోమప్రభ యనఁగ
మధికుమారుండు వజ్రమకుటాహ్వయుండు
నెరివసంతుని బోలు నిజరూపరేఖ
బుద్ధిమంతుఁడు మంత్రిపుత్రుండు ఘనుఁడు
బుద్ధిశరీరాఖ్యుఁ బోలుపారువాఁడు
నరనాథసుతుఁ డొక్కనాఁడు తంమంత్రి
వరతనూజునితోడ వనభూములకును
నుచితసౌఖ్యంబుల నొగి వేటవెడలి
రచితధనుర్గుణారావ మెసంగ

End :

ఈరీతి గలదెంచి యిద్దఱురాజు
చేరి సంవాదంబు చెప్పిన నతఁడు
పురుషుల గుణములు బోలతుల గుణము
లెరిగింపుడా మాకు నిందఱు ననుచు
మందస్మితాస్యుఁడై మనుజేశుఁ డడుగ

ప్రధిరసోమికెరగుశారికయుఁ
గథ చెప్పఁ దొణఁగె నాకర్ణింపు మనుచు
ఆర్ధదంతుం డవంతీపురంబునను
నర్ధాంతా...............

Colophon : P. No. 74.

అని చెప్ప భేతాళుఁ డాక్షణంబునను
చని శింశుపావృక్షశాఖతో వ్రేల
నెలయు నీకథ పంచవింశతిలోన
నలర ద్వితీయమై యభినుతి కెక్కు

Subject :

భేతాళపంచవింశతి (ద్విపద)

Contents :

భేతాళపంచవింశతి

69	A	to	74	A	—	రెండవ కథ
74	B	to	78	B	—	ఐదవ కథ
79	A	to	80	B	—	ఆరవ కథ
81	A	to	82	B	—	ఏడవ కథ
83	A	to	85	A	—	ఎనిమిదవ కథ
85	B	to	90	A	—	తొమ్మిదవ కథ
90	B	to	93	B	—	(అసమగ్రము పదియవ కథ (93 B వ పత్రం నిరక్షరము)
94	A	to	96	A	—	(అసమగ్రము)పదునొకండవ కథ? B వ పత్రం నిరక్షరము)

Remarks :

అసమగ్రము. వ్రాఁత రోఁత. తప్పులతడక. గ్రంథపాతము లేక పోలేదు. గ్రంథము కీటదూషితము.

825. సీతాకల్యాణము

SĪTĀKALYĀṆAMU

B. 11539. f. Substance - Palm leaf. Leaves-6. Lines 6 to a page. Script-Grantha. No. of Granthas 125. Author ? Complete. Not printed.

Beginning :

విశ్వామిత్ర వేషం

ద్వి. వినవోయి దశరథ విభులాధిపేంద్ర
తనయుడా యగణితసద్గుణసాంద్ర
రవికులంబున బుట్టు రాజశేఖరులు
వివరులు చాల నభీష్టదాయకులు
యెన్న నీసంతతులు యేపున వినను
సంతోష మాయను సూర్యకునిలను
జనపాలధౌరేయ సత్పుత్రులైన
తనయులు బడసితివి తథ్యంబుగాను
ఇలలోన నీభాగ్య మెట్టిదోగాని
తలంచి చూడను నీవె ధన్యుండా ధరలో
అవనీశ వినుమింక అమరంగ నేను
నవగాను యాగంబు సేయ నేమించు
చలిపించుచుండు నచ్చటికి గోపంబునను
చలమున రక్తమాంసములు జల్లుచును

End :

వరుసతోడుత స్వయంవరము జూడంగను
అరుదెంచి హరు విల్లు అవలీల ద్రుంచి
యెల్లరాజులు సన్నుతింపంగ రాముం
డల్లుం డాయను ధన్యుండైతివి యిపుడు

Colophon: Nil.

Subject:

సీతాకల్యాణము. ద్విపదకావ్యము. విశ్వామిత్రుఁడు దశరథునివద్ద యాగరక్షణార్థము రామలక్ష్మణుల యాచించుటాదిగా సీతాకల్యాణాంతకథాభాగ మిందు ప్రతిపాద్యము.

Remarks:

సమగ్రము. వ్రాఁత మంచిదే. శైథిల్యగ్రంథపాతములు లేవు. గ్రంథకర్త పేరు తెలియదు. ఈ గ్రంథమందే (11539. D.) "శ్రీకృష్ణవిలాస" మను గ్రంథమున కుపోద్ఘాతభాగము మాత్రము లభ్యమగుచున్నది.

---

826. దత్తాత్రేయ శతకము

DATTĀTRĒYA ŚATAKAMU

Vahi No. 2045 (f) Marathi Bundle No. 259. Substance—paper. Script-Telugu. No. of Granthas-35. Author-Paramānanda-teerthulu. Incomplete. Not printed.

శ్రీః.

Beginning:

క. ఎరిగించుకొన్న చెరుగదు
ఎరిగడు చెరిగించుకొనదు నెప్పటికిని న
య్యెరుక గలవాఁడె ముక్తుఁడు
ధరలోపల గుణవిధేయ దత్తాత్రేయా.

క. ఆదేవుఁడు తా నాయను
తా దనుకొని బద్ధుఁ డాయ గద జీవుండే
భేదజ్ఞానముచేతను
తా దేవుఁడు కాకపోయ దత్తాత్రేయా.

క. భావన దను గననేరక
కావరమున జనుఁడు గురుని కైకొనక వృథా
జీవత్వం బెడలింపగ
దైవం బేరీతి నాయ దత్తాత్రేయా.

End :

క. తన కెక్కుడి దేవుఁడయా
తన కెక్కుడి బంధమోక్షధర్మము చెపుమా
తననడక లెల్ల (వెంటల)
తనకే మరి దూరమాయ దత్తాత్రేయా.

క. తన గుట్టెవ్వఁ డెఱుంగును
తన కండటిగుట్టు లెల్ల తగ గనుపించున్
తనగుట్టు తెలిసినతఁడును
తనవల్లెనె ముక్తుఁడాయ దత్తాత్రేయా.

క. తానైతే పురుషుండట
మేనైతే ప్రకృతి యంచు మిక్కలి బలుకున్
మేనును దానును వేరగు
దానికి తా మూలమాయ దత్తాత్రేయా.

Colophon : Nil.

Subject :

దత్తాత్రేయశతకము. ఇందు పరమానందతీర్థులచే విరచితమైన దత్తాత్రేయశతకమునందలి 34 పద్యములుమాత్ర మున్నవి. అవియును క్రమముగు రీతిని లేవు. గ్రంథకర్తను తెలుపు పద్యములుకూడ కానరావు. M. 409. (D. 380) సంఖ్యగల దత్తాత్రేయశతకములోని పద్యములతో నీ పద్యము లన్నియు సరియగు చున్నవి.

Remarks :

అసమగ్రము. వ్రాఁత యంత మంచిదికాదు. తప్పులు గలవు. శైథిల్య మున్నది. గ్రంథపాతము కానరాదు. ఆద్యంతములు మృగ్యములు.

827. పార్వతీశశతకము

PĀRVAṬĪŚA ŚATAKAMU

Sangraha Bhāndāgār No· 179 c. Substance - palm-leaf. Leaves 4. Lines 4 to a page. Script - Telugu. No. of Granthas 60. Author - ? Incomplete. Not printed.

Beginning :

శ్రీసాంబశివ.

సీ. శ్రీ కంఠ దినము నీ శిరముపై సలిలంబు
జల్లి పువ్వుల పూజ సల్పుజనులు
కనకాంబరాదులు గజతురంగంబులు
ధనధాన్యవస్తుసంతతులు గల్గి
పుత్రపౌత్రాభివిస్ఫూర్తిచే పొలుపొంది
యావెన్క శ్రీరజతాద్రియందు
నీ ప్రాపునను జేరి నిన్ను భజింపుచు
నీ పనుల్ సేయుచు నిన్ను గొలిచి

గీ. యుందు రెల్లప్పు డని శ్రుతులందు దెల్ప
నమ్మి నీ పాదపద్మముల్ నాదు డెంద
మందు జేర్చితి నీ చిత్త మయ్యె యిఁకను
స్ఫటికసంకాశ విశ్వేశ పార్వతీశ.

సీ. చంద్రశేఖర సాంబ శంకర నిను నేను
హృత్కమలంబున నెల్ల ప్రొద్దు
నుంచి భజింపంగ నొకసారి నను నీవు
కరుణ జూడవు యేమి కారణంబొ
కరటినెమ్మోము చక్కని ముద్దుకొమరుని
మురిపెంబులకు చొక్కి మరచినావొ
వేదాంతవీథుల విహరింపుచున్నావొ
సఖులతో ముచ్చటల్ సలుపుకొనుచు

గీ. అప్సరస్త్రీల మాటలయందు మనసు
తగిలియున్నదొ నాయందు తప్పుగలదొ
తెలుపు మిట్లని నామది కలఁక దీర
స్ఫటికసంకాశ విశ్వేశ పార్వతీశ.

End :

సీ. కోటవాకిట కొన్ని పూటలు గా పుండి
బోయయెంగిలిచేత పొట్ట సాకి
మద్దెఘటంబులో విద్దెముల్ పచరించి
కుంటెన కాఁడవై వొంటి చేరి
జడదారివై బలు యిడుముల బడి డస్సి
బిచ్చ మింటింటికి జొచ్చి యెత్తి
పునుకకంచములోన భోజన మొనరించి
యెముకల పేరులు యెదను వైచి

గీ. తిరుగు బరిగొంకి నీవు నా దేవుఁ డనుచు
యేల గొల్చితి మది జెడి హీనవృత్తి
తొల్లి నా కర్మఫల మది దొడరె నన్ను
స్ఫటికసంకాశ విశ్వేశ పార్వతీశ.

సీ. ఏప్రొద్దు నిన్ను నే హృత్కమలంబున
నుంచి భజింపుచు నుందుగాని
క...పు సాఁకులకు రాకవితలు నృపులపై
కలలోన నైన నే తలఁచ మదిని
శ్రీసాంబ ఫాలాక్ష ఓ సదాశివ ఈశ
యనుచు నీ నామమే నహరహంబు
జపియించుచును నిన్ను సంబళం బడుగక
నుండెద నా మీఁద దండధరుని

గీ. బాధపడనీక నన్ను నీ ప్రాపునందు
నుంచు మింతియె చాలు ని న్నొక్కటడుగ
యింత మాత్రంబు పదిలక్షలిచ్చి నట్లు
స్ఫటికసంకాశ విశ్వేశ పార్వతీశ.

Colophon : Nil.

Subject :

పార్వతీశశతకము. ఇందు పదిపద్యములు మాత్రమే లభ్యము లగుచున్నవి.

Remarks :

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. గ్రంథపాతము లేదు. కర్త తెలియదు.

---

828. వేంకటశైలనాయకశతకము

VĒNKATAŚAILANĀYAKA ŚATAKAMU

M. 315 b. Substance - palm-leaf. Leaves 3. (30 to 32) Lines 6 to a page. Script-Telugu. No. of Granthas-50. Author - ? Incomplete. Not printed ?

Beginning :

శ్రీరామ.

ఉ. కీరము బీర మెచ్చి చెలఁగెఁ బిక మోపికతోడ నెంచ న
మ్మారుఁడు క్రూరుఁ డయ్యె పవమానము మానముతోఁచ సారె వే
సారక దూర కన్గొనుచు చైత్రుఁ డమిత్రతతోడ వచ్చె నే
తీరున నోర్తు నన్ను నెడతియ్యక వేంకటశైలనాయకా.

చ. కలువల కోరిగేరి యొడిగికమ్ముగ కముమ్ము రమ్ముగా
వలపులవింటిదంట విరవాదిసరాజిని జిమ్మి నెమ్మిగో
కిలబలముల్ గుముల్ గనఁగ కీకులు కూఁక లిడంగ డగ్గరెఁ
చెలువుఁడ నీవు నన్ను నెడసేయక వేంకటశైలనాయకా.

చ. అరవిరిగోల కేల గొని యంతట నింతటఁజేరి మీఁరి వే
గరగరి దుయ్య తీయ్యవిలు గైకొని పైకొని యమ్మరుండు రం
బరమురి నేయ నాయ మగునా తగునా తెగ వీడనాడ నా
మొప మెర వీల నేలుకొనుమీ యిఁక వేంకటశైలనాయకా.

End :

ఉ. కాముని రాక రాకల చోకాటపు చందురు రేక రేక యో
మామిడి మోక మోకల సుమమ్ముల తేనియ వాఁక వాఁక ల
య్యామని డాక డాక పసురందుపుల తార్వము కేక కేకనఁ
బాముల బెట్ట తాళగలనా యిఁక వేంకటశైలనాయకా.

చక్రవాళ సీసం

సీ. కన్నెనాసిక చస్సకము గైలుచుట కోపు
కోపుమై క్రొమ్మొరుంగు జిగిచూపు
చూపు నీలంపుగచ్చు గలకలువ రూపు
రూపువాతెర చిగురుగమి తోఁపు

దోఁపునెమ్మోము చందురు నిన్నలమాపు
మాపుబొమ్మ మరుకమ్మ విలుకోపు
కోపు నెన్నడయంచ కొదమకడకు బాపు
బాపు నాదగు కౌను బయలుదాఁపు

గీ. దాపు తానయ్యె కీజడ తాఁచుదొరకు
దొరకునే యను కంఠంబు దరము దరము
తరము పల్ జిగి మొల్లల తరముతరవు
తరువు హారువున పిరుదెల మురువుగన్న.

Colophon : Nil

Subject :

వేంకటశైలనాయకశతకము. విరహావేదనాదోదూయమాన యగు నాయికారూపమున భక్తుఁడు వేంకటశైలనాయకుఁ డగు శ్రీ వేంకటేశ్వరుని (నాయకుని) ప్రార్థించుట యిందు ప్రతిపాద్యము. "వేంకటశైలనాయకా" అను ముద్రతో 12 పద్యములు మాత్రము లభ్యము లగుచున్నవి.

ఈ గ్రంథభాగమునకు పూర్వముగల రెండాకులలో మొదటి యాకు నందు నీ క్రింది విధముగా "వేంకటనగాధ్యక్షా జగద్రక్షకా" అను ముద్రతో పద్యములు గలవు.

మత్తేభం.
గతమే వింటిని నీచరిత్రములు చెంప్పం జాల మాయయ్య యా
శ్రితరక్షామణి నీవె కావె మరివేరే లేదు నీ పాదమే
గతి లోకంబుల కాదివంద్య వనమవ్యగ్రమాయామహో
ద్ధత భూతాళికి రక్ష వేంకటనగాధ్యక్షా జగద్రక్షకా.

శా. అని బంగరుపచ్చడంబు వలెవాటాశంఖుచక్రాదిసం
ధానానూనవిలాస మాఘనసునసోద్యత్త్వమాలోకర
క్షానామామణి ఘణ్యభాసురపదాబ్జద్వంద మస్మారి నే
త్రానందమ్ముగ గంటి వేంకటనగాధ్యక్షా (జగద్రక్షకా.)

Remarks :

అసమగ్రము. వ్రాఁత సుమారు. గ్రంథపాతశైథిల్యములు గానరావు

829. వేమనపద్యములు

VĒMANA PADYAMULU

Vahi No. 2045 a. Marathi Bundle No. 259. Substance - paper. pages - 6. Lines 13 to a page. Script - Telugu. No. of Granthas 20. Author—Vēmana. Incomplete. Printed.

Beginning :

శ్రీరామా.

గోధూళిధూసరితకోమలకుంతలాగ్రం
గోవర్ధనోద్ధరణకేళికృతప్రయాసం
గోపీజనస్య కుచకుంకుమముద్రితాంగం
గోవిందమిందువదనం శరణం భజామహే

ఆ. వె. ఆత్మమంత్రంబైన ఆగిలి కాకుండు
పలుక వశముగాదు బ్రహ్మకైన
మొగిలి మొగిలి మొనచు యీకోడుటిటుక
విశ్వదాభిరామ వినుర వేమ. 1.

ఆ. వె. కుక్క తిన్నవాఁడు గురువిగ్గజగ్గబు
పంది తిన్నవాఁడు పరమయోగి
ఏనుగ తిన్నవాఁడు యెట్టి సుజ్ఞానిరా
విశ్వదాభిరామ వినుర వేమ. 2.

End :

ఆ. వె. వాయువందే బుట్టి వాయువందే పెరిగి
వాయువందె కలవు వరుస వెలసి
వాయు వనగా ప్రాణవాయువే తాబురా (తత్వంబు ?)
విశ్వదాభిరామ వినుర వేమ. 10.

ఆ. వె. గోపురప్రాకార కోనేరి తెరువులు
ఆకుతోటలు గుళ్లు అమరగాన
దేవుఁ డంటాపోతె ...... బట్టుక
విశ్వదాభిరామ వినుర వేమ. 11.

Colophon : Nil.

Subject :

వేమనపద్యములు. ఇందు 11 పద్యము లున్నవి.

Remarks :

అసమగ్రము. వ్రాంత మంచిది కాదు. తప్పులు గలవు. శైథిల్యము గలదు. గ్రంథపాతము గానరాదు. ఈగ్రంథమందే దత్తాత్రేయశతక మను మఱియొక గ్రంథముగూడ కలదు.

---

830. శత్రుసంహారశతకము

ŚATRUSAMHĀRA ŚATAKAMU

M. 250 a. Substance - palm-leaf. Leaves - 10, (1—10) Lines 4 to a page. Script - Telugu. No. of Granthas - 80. Author-? Incomplete. Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు. శ్రీసాంబశివ.

సీ. పరవంజుకోని వొన్ని పాట్లను బడితివి
పగరచేసి గోల్పడిననాండు
చొరరాని చోట్లెల్ల జొచ్చితి వతిబలో
ద్ధతి జరాసంధుండు దరమునాండు
వొంత యేంకారితి వింద్రజిత్తునిచేత
ఫణిపాశముల గట్టుపడ్డనాండు
వొందుకు మిడికితి విలమీంద సౌమిత్రి
ఆహవక్షితి బొరలాడునాండు

గీ. ప్రజలకెల్లను నీవంటి బతుకు గాదె
తురక •హాళిబడి(కిని)నిన్ను దూరవలసె
కోపగించకు నను జగత్కుక్షి వింతై
శత్రుసంహార! వేంకటాచలవిహార! 1.

సీ. ద్రావిడగ్రంథసందానంబులా నీకు
కఠినఖోదామంత్రపఠనకలన
వైఖానసోదితధ్యానంబులా నీకు
బలిశిమాలిన మూరుబాస విన్ని
విస్తటాపూ(ట)నైవేద్యంబులా నీకు
దుర్గంధకలితకందురిచయంబు
కోమలాగరుధూపధూమంబులా నీక
నూన లాహూరి ధూ(మ)పానవిధులు

గీ. భళిర తురక వయ్యేవో దోర్బలము దక్కి-
యైన కొదవేమి మాకు నీ యరవచెవులు
పూడ్పరాదని యొక చింత బొడిదగాక
శత్రుసంహార ! వేంకటాచలవిహార ! 2.

సీ. తాళ్లపాక చినన్న దండెమీటులు గావు
మాంసభుగ్ధనుర్గుణరవములు
బంటొనంగిన బంకమట్టిపూజలు గావు
యవనాధముల చిలు కంపగములు
సాముగరడీ మట్టిజిల్లు లాటులు గావు
పాశ్చాత్యభటుల తుపాకిగుండ్లు
సంపంగిమాకులు జరగించుటలు గావు
రిపులుపాళెలు తల్లించువగలు

గీ. బంటుపంతంబు తగ దంచు పంటకొంపు
తనము గైకొంటి విది మంచి ఘనము దినము
జనులు దెచ్చిన ధనము లప్పనము లిచ్చి
శత్రుసంహార ! వేంకటాచలవిహార. 3.

సీ. వడిగుళ్లు జొచ్చి దేవళ్ల బద్దలుజేసి
ధట్టించి తేజీల గట్టునపుడు
జుగురు పాల కటంచు చిగురించు రావిమా
కులు నజ్జునజ్జుగా గొట్టునపుడు

గురుసార్వభౌముల గోడుబోసుక పట్టె
నామముల్ మొదలంటు నాకునపుడు
ఘూర్ణించి వెస వైదికపు బాపనయ్యల
పిల్లజు ట్లూడంగ బెరుకునపుడు

గీ. శక్యమా నీకు తురుకలు చక్కు సేయు
విన్నవించితి మున్నుగా విన్నపంబు
పంపు చక్రంబు పాశ్చాత్యబలము ద్రుంప
శత్రుసంహార! వేంకటాచలవిహార. 4.

End :

సీ. కత్తుల పచ్చళ్లుగా గోశినట్లు బెం
టల నజ్జు లయ్యె ఘోందాలగములు
బాడిశ జెక్కిన పచ్చి చందనపురా
యల భంగు లయ్యె భటాంగకములు
పులియ శాహాతులు బద్దులు బారు పాపాణ
పంక్తులై వెస గూలె భద్రకరులు
గొడ్డంద్ర నరకిన గుంగెడు గుమి వెదు
ళ్లై తేరు పౌజు లిట్టట్టు పడియె

గీ. పెద్ద పాళెము కదరణాభీలయువన
కోటి జెండాడ నెత్తురు ల్గోలకొండ
పౌరబింబిల కన్నిటి పయికి బోర
శత్రుసంహార ! వేంకటాచలవిహార.

సీ. పానకం బాననే పట్టె యంగళనిరి
స్వామికి వూరట క్షణము లేదు
లచ్చితో తచ్చన మాటడనే పట్టె
తంగదా.........లధ్యక్షు హారికి
సారె ప్రసాదంబు లారగించనె పట్టె
వూహా జాలదు పురోత్తసకు
ఆత్మయోగానంద మభ్యసించనె బట్టె
యేవేళ ధవళగిరీశ్వరునికి

గీ. వారు మజ్జాతీసుకొనారు మున్నె
తురుర దేశాన దాక్షిణాత్యుఁడవు నీవు
వాంటికాఁడవు యేలాగు వోర్వగలవు
శత్రుసంహార వేంకటాచలవిహార.

Colophon : Nil

Subject :

శత్రుసంహారశతకము. ఇందు 25 పద్యములు మాత్రము గలవు. మహామ్మదీయదండయాత్రాసంభూతసంకటనివారణార్థము శ్రీ వేంకటేశ్వరుని ప్రార్థించుట యిందు ప్రధానము. గ్రంథకర్త పేరు గాని గ్రంథము పేరుగాని తెలియుటలేదు. ప్రతిపాద్యమును బట్టి గ్రంథము పై రీతిని పేర్కొనబడినది.

Remarks :

అసమగ్రము. వ్రాఁత మంచిది కాదు. తప్పులు గలవు. గ్రంథపాతము గానరాదు. శైథిల్యము గలదు.

---

831. కొరవంజి
KORAVANJI

M. 528 a. Substance - palm-leaf. Leaves - 5. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas-130. Author - ? Complete. Not printed.

శుభమస్తు. కొరవంజి.

Beginning :

ద్వి. శ్రీరైవతకశైలశృంగారసార
భూరిలతాకుంజపుంజంబులందు
మదనగురుండైన మదనగోపాలుఁ
డదయుఁడై మిత్రవిందాసక్తుఁ డగుచు
తను చౌకసేయు రాధాదేవి మిగుల

5

కనలి వియోగసాగరమున మునింగి
పెదవులు దడపుచు బెదరి చూచుచును
అదరి పానుపుమీఁద నరగన్నుతోడ
చెక్కుట గెంగేలు చేర్చి కన్నీరు
గుక్కుచు నేమేమొ గోట వ్రాయుచును
అసురుసుర్రై సోలి హా యని చెలుల
కసురుచు తనలోనె కటకటా కృష్ణుఁ
డీవేళ చయ్యన నెదురుగా వచ్చి
మోవ్యాని నెమ్మోము మోమునఁ జేర్చి
కౌఁగిట నలమి యూఁకటదీర రతుల
గవయుట యెన్నడు కలుగునో యనుచు
చింతించుచున్న యా చెలియంతరంగ
మంతయు దెలిసిన యాకన్నగాఁడు
తరలాక్షి విరహంబుఁ దనదిగాఁ దలఁచి
కరకర వడమీఁయ కన్నె నూరార్ప
(దలఁచి నిజాకృతి దాచి భావంబు
తెలియకుండఁగ మేలు తెలుపంగవలసి
అంతట శ్రీకృష్ణుఁ డారాధ కెరుక
వింతగా కోరిక వివరింపవలసి
నెత్తి నెరుకలబుట్ట నెలవంక నొసల
ముత్తావళియు కురుమాపు పుట్టంబు
పెదురుముత్యంబులు విడిసంకుమణులు
గుదులుగా గూర్చిన గురిగింజపేర్లు
బుదుతవన్నెల పచ్చబొట్టును సంకు
కడములు దంతపుకమ్మలు గరుడ
పచ్చల చాఁకట్లు పట్టెంచు రవికె
హెచ్చైన జాతిసొమ్మంతయు దొడిగి
బురుకను పక్క దాపున చేర్చికట్టి
యెరుఖాడు యెరుఖాడు యెరుఖాడు గనుచు
వెన్నుఁ డిట్లెరుక తె వేషంబు దాల్చి
సన్నుతంబగు సభాస్థలి కేఁగుదెంచె.

End :

ద. ప్రాణనాథునకు నీ యానవా లంపిన
రావని నొకరాచదాని చేరి వున్నాఁడే
కంటి నీ మన సిపుడు ఘనుని రావలఁచితి
వొంట రెంట జాములలో వాడికయ్యాని లేవె.

ద. వెలఁదిరో యిపుడు నే వివరించిన గురుతులు
అలమేలుమంగవాక్యముల నెంచుకోవె
కొమ్మ నే నుడివిన గురుతులు తార్కాణైతే
రమ్మని కోరిన సొమ్ము లియ్యావె.
మదనుని తల్లియు మధురామీనాక్షమ్మా
యిదిగో యెప్పటికిని యింట నున్నారె.
కనకాంగి ముద్దువెంకటసామి దయచేత
దనరు నీ వాచంద్రతారార్కముగను
ఘనతరైశ్వర్యములు గలిగి వర్ధిల్లుదువు
మనసులో నన్నెపుడు మరువకువె ముండి.

Colophon : Nil.

Subject :

కొరవంజి. మిత్రవిందాసక్తుండైన శ్రీకృష్ణుని దలఁచి విరహావేదనాదో దూయమాన యగు రాధయొద్ద కృష్ణుఁడు మారువేషమున వచ్చి యెరుక చెప్పుట యిందు ప్రతిపాద్యము.

Remarks :

అసమగ్రము. వ్రాఁత సుమారు. శైథిల్యము స్వల్పము. గ్రంథ పాతము గానరాదు. గ్రంథకర్తృనామము గానరాదు. గ్రంథాంతమునందు కన్నడభాషలో కురవంజి పాటలు గల యొక విఱిగిన పత్రము గన్పట్టుచున్నది.

---

832. భక్తవత్సలవిలాసనాటకము

BHAKTAVATSALAVILĀSANĀTAKAMU

M. 578. Substance - Palm-leaf. Leaves - 45. Lines 5 to a page. Script - Telugu. No. of Granthas-400. Author - Śāhamahārāja. (1684-1711). Complete. Not printed.

శ్రీరస్తు. శుభమస్తు.

Beginning :

భక్తవత్సలవిలాసం

జయ రమాపురవాస జయ చంద్రికాహాస
జయ సుమేరుశరాస జయ కృత్తివాస.
జయ మన్మథనిరాస జయ గృహీతకైలాస
జయ సద్గుణవికాస జయ చిద్విలాస. జయజయ.
సరసకరుణాపాంగ సవ్యాంగనాసంగ
హర శిరోభృతగంగ అనుమత్తురంగ
కరనిహితసారంగ కటకీకృతభుజంగ
శరకాండధవళాంగ శరధినిషంగ.
కపటారిమహీటంక కల్హారతాటంక
విపులబాహావిటంక విభుకటాటంక
చపలాలతాటంక శమచుచ్చుజటాంక
విపదుపలశితటంక విధివిటంక. జయజయ.

*   *   *   *   *

సీ. మధుకైటభప్రాణమరుదుగ్రకాళాహి
కాళాహివేణి జాగ్రత్కృపాణి
కాసరఃక్రవ్యాదకా(ద)ంబకాళిక
కాళికారూప విక్రమకలాప
రక్తబీజనిశాటరాజీవచంద్రిక
చంద్రికాహాస యుజ్జ్వలవిలాస
చండముండక్షపాచరశైలదంభోళి
దంభోళికఠినహస్తప్రహార

గీ. హారనీహారహీరహారాగకీర్తి
గహన యోగీశ్వరధ్యానగమ్యమూర్తి
పార్శ్వపరిచారకీభవద్భవర్గ దుర్గ
భూమిభృజ్జాత శాహేంద్రు బ్రోచు గాత.

సూత్రధారివచనం :

ఈ వితంబున నెమ్మనమ్మున ముమ్మరించిన భక్తిని అమ్మహిషాసుర మర్దిని (కి) కేలుమోడ్చి యనంతరంబ.

చ. ఝషభషష్ఠైన కొన్ని యపశబ్దములన్ కృతి జెప్పి కావ్యపౌ
రుషముల గొల్లగట్టుకొని యూషికి నెక్కు దలంచి శేముషీ
ధిషణుల మంచు వాదులకు తియ్యనుగా కవు లాడువాక్యముల్
విషకబళంబుగా దలఁచి వీనుల బెట్టరు సత్కవీశ్వరుల్.

సూత్రధారివచనం :

ఇత్తెరంగున కాకులైన కాకవినికరంబులపక్షంబుల నుగ్గాడి కవనవన సుకవులైన సుకవులకు జోహారు జేసి, చతురుదధివసనవలయితరసాతల రాజమాన రాజన్యమస్తకన్యస్తమణిముకుటమసారమరీచిమంజరీ పుంజమైళిందమాలికామనోహరపాదారవిందుండును, సుందరీబృంద మకరందసాయకుండును, మకరమకరందఝషముఖప్రముఖ బిరుదాంకుండును, భోసలకులజలనిధిశశాంకుండును, పరాశర ప్రభవకణాశనపణినసుతపతంజలిగవిగుంభనజరీజృంభదుట్టంకన సముద్ధృతరాద్ధాంతకలనాద్వితీయుండును, మహారాజవిలాసనివాస నిబరిసనీలకువేలవందనమాలికారచనాచణకటాక్షలక్ష్మవళం వదుండును, కలితసంగీతతానశ్రుతిస్వరస్థానరాగాంగగానక్రియా స్థాయిగమకప్రబంధధాతుగాయనగుణతతానద్ధఘనసుషిరగాత్రభేదక్రి

యాంగ్రహజాతిమార్గతాళతత్వజ్ఞుండును, సర్వగుణాభరితసకలభాషా చతుర్విధసాహితీనిర్వాహకుండును, దీపాంబికాగర్భశుక్తిముక్తాఫలం బగు శ్రీ శాహవసుంధరాపురందరుండు రచియించిన భక్తవత్సల విలాసం బను శృంగారనాటకంబునకు కథాసంవిధానంబు వినిపించెద విన నవధరింపుము నా స్వామి.

ద్వి. నెలదాల్పు చక్కని నెమ్మోనితోన
కొలువుండు వేళ నెక్కొను భక్తిబూని
అరుదెంచి బాణుండు హరునికి మ్రొక్కి
వరుస మున్నొసగిన వరముబద్ధతిని
వావిరి నాకోటవాకిట నుండ
రావలె నన విని రాజశేఖరుఁడు
ప్రియ బాసి దయ తన్ను పిరువుబెట్ట
నయమున బాణుని నగరు చేరుటయు
విరహిణి యై గౌరి వెంబడి చెలిని
పెరిమింటి నప్పుడు పిలువ నంపుటయు
నది దెలిసి బాణుండు హరుని ప్రార్థింప
మదనారి సతి జేర మగుడ వచ్చుటయు
ననియెడు సంవిధానాంకనంబులను
తనరిన భక్తవత్సలవిలాసంబు
సాదరంబుగ జేసె శాహరాజేంద్రుఁ
డాదివాకరచంద్రమై విలసిల్ల.

End :

సూత్రధారివచనం :

ఇత్తెరంగున పార్వతిపరమేశ్వరులు జతిగూడి వినోదంబుగా నుండు సమయంబున వద్దనున్న ముద్దుగుమ్మలు మంగళం నుడివే క్రమం.

చ. అంగనామణికి మంగళం
మాదేవదేవునికి మంగళం
మాభక్తపాలునికి మంగళం
గానకాని భక్తుల కోరిక లొసఁగెడి
మనసిజహరునికి మంగళం.
తనరగ రతికై ననవిలుతు యొగి
మనిచిన తల్లికి మంగళం.
పాయక నరునికి పాశుపద మొసంగు
మాయపు బోయకు మంగళం
తోయజవదనకు తోయదవేణికి మంగళం
మాయారూపకు మంగళం.
శహరాజపాలునికి చంద్రకలాపునికి
మహితత్యాగేశునికి మంగళం
గుహకరిముఖులను కూరిమి గాఁచిన
మహీధరతనయకు మంగళం
మాదేవదేవునికి మంగళం.

Colophon :

శ్రీ శంకరుని పేర చిన్మయు పేర
శాశవర్ణుని పేర గౌరీశు పేర
భోగిభూషణు పేర పురహరు పేర
త్యాగరాయుని పేర ధరచాపు పేర
నంకితంబుగ భోసలాన్వయాంబుధిశ
శాంకుండు చతురుండు శాహభూవిభుఁడు
గావించె కవు లెల్ల కని హర్షింప
భూవలయంబున పూజ్యమై నెగడ.

ఈ పుస్తకం నట్టువ చింతామణి హస్తలిఖితం.

గురుభ్యో నమః.

Subject :

భక్తవత్సలవిలాసనాటకము. ఇందు శాణునికోరికపై పరమశివుఁడు బాణునికోటవాకిట నుండుటకై వెడలగా పార్వతి విరహార్తయై పరమ శివుని పిలుచుకొని రమ్మని దూతిక నంపుట మొదలుగా గల విషయ ములు ప్రతిపాద్యము.

Remarks :

సమగ్రము.వ్రాఁత యందమైనది.తప్పులున్నవి. గ్రంథపాతముగానరాదు. రెండవ యాకు.విఱిగియున్నది. ఈ గ్రంథము కాపీ చేయబడియున్నది.

(Copied Vol. No. 165.)

---

833. భక్తవత్సలవిలాసనాటకము

BHAKTHAVATSALAVILĀSANĀTAKAMU

M. 579. Substance - palm-leaf. Leaves 32 (2-33) Lines 4 to a page. Script - Telugu. No. of Granthas - 400. Author-Śāha-mahāraja (1684-1711). Complete. Not printed.

శుభమస్తు. శ్రీరామ.

Beginning :

జయ రమాపురవాస జయ చంద్రికాహాస
జయ సుమేరుశరాస జయ కృత్తివాసా.
జయ మన్మథనిరాస జయ గృహాత్తైలాస
జయ...............చిద్విలాసా. జయజయా.

End
Colophon } Same as No. M. 578 (D. 832)
Subject

Remarks :

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. గ్రంథముయొక్క యొక పార్శ్వ మాఖుభక్షితము, దాన జాలభాగము నష్టము.

---

834. మన్యమాదిగ

MANYAMĀDIGA

B. 11542 c. Substance - palm-leaf. Leaves-7. Lines 5 to a page. Script-Telugu. No. of Granthas-70. Author - ? Incomplete. Not printed.

Beginning :

మన్యమాదిగ.

ద్వి. శ్రీకరం బైనట్టి సృష్టిలోపలను
ప్రాకటచారిత్రప్రాభవు లైన
శ్రీభాష్యకారుల చేరి సేవించి
ఆభూతపురి ఆదికేశవు దలఁచి
మరి నేఁడు వినిపింతు మక్కథాక్రమము
గొనబు మీరఁగ ధర గోసంగులందు
యెన్నిక కెక్కిన యేకాగ్రు శూరు
మన్యమాదిగఁ డన మహిమ చెన్నంది
గోసంగి శిరవేశి గొనగు మీరఁగను
వాసనగల విరుల్ వలనొప్ప జుట్టి
నడిముక్కు నామంబు నయముగా దిద్ది
వడిమీసము కడువడి మీర దిట్టి
జవ్వాదిగంధముల్ చాల మై నలఁది
గవ్వలపేరులు గళముపై వైచి
నీలికాశయు గట్టి నిగుడి సందిటను
లీల పశిఁడితాయితుల్ యింపుగా ధరించి
వాలుగత్తియు కొమ్ము వలుదపట్టెడయు
ఆరె సమ్మెటయును అశ్శైల జోళ్లు
జాతిభాషలు నటన జతులవరుసలును
ఖ్యాతితోడుత కరహేతితో నమరి
మెదిరించు వైరుల యేపు

కదళి నుగ్గాడు సంగరధీరుఁ డనఁగ
లాటమరాటకర్ణాట దేశముల
సాటి లేదని జనుల్ సన్నుతిశాయ
రాజసమున యతిరాజుసన్నిధిని
వాదతో నటియింతు వొప్పు మీరఁగను

వ. అన్నాడు గనక, నే నేర్చినపాటి మన్యమాదిగ వినిపించేను సకల సభవారున్ను మా తప్పొప్పులు క్షమించి చూడ నవధరించవలెనయ్యా.

End :

వ. కొలు కొలువైయ్య సిద్ధులార పూజకు కూర్చుండర.

ద. ధళధళను మెరయ కుందనపు అద్దెలు జేర్చి మెరయఁగ
వెలలేని అపరంజివారు బిగిగా దిగిచి మెరయఁగ
కుట్టి బురుసాకుచ్చులను తగవేశి మెరయగా
కట్టితిని వుద్దాలుకానుక తరముగ జిగిమీరఁగ

వ. వుద్దాలుసామికి కానుక యిస్తిమి గద మనపాళ్యానికి పోదాము రార.

ద. చెట్టు కొట్టితే చెక్కాయ వూరవేశితే వూటాయ
యించుక తాగితే యిష్టాయ కొంత తాగితే కోపాయ
ముత్తెడు తాగితే ముక్కరబాయ తూమెడు తాగితే కడియముబాయ
అంతా తాగితే అష్టాయ తాలితాలి తాలెల్లెలో
మీరు మాతలురు మేము మీబిరలుం బిరలుం
తరులుం గూడుకొని ఆడవారి తల్లి యాడినమ్మ
కల్లు పదిగలం మా కరువాడు ముక్కల నాకలమా
కల్లు పదిగలంగల మాంశ ణానెకుర నోకల్లె
గొకుడు పకల్లె నివొక్కమదం కొండాడామో
తాలి తాలి తాలెల్లెలో తాలెల్లె లెల్ల లెల్లెల్లో.

Colophon : Nil.

Subject :

మన్యమాదిగ (యక్షగానము)

Remarks :

అసమగ్రము. వ్రాంత యొకతీరు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఈ గ్రంథము పూర్వభాగమున చంద్రశేఖర విలాసము అను గ్రంథముయొక్క భాగముగా జూపబడియెను. (see D. 519 of D. C. of Telugu Mss.) ఇందచ్చటచ్చట తమిళగేయ ములు కూడనున్నవి.

---

835. రాజకన్యాపరిణయము

RĀJAKANYĀPARIṆAYAMU

M. 545. Substance - palm-leaf. Leaves-15+1=16. Lines 3 to a page. Script - Telugu. No. of Granthas 160. Author — Girirājakavi. Complete. Not printed.

Beginning :

రాజకన్యాపరిణయం. శుభమస్తు.

ద్వి. శ్రీకరంబుగ రాజశేఖరుండైన
యేకేంద్రసుతుండు శాహేంద్రుండు వింత
సారిరాంగా జూచి సఖిని దాగూడి
యారాజకన్యక యలరి మోహించి
వచ్చుటయును సఖియు వచ్చుట ముదము
హెచ్చుకన్యకు దాది కెలమి భాషణము
దనరంగ యాకన్య తలిదండ్రు లపుడు
మునుకొని వచ్చుట ముద్దుతనూజ
వెత మెల్ల దాదిచే విని హర్షించి
సుతను శాహేంద్రుకు న్వరది నిచ్చుటయు
అన్నువవితముల నమరిన రాజ
కన్యాపరిణయంబు ఘన(త) తోడుతను
గరిమను గిరిరాజకవి రచియించ
ధరణిలో నాచంద్రతారార్కమై పొగడ.

సూత్రధారవచనం :— అవురా యీవిధంబున కథాసంవిధానం యే విధాన నంటేను — శాహామహారాజదేవేంద్రుడు సారిరాగా కని మోహించి రాజకన్యక విర(హా)భరంబున కోర్వజాలక చెలిని గూడి శృంగారవనంబునకు వచ్చేమార్గం.

End :

శ్రీకరునికి రాజశేఖరునికి
పాకారిసన్నిభవైభవునికిని
రాకేందుముఖునికి రాజీవనయనునికి
యేకేంద్రుసుతునికి భోసలేంద్రునికి. శోభానే.
కనకాద్రిధైర్యునికి కరుణానిధికి
ఘనునికి మిగుల చక్కనివానికి
మనసిజరూపునికి మహనీయశీలునికి
యినకులునికి దీపాంబాతనయునికి.
గిరిరాజపాలునికి సరసునికి
దొరల శిఖామణికి ధరణీపతికి
పరమేశుని కరుణ బడశినవానికి
సరిసాటి లేనట్టి శాహేంద్రునికి.

మంగళం.

మహారాజా శాహేంద్రునికి మంగళం, మిగుల
మహనీయశీలునికి మంగళం
వనధిగంభీరునికి వనజలోచనునికి
మనసిజరూపునికి మంగళం. 1.
తంజాపురీంద్రునికి తరుణిపాంచాలునికి
మంజుళభాషునికి మంగళం. 2.
వాసవనిభునికి వరసాహిత్యభోజునికి
మాశాహారాజేంద్రునికి మంగళం. 3.

Colophon : Nil.

Subject :

రాజకన్యాపరిణయము. గిరిరాజవిరచితము. వాహ్యాళి వెడలిన శాహ మహారాజును జూచి యొక రాజకన్యక మోహించుట, యా విషయము నెఱిగిన యా కన్యక తల్లిదండ్రు లా కన్యను శాహేంద్రుని కిచ్చి వివాహము సేయించుట యిందు ప్రతిపాదితకథావస్తువు.

Remarks :

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. 4. 5. 6. 9. పత్రములు భగ్నములు. గ్రంథపాతము స్వల్పము. ప్రథమ పత్ర మందు మంగళము వ్రాయబడియున్నది.

---

836. రాజరంజనవిద్యావిలాసనాటకము

RĀJARANJANAVIDYĀVILĀSANĀTAKAMU

No. 13944. Amānath Bundle No. 16. Substance—paper No. of sheets-19. Lines 20 to a page. Script-Dēvanāgari. No. of Granthas-570. Author - Tulajamahārāja. Complete. Not printed.

Beginning :

శ్రీ గణేశాయ నమః. కులదేవతాయై నమః.

రాజరంజనవిద్యావిలాసనాటకము.

ద్వి. శ్రీమచ్చిదానంద శివ జగత్కంద
సామాదినిగమప్రసవమకరంద
అతిశయాధారపద్మాంతరామోద
రతమధువ్రత లసత్ప్రణవస్వరూప
పరిపూర్ణనిర్గుణ బ్రహ్మాండకోటి
సురుచిరమణిసూత్ర సుజ్ఞానదీప
సరసాక్షరాధార సజ్జనాధార
కరుణించి రక్షించు కరుణాపయోధి
నాంద్యంతే సూత్రధారః ।
వసంతఋతువర్ణనం ॥

క. విలసితకిసలయనవసుమ
ఫలపరిమళశోభితములు భావజచాపో
జ్వలగుణశుకపికముఖరవ
మలయానిలభాసురములు మధువాసరముల్.

సూత్రధార :— ఓయీ! పారిపార్శ్వగా! సర్వసర్వంసహాధీశ్వర నిస్తులమస్తకన్యస్తమణిమయహాటకకిరీటకోటిప్రభానీరాజితచరణరాజీవుండును, రాజీవపత్రనేత్రసమాన తేజుండును, తేజోనిధివంశదీపుండును, దీపాంబికాగర్భసుధాపయోనిధిసుధాకరుండును, కర (రక?) నిరసితపారిజాతుండును, జాతశమదమాదిగుణాభ్యుదయుం డగు తుళజమహీపురందరుండు గావించు నాదివరాహస్వామి మహోత్సవంబు కనుగొన పరమహంసలు పరమయోగులు పరమమునులు పరమవైష్ణవులు తక్కిన రసికజనులు విద్వాంసులు వచ్చి సభగూడినారు, వీరలు యీసభకు నుచితమైన చరిత్ర మభినయించ మని నియోగించిరి. ఏనాటకంచేత మెప్పింతామోయి!

పారిపార్శ్వకవచనం:—ఏమోయి! మహారాజువారు జేసిన నాటకం ఉన్నది గదోయి!

సూత్రధారవచనం:—ఔనోయి! జ్ఞాపక మాయ నోయి!

గీ. ఇహపరంబులు గలయ నూహించి భక్తి
వెలయ తులజేంద్రుఁ డెలమి గావించినట్టి
రాజరంజనవిద్యావిలాస మిప్పు
డభినయింతము సభ మెచ్చ నద్భుతముగ.

End :

సూ :— పేరంటాండ్లు వచ్చిన యాతదనంతరంబునా రతీమన్మథులకు యథోక్తంబుగా వివాహంబు గావించి రాసమయంబునా గంధర్వులు మంగళములు బాడేక్రమం.

ఘంటరాగం — ఝంపతాళం.

జయమంగళం శుభమంగళం
మంగళ మఖిలజగమయునికి చిదాత్మునికి మంగళం
వీతగుణమానునికిని మంగళం సతతనిస్సంగునికి శివునికిని
మంగళం బానందమయుని కెపుడు
మరుమరీచిక లనుచు మాని సంసారముల
పరమసుజ్ఞానులై పరఁగువారి
నీరూపస్వాంతసితనీరజాంతరములను
తిరుగుచుండెడి మేటి తేఁటి కిపుడు
పలుమారు శివభక్తి బాయకను నీతితో
నిల నేలు వరభోసలేంద్రుఁడైన
తులజభూపతిపాల వెలయు పరమాత్మునికి
పొలుపొంద శశికళాభూషణునికి. జయమంగళం.

Colophon :

శ్రీమద్భోసలకులకలశాంభోధిరాకాశశాంక సమరనిశ్శంక వృషాంగ పాదపంకజసేవాధురంధర సకలభాషాకవితానిర్వాహక విలస దేకమహారాజదీపాంబికాతనూజ శాహమహారాజశరభరాజన్యా నుజ తుళజమహారాజప్రణీతం రాజరంజనవిద్యావిలాసనామనాటకం పరమాత్మప్రీతయే సకలవిద్వన్ముదే సకలశ్రేయసేస్తు.

శ్రీ దక్షిణామూర్తయే నమః.

Subject :

రాజరంజనవిద్యావిలాసనాటకము. గాత్రపురిని జీవుండు సత్యధర్మా దుల సంగతివలన కామాదిమాయలను తరుమగా, నవి పోయి యాత్మే శునితో దెలుప, నాతఁడు మోహుని పంపగా, నతఁడు మోహాన యోగిమై యరువదినాల్గు విద్యల నాడుటయు, జీవుండు తపఃస్థితి నుండు టయు, నీశ్వరుండు ప్రసన్నుం డౌటయును, జీవేశ్వరులు కూడి రతీ మన్మథులకు వివాహమును గావించుటయు నిందు కథావస్తువు.

Remarks :

సమగ్రము. వ్రాంత యందమైనది. తప్పులు గలవు. గ్రంథపాతము గానరాదు. గ్రంథము శిథిలము. ఈ గ్రంథకర్త యగు తుళజమహారాజు (తుక్కోజి 1729-35) తంజాపురమును పరిపాలించిన మొదటి మహారాష్ట్రరాజగు ఏకోజియొక్క కనిష్ఠపుత్రుఁడు, ఇతనికి శహాజి, శరభోజి యను నిద్ద అగ్రజులు నుండిరి. ఇతని తల్లి దీపాంబికా. ఈ గ్రంథము కాపీ చేయబడియున్నది. (See the Copied Vol. No. 982.)

---

837. శచీపురందరనాటకము
ŚACĪPURANDARANĀTAKAMU

No. 15311. Sangraha Bhāndāgār No. 37 b. Substance - Palm-leaf. Leaves-50. Lines 4 to a page. Script-Telugu. No. of Granthas 675. Author - Śāhamahārāja 1684-1711. Complete. Not printed.

Beginning :

శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీ సరస్వత్యై నమః

శ్రీ పూర్ణానందసద్గురవే నమః.

శచీపురందరనాటకారంభం.

తోడి మంగళం - రాగం - నాట - తాళం - జంప.

జయ పార్వతీరమణ జయ మనోభవహారణ జయ లోకహారణ
జయ జాహ్నవీతరణ జయ జితాంతఃకరణ
జయ సరోరుహాజయ (జయ) జగత్తరణా. జయజయా.

* * * * *

వ. ఔరా యీ విధంబున శ్రీమహావిష్ణుపాదములకు వందన మాచరించి యాంతదనంతరంబున మరి స్నేవిధానం చేసెను.

నాంది

ద్వి. శ్రీనగరీవిహార శ్రితజనాధార
సూనేషుసంహార సురుచిరాకార
భవబంధపరిహార భక్తమందార
భవ ధవళశరీర పన్నగహార
కమనీయగుణజాల కరుణాలవాల
సమరభీకరశీల సన్మునిపాల
భాసురవృషవాహా పర్వతదేహా
భోసలకులశాహాభూపకృతేహా
నందితవాగీశ నమదమరేశ
సుందరత్యాగేశ సుముఖ మహేశ
నిన్ను నే నుతియింతు నెమ్మదిమీర
మన్ననగా నిన్ను మఱియు ప్రార్థింతు
వ్యాసవాల్మీకుల వర్ణింతు కాళి
దాసమయూరాఖ్యదండిముఖ్యులకు
నంజలి గావింతు నతులితభక్తి
మంజునాటకము సమ్మద మొప్ప శాయ.

సూత్రధార :—

అవురా యీవిధంబున అభీష్టదేవతావందనంబు గావించి సభానాయకాదుల నభివర్ణించి శ్రీశాహామహారాజప్రణీతంబైన శచీపురందరంబనేటి నాటకంబు కథాక్రమంబుగా వినిపించేము విన నాధరించవలెయ్యా.

End :

సూత్రధార :—

అవురా యీ విధంబున హరిహరబ్రహ్మాదులు వచ్చిన యాతదనంతరంబున దేవేంద్రునికి వివాహం చేసే నిమిత్యమై బ్రహ్మదేవుఁడు మొదలైన బ్రహ్మఋషుల (ఋషుల) సహితముగా శుభలగ్నమందు మంగళాష్టకం చదివే మార్గం పరాకు. "కావేరీ యమునా నదీ చ సరయూ.

సూత్రధార :—

అపురా యివ్విధంబున నా శచీదేవేంద్రులకు వివాహం సేయు నవ సరంబున నారదకిన్నరకింపురుషులు మంగళములు పాడే మార్గం పరాకు.

గౌరనీరవిహారినికి సారె కృపారసహారికిని
మారినప్రియ మము ధీరుల బ్రోచుచు కోరిక
లొసంగెడు గుణనిధికి శోభనం
దేవునికి మహాదేవునికి భవాదిభసుతభావునికి
శ్రీవైభవముల పావనుడై తగు నవసేవకనిధి
యగు శివునికిని శోభనమే.
భోసలశహభూవిభునికి భాసిలు ప్రేమలు పాలించు
వాసిగ శోభనవైభవసంతతి ధీసంపత లిడు దేవునకు శోభనమే.

Colophon :

ఇతి శ్రీమతు భోసలకులశాహమహారాజవిరచితం శచీపురంద్రకల్యాణ మహానాటకం సకలరసికవిద్వజ్జనప్రశంసే సకలశ్రేయసే, శ్రీత్యాగేశ సాంబశివపరిపూర్ణసచ్చిదానందార్పణమస్తు.

Subject :

శచీపురందరనాటకము. శాహమహారాజప్రణీతము. ఇందు శచీ దేవేంద్రుల కల్యాణము వర్ణితము.

Remarks :

సమగ్రము. వ్రాత మంచిదే. తప్పులు గలవు. శైథిల్యగ్రంథపాఠ ములు గానరావు. D. 625 నెంబరుగల గ్రంథమునందును నీగ్రంథము నందును ప్రతిపాద్యము సమానమే. ఇందు సుభద్రాకల్యాణ మను మరాఠీనాటకము కూడ గలదు.

838. శ్రీకృష్ణలీలావిలాసనాటకము

ŚRĪKṚSHṆALĪLĀVILĀSANĀTAKAMU

M. 595. Substance - palm-leaf. Leaves 13. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas-300. Author - Śāhamahā Rāja. 1684-1711. Complete. Not printed

Beginning :

శుభమస్తు. కృష్ణలీలావిలాసం.

జన్మాష్టమి

జయ దేవకీపుత్ర జయ దివ్యనుతిపాత్ర
జయ కృష్ణ సుచరిత్ర జయ జగన్మిత్ర
జయ శుభావహగాత్ర జయ జగత్కృతిసూత్ర
జయ భానుశశినేత్ర జయ జితామిత్ర, జయజయా.
వేణునాదవిలోల విబుధసన్నుతలీల
చాణూరమదజాలశాసనాభీలా
బాణభంజనశీల పావనగుణావాల
వీణామునివిశాల వినయానుకూల, జయజయా.

* * * *

అవురా యీ విధంబున అభీష్టదేవతావందనంబు గావించి సభానాయకాదుల నభివర్ణించి యాతదనంతరంబున శ్రీశాహమహారాజప్రణీతంబైన కృష్ణలీలావిలాసంబు కథాక్రమంబుగాను వినుపించేం విన నౌధరింపవయ్యా.

కథాసంగ్రహం

ద్వి. శ్రీదేవకీగర్భచిన్నెలు దనర
మోదంబుతోడుత మును వచ్చుటయును
అరయంగ శ్రీకృష్ణుం డవతరించుటయు
గరిమెను కృష్ణుని గైకొని మేటి

బాలింతరాలు యింపార వచ్చుటయు
బాలకృష్ణుఁడు గొల్లభామలయిండ్ల
లీలల శాయ నాలించి దేవకియు
లాలించు కృష్ణుని రమ్మని సత్య
భామకు నతనికి బాగుగా పెండ్లి
శ్రీమించ గావించె చెలువైన కథల
లలితమగా కృష్ణలీలావిలాసంబు
వెలయ శాహేంద్రుండు వేడ్కతో నిపుడు
విరచించె కవులెల్ల వినుతిసేయఁగను
ధరణిలో నాచంద్రతారార్కముగను.

End

అవురా యీవిధంబున యీపురోహితుఁడు సత్రాజిత్తుతో వార్త లాడుకొని అతని కొమార్తెను సత్యభామను తోడితెచ్చే మార్గం పరాకు.

ద. ఒయ్యారమున వెడలె తియ్యవిల్తుశరము లాన
తొయ్యలు లందరు గొల్వ నెయ్యమున సత్యభామ.

సూత్రధారుని వచనం :

అవురా యీవిధంబున యీకన్య వచ్చిన యీతదనంతరంబున సుము హూర్తమందు కృష్ణునికి సత్యభామకు వివాహంబు సేయు సమయం బున నారదకిన్నెరకింపురుషులు మంగళంబు పాడె మార్గం పరాకు.

మందరధరునికి మాధవునికి
నందకొమారునికి నరహరికి
పొందుగా సత్యభామను పెండ్లాడిన గో
విందునికి యశోదనందునికి. శోభానే శోభనమే.

Colophon :

శ్రీకృష్ణార్పణమస్తు.

Subject :

శ్రీకృష్ణలీలావిలాసనాటకము (శాహమహారాజకృతి.)

Remarks :

సమగ్రము. వ్రాంత యందమైనది. తప్పులు గలవు. శైథిల్యగ్రంథ పాతములు లేవు. Colophon కు తరువాత క్రింది విధముగా వ్రాయ బడియున్నది. "యీకృష్ణలీలావిలాసం గురువయ్య వ్రాసింది. శ్రీరామ చంద్రదస్సహాయం."

---

839. శ్రీకృష్ణలీలావిలాసనాటకము

ŚRĪKṚSHṆALĪLĀVILĀSANĀTAKAMU

M. 594. Substance - palm-leaf. Leaves - 15. Lines 4 to a page. Script - Telugu. No. of Granthas - 225. Author - Śāhamahā Rāja. 1684-1711. Complete. Not printed.

Beginning :
End :
Subjcct :
} Same as M. 595. (D. 838.)

Colophon : శ్రీరామ

Remarks :

సమగ్రము. వ్రాంత మంచిదే. శైథిల్యగ్రంథపాతములు గానరావు. M. 595. శ్రీకృష్ణలీలావిలాసమును నీ గ్రంథమును నేకకర్తృకములై సమానప్రతిపాద్యము లైనప్పటికి నిందు (M. 594) అధికముగ పాఠ భేదములును పాఠలోపములును గన్పట్టుచున్నవి. పై గ్రంథమును చూచి సంగ్రహముగా వ్రాసుకొనిన గ్రంథమిదగును కాబోలు ! Colopohon కు తరువాత క్రిందవిధముగా వ్రాయబడియున్నది. " శ్రీహరిశ్చంద్ర మహారాజువారి శ్రీనగరి పుస్తకం సుబ్బయ్యభాగో తులు చేతివ్రాలు."

---

840. శ్రీకృష్ణలీలావిలాసనాటకము

ŚRĪKRSHNALĪLĀVILĀSANĀTAKAMU

M 593 a Substance - palm-leaf Leaves 16 Lines 4 to a page Script - Telugu No of Granthas 296 Author Śāhamahā Rāja 1684-1711 Incomplete Not printed

Beginning Same as M No 595. (D 838)

End

ఈ విధంబున కృష్ణ దేవుంణి లాలించి పలికేమార్గం.

ద. చిన్నికృష్ణా యింతా దుడుకూ చెల్లూ నటరా
గోపకన్నికలను బొట్టి యింతగాసిసేయ మేరగాదు
అన్నా పారిగిండ్లా కేఁగి వెన్నా తిన నేలా నీకు
వెన్నపాలు లేదటరా చి ....

Colophon Nil

Subject: Same as M. No. 595. (D 838.)

Remarks.

అసమగ్రము. వ్రాఁత యంతమంచిది కాదు. తప్పు లున్నవి. కడపటి వైదాకులు కొద్దిగ శిథిలములు. M. 595. శ్రీకృష్ణలీలావిలాసమును నిదియు సమానములే యైనను పాఠభేదములును పాఠలోపములును నధికములుగ నున్నవి.

841. శ్రీకృష్ణలీలావిలాసనాటకము

ŚRĪKṚSHṆALĪLĀVILĀSANĀTAKAMU

M. 593 b. Substance - palm-leaf. Leaves 29. Lines 3 to a page. Script - Telugu. No. of Granthas 295. Author-Śāhamahā Rāja, 1684-1711. Complete. Not printed.

Beginning }
End } Same as No. M. 595. (D. 838)

Colophon :

29 A. శ్రీరామా నీవే గతి. 29 B. త్యాగేశ్వరసహాయం.

త్రిపురసుందరిసహాయం.

Remarks :

సమగ్రము. వ్రాంత యొక్కతీరుగా లేదు. గ్రంథపాతము లేదు. గ్రంథము యొక్క పారశ్వము ఆఖుదష్టము. M. 595. (D. 838) సంఖ్యగల ప్రతియు నిదియు నొకేవిధముగ గన్పట్టుచున్నవి. పాఠలోపములు లేవు. పాఠభేదములు కూడ లేవనవచ్చును.

---

842. శ్రీకృష్ణలీలావిలాసనాటకము

ŚRĪKṚSHṆALĪLĀVILĀSANĀTAKAMU

M. 592. Substance - palm-leaf. Leaves 31. Lines 5 to a page. Script - Telugu. No. of Granthas 550. Author-Śāhamahā Rajā, 1684-1711. Complete. Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు. కృష్ణలీలావిలాసం.

తోడెం - నాటరాగం - ఝంపతాళం :

జయ దేవకీపుత్ర జయ దివ్యనుతిపాత్ర

* * *

* * జయజగత్కృతిసూత్ర

జయ భానుశశినేత్ర జయ జితామిత్ర. జయజయ.

* * * *

సూత్రధారవచనం :

అవురా యీవిధంబున శ్రీశాహమహారాజప్రణీతం బైన శ్రీకృష్ణలీలా విలాసం బనెడు నాటకంబునందు తొలుత యిష్టదేవతాప్రార్థన జేసి సభానాయకుణ్ణి అభివర్ణించి యీకృష్ణలీలావిలాస మనెడు... ... ... సంగ్రహముగా వినుపించేము విన నవధరించరయ్యా.

కథాసంగ్రహద్విపద

ద్వి. శ్రీదేవకీదేవి చిన్నెలు దనర + ధరణిలోనాచంద్ర తారార్కముగను

* * * * *

సూత్రధారవచనం :

ఈరీతి నుదారశృంగారవేషభాషాదిభూషితం బగు శ్రీశాహమహారాజ ప్రణీతం బైన శ్రీకృష్ణలీలావిలాసం బనెడు నాటకంబునందు తొలుత విఘ్నేశ్వరప్రార్థన శాయంగా విఘ్నేశ్వరుండు వచ్చేమార్గం బెవిధాన నంటేను.

ద్వి. పాశాంకుశంబులు పరంగ హస్తముల
భాసురకనకప్రభలు వెలసిల్ల
పొనంగ లంబోదరంబున నాగవితతి
అసమానకాంతితో నాడుచుండంగ
వలనొప్ప మూషకవాహనం బెక్కి
వెలయు విఘ్నేశుండు వేడ్కతో వెడలె.

వ. ఈవిధంబున విఘ్నేశ్వరుండు వచ్చేమార్గం పరాకు.

దరువు - మాతృక - రాగం - పాడి - ఆదితాళం :

ముదమున కుండలముల రుచు లమరగ
యిదె వెడలెను విఘ్నేశ్వరుఁ డిపుడు. 1.
కర్ణతాళములు కదలఁగ నల్లన
స్వర్ణనిభుఁడు గణపతి తగ వచ్చె. 2.

మూషకవాహనమున నొప్పుచు శుభ
వేషుఁడు వెడలెను విఘ్నేశ్వరుఁడు. తె.
మోదముతో గణముఖ్యులు గొల్వఁగ
మోదకహస్తుఁడు ముదమున వెడలె.

సూత్రధారవచనం :

యెవరోయి! భాగవతులు విఘ్నేశ్వరుండు వచ్చి చాల సేపాయనే పూజ శేశేటందుకు అర్చకుణ్ణి పిలిపించరోయి.

ప్రత్యుత్తరం :

మహాభాగ్య మాయను ఆలాగునే పిలిపింస్తున్నాము. వోహో యెవఱ్ఱా పూజారివాఁడు! విఘ్నేశ్వరుండు వచ్చి చాలా తడవాయెనే యింత శేపు పూజశాయక యెక్కడికి పోతివిర కుక్కముండాకొడక.

End :

పురోహితవచనం :

ఇదిగో నమ్మ సత్యభామ వచ్చి వున్నది. లగ్నం సమీపించి వున్నది. శీఘ్రుంగాను పెండ్లి శే ... ...

(యశోదాదే)వివచనం :

మహాసంతోష మాయను. ఆరీతునసే శీఘ్రుంగాను మంగళాష్టకాలు దొరుక్కొండ.

యశోదవచనం :

వినర కృష్ణ పెండ్లికూతురు.......................

(కృ)ష్ణవచనం :

నమ్మతమే నరి శీఘ్రుంగాను పెండ్లి సేయించుమ.

పురోహితవచనం :

రారోయి కృష్ణ వివాహవేదికకు.

సూత్రధారవచనం :

...............కృష్ణదేవునికిన్ని సత్యభామకున్ను వివాహము సేసే మార్గం పరాకు. మంగళాష్టకాలు.

కావేరీ యమునా నదీ చ సరయూ గోదావరీ నర్మదా
సిం ... ... తామ్రపర్ణీ శుభా
గంగాద్యో హరితస్వబిల్వపనసాశ్వత్థమందారక
కస్తూరీఘనసారకుంకుమరసాః కుర్వం ... ...

(సూ)త్రధారవచనం :

అవురా యీవిధంబున కృష్ణదేవుని వివాహమహోత్సవమందు నారద కిన్నరకింపురుషులు మంగళములు పాడేమార్గం పరాకు.

... ...
(నందకు)మారునికి నరహరికి
పొందుగ సత్యను పొసఁగ పెండ్లాడు గో
విందునికి యశోదనందనునికి, శోభానే.

Colophon : Nil.

Subject :

శ్రీకృష్ణలీలావిలాసనాటకము. శాహామహారాజకృతి. M. 595. (D. 838) శ్రీకృష్ణలీలావిలాసనాటకముననునిందును కథావస్తువు ప్రతిపాద్యము నొక్కటే, కాని యిందు అధికపాఠము లెక్కువ. నాటకశైలియో చాల మారియున్నది. అందందు గ్రామ్యసంభాషణములు కూడ నున్నవి.

Remarks :

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. మొదటి యాకును, కడపటి యాకును భగ్నావశిష్టములు.

843. శ్రీకృష్ణవిలాసనాటకము

ŚRĪKṚSHṆAVILĀSANĀTAKAMU

M. 596. Substance - palm-leaf. Leaves 9. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas 225. Author-Vijayarāghavanāyaka (1633-73.) Complete. Printed.

Beginning :

కృష్ణవిలాసం. నాటకము.

శుభమస్తు.

కైవారము :

శ్రీరాజగోపాల చెంగమలాంబికావిలోల హరిద్రసరిద్రమణీయమణివిశం కటతటీనికటపటీరవిటపికుటీరవిహార క్షీరసాగరపారాభిరామనిరుపమ రామసరామసంచారాలంకార వోచెండలంకార పరాకు స్వామీ పరాకు.

వ. అని వెండియు నే ష్షుని గొనియాడుచున్నాడు.

ద్వి. శ్రీరాజగోపాల శిశుపాలఫాల
సీరధరశ్యామ నిరుపమధామ
పురుహూతసుతవంద్య భువనాభినంద్య
కరలసన్మణివేత్ర కమనీయగాత్ర
నందమందిరబాల నమదరిజాల
ఇందిరారతిలోల యేకాంతలీల
వెన్నుఁడ పాండవవేదిసదస్య
మన్నారుదాసనామకమదుపాస్య
నినుఁ గొనియాడఁగ నే నెంతవాఁడ
కనకవసీశ నీకరుణచే నేను
సరసగుణకదంబ సజ్జనాలంబ
అరుణసరోజాంబ యచలనితంబ
తలఁపున నుంచి మాతాతార్యుఁ గొలిచి

అలరు ప్రాచేతసవ్యాసుల దలఁచి
భారతీనేతనుఁ బ్రార్థనచేసి
శారదాదేవి కంజలి సంఘటించి
కనకసరోజాంబికా స్తన్యపాన
జనితసారస్వతసారత మీరి
సకలసత్కవికోటి సంతసం బంద
నొకనాట రచియింతు నొకనాటకంబు

వ. అని యిష్టదేవతాభివందనంబును విశిష్టజనాభినందనంబునుం గావించి లోకంబు మెచ్చ నచ్యుతవిజయరాఘవసార్వభౌముండు హావణించిన కృతముఖముఖోల్లాసం బగు కృష్ణవిలాసం బను నాటకంబునకు కథాసంవిధానం బెటువలెను.

End :

వ. ఇవ్విధంబున సుధర్మామధ్యసింహాసనంబున నధ్యాసీనుండై యరుణాబ్జ నాయికాభోజరాజకుమారా............*.....వతులు తన పదములు గొలువ నిండుగొలువుండి చెన్నారు చెలువమన్నారుపై తెర గంటిదొరలు విరులవానలు గురియించి రట యెటువలెను.

ద — పాడి — ఏకతాళి.

పొంగుచు గురిసేరు పువ్వులవానలు
చెంగమ్మవిభునిపై జేజేలదొరలు

వ. ఆసమయంబున నంగజగురుని చెంగట మెరుంగుఁబోణు లిద్దరు మంగళ ప్రదంబుగా నటించి రట యెటువలెను.

దరువు. మన్నారుదేవునికి మంగళం.

వ. ఇవ్విధంబున జగన్నాటకసూత్రధారు లైన యరుణాబ్జనాయికారాజ గోపాలకులు తమ పదంబుల కంకితంబుగా శృంగారరసశృంగాటకం బగు కృష్ణవిలాసనాటకంబు హావణించి మెచ్చిన యచ్యుతవిజయ

రాఘవసార్వభౌమునకు ఆయురారోగ్యంబు లఖిలసామ్రాజ్యాధిపత్యంబు సారసారస్వతసిద్ధియు సత్సంతానాభివృద్ధియు జగత్ప్రసిద్ధియు చాలించి రక్షింతురు గాత.

Colophon :

కృష్ణవిలాసనాటకం సంపూర్ణం.
శ్రీ రామచంద్రాయనమః.

Subject :

శ్రీకృష్ణవిలాసనాటకము. విజయ రాఘవనాయకవిరచితము. శ్రీకృష్ణుండు రుక్మిణీదేవితో నుల్లాసముతో నుండ విరహవేదనాదోదూయమాన మానస యగు సత్యభామ యలుక జెందుటయును, సత్యభామాసాంత్వనమును నిందు ప్రతిపాద్యములు.

Remarks :

సమగ్రము. వ్రాంత యందమైనది. తప్పులు లే వనవచ్చును. గ్రంథ పాతము గానరాదు. కడపటి నాలు గాకులు కొద్దిగ శిథిలములు. గ్రంథముపైని "కృష్ణలీలావిలాస" మని యున్నది. ఈ గ్రంథము తంజావూరు సరస్వతీమహాల్ గ్రంథాలయపు జర్నలులో ముద్రింపం బడినది. (See the Journal of the Tanjore Saraswathi Mahal Library, Vol. XI. No. 1.)ఇంతవరకు ఈ గ్రంథాలయములో లబ్ధములైన విజయరాఘవనాయకుని గ్రంథములు–

M. 357.	D. 334.	రఘునాథనాయకాభ్యుదయము. (ద్విపదకావ్యము)
M. 687.	D. 559.	రఘునాథాభ్యుదయము. (యక్షగానము)
M. 707.	D. 500.	కాళీయమర్దనము. (యక్షగానము)
M. 692.	D. 541.	ప్రహ్లాదచరిత్రము. ,,
M. 677.	D. 554.	పూతనాహరణము. ,,
M. 706.	D. 617.	విప్రనారాయణచరిత్రము
M. 596.	D. 843.	శ్రీ కృష్ణవిలాసనాటకము.

844. ఆంజనేయనవరత్నమాలిక

ĀNJNĒYANAVARATNAMĀLIKA

M. 15075 a. (Stotra No. 52). Substance - palm-leaf. Leaves 2. Lines 6 to a page. No. of Granthas 45. Author - ? Complete. Not printed.

Beginning:

శుభమస్తు. అవిఘ్నమస్తు.

ఆంజనేయనవరత్నమాలిక.

సీ. శ్రీరాము నాత్మలోఁ జేర్చుకొన్న మహాత్మ
చిత్తంబులోన వసింపవయ్యా
కడులావుమై చాల కడలి దాటిన వీర
కడలేని బహువార్ధి గడుపుమయ్యా
ధాని సేమంబు నీ ... ... వసించిన తండ్రి
పరిణామ మొసఁగి చేపట్టవయ్యా
ధట్టించి ముద్దులగట్టు దెచ్చిన దేవ
జీవనౌషధ మిచ్చి బ్రోవవయ్యా

గీ. హనుమ నీవ సమర్థుఁడవయ్యా యింత
నన్ను పేక్షించ దగునె యనాథనాథ
మదనగోపాలపదభక్తిమతవిధేయ
ఆర్తజనరక్షణోపాయ ఆంజనేయ.

సీ. పుట్టినా డితఁడు శంభుని యమోఘంబైన
శక్తిచే పార్వతీజఠరమునను
పట్టినా డితఁడు చేపట్టు కొమ్మగుపంటి
చవిచిన్ననాఁడె హస్తముల రవిని
కొట్టినా డితఁడు గగ్గోలుగా లంకలో
వెన్నాడి యక్షాదివీరవరుల
చుట్టినా డితఁ డాజి పె(ట్టని) కోటగా
వాలంబు కపిసేన వలగొనంగ

గీ. నితఁడు దైవంబె పటుతేజుఁ డితఁడె విజయుఁ
డితఁడె బలవంతుఁ డితఁడె నానోసగి తయ్యి
మదనగోపాలపదభక్తిమతవిధేయ
ఆర్తజనరక్షణోపాయ ఆంజనేయ.

End:

సీ. కవచంబువంటి యంగంబుచే మెరయు మీ౦
కవచంబు పఠియింప గలుగు శుభము
మోడ్పు గేలొసఁగు రాముని భజింపెదు నీదు
మోడ్పు గేలొసఁగిన మోది మొసఁగు
బ్రహ్మపట్టమునకు యేర్పడియున్న నిను
పరబ్రహ్మముగ నెన్న పరగు ముక్తి

ప్రాణనాయకుఁడవు జగత్ప్రాణతనయ
మదనగోపాలపదభక్తిమతవిధేయ
ఆర్తజనరక్షణోపాయ ఆంజనేయ.

Colophon: Nil.

Subject:

ఆంజనేయనవరత్నమాలిక. ఇం దాంజనేయస్తుతిపరము లగు తొమ్మిది పద్యములు గలవు. అన్నింటియందు "మదనగోపాల" ఇత్యాది ముద్రలు గలవు.

Remarks:

సమగ్రము. వ్రాఁత మంచిదే. గ్రంథపాతము లేదు. గ్రంథపార్శ్వము లందు కొద్దిగ విఱిగియున్నది.

845. శ్రీకృష్ణకర్ణామృతము

(ఆంధ్రానువాదము)

ŚRĪKṚSHṆAKARṆĀMṚTAMU (Āndhrānuvādamu)

B. 10172. Substance - palm-leaf. Leaves 18. Lines 7 to a page. Script - Telugu. No. of Granthas 600. Author—Velagapūdi Venganna. Incomplete. (Ist Āswāsa only). Printed.

Beginning:

(చింతామ)ణిర్జయతి సోమగి(రిర్గురుర్మే)
(శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపిం)ఛమౌళిః
య(త్పాదకల్పతరుపల్లవశేఖ)రేషు
లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః.

శా. శ్రీచింతామణియోగసోమగిరియున్ శ్రీకృష్ణదేవుండు తా
రాచార్యస్థితి జెంద దచ్చరణకల్పాంకూరముల్ మౌళి పై
దాఁచంగల్గినవారి జూచి తనయంతన్ దాన లీలాశుభ
శ్రీచాతుర్యముతో వరించు ... ... లక్ష్మీకన్య ప్రౌఢాకృతిన్.

అస్తి స్వస్తరుణీకరాగ్రవిగళత్కల్పప్రసూనాప్లుతం
వస్తు ప్రస్తుతవేణునాదలహరీనిర్వాణనిర్వ్యాకులం
స్రస్తస్రస్తనిరుద్ధనీవివిలసద్గోపీసహస్రావృతం
హస్తన్యస్తనతాపవర్గమఖిలోదారం కిశోరాకృతి.

శా. కోకల్ జారఁగ కేలఁ బూని గుములై గోపాంగనల్ గొల్వ నా
లీకాస్యల్ దివినుండి కల్పసుమముల్ నిండార వర్షింపఁగా
జోకన్ వేణువినోదలీలలహరిన్ జొక్కింపుచున్ సొక్కుచున్
శ్రీకైశోరము బూను దేవుని నతశ్రీముక్తిదుం గొల్చెదన్.

End :

(ఈశాన దేవచరణాభరణేన నీవి)
దామోదరస్థిరయశ స్తబకోద్గమేన
లీలాశుకేన రచితం తవ దేవదేవ
కర్ణామృతం వహతు కల్పశతాంత రేపి.

ఫలవాంఛఁ హరికీర్తి గుచ్ఛరతియుఁ ఫాలా ... ...
... ... లీలాశుకవాక్యముల్ దెనుఁగు కర్ణామృతఖ్యాతిగా
నలరం జేసితి వెల్లపూడి మణి పెద్దామాత్యు వెంగన్న నే
నలరుం దోయిటిమాడ్కి గైకొనుము ... ... గఁ.

మాలినీ :

తనుజితజలవాహా తారిత శ్వేతవాహా
జననకృతతమోహా శాంతదుర్దాంత మోహా
యనఘగుణసమూహా యార్తరక్షాసమూహా
వినతవిషయగేహా ... ... గేహా.

Colophon :

మ. ఇది కృష్ణాశ్రమయోగిపుంగవకృపావీక్షా త్తసారస్వతా
భ్యుదయశ్రీవిభవప్రభావచిదచిద్బోధదక్షమా శాంతిస
త్యదయాభావణ వెల్లపూడి మణిపెద్దామాత్య వెంగాగ్రణీ
గదితాశ్వాసము బొల్చు ప్రాథమికమై కర్ణామృత ... ...

Subject :

శ్రీ కృష్ణకర్ణామృతము. (ఆంధ్రానువాదము) లీలాశుకుని సంస్కృత కృతి శ్రీకృష్ణకర్ణామృతమున కాంధ్రానువాదము. మొదటి యాశ్వాసము మాత్రము.

Remarks :

అసమగ్రము. వ్రాంత మంచిదే. గ్రంథపాతము గానరాదు. శైథిల్య మధికము. కొన్ని పత్రములు విఱిగియున్నవి. ఆదిభాగమున కొన్ని పత్రములు జర్జరములు. గ్రంథాంతమున నితరాశ్వాసముల పద్యములు గూడ నున్నట్లున్నవి.

846. శ్రీకృష్ణకర్ణామృతము
(ఆంధ్రానువాదము)

ŚRĪKṚSHṆAKARṆĀMṚTAMU (Āndhrānuvādamu)

B. 10178 a. (Kārya No. 148). Substance-palm-leaf. Leaves 26. Lines 6 to a page. Script - Telugu. No. of Granthas 400. Author-Velagapūdi Venganna. Incomplete. (2nd Āswāsa and a portion of 3rd Āswāsa). Printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు.

అభినవనవనీతం స్నిగ్ధయాపీతదుగ్ధం
దధికణపరిదిగ్ధం ముగ్ధమంగం మురారేః
దిశతు భువనకృచ్ఛ్రచ్ఛేది తాపించ్ఛగుచ్ఛ
చ్ఛవి నవశిఖిపింఛాలాంఛితం వాంఛితం నః.

శా. తాపించచ్ఛవినై వినూత్నవనీతస్నిగ్ధమై ముగ్ధమై
యాపీతామృతదుగ్ధమై దధికణైకాదిగ్ధమై లోకకృ
చ్ఛ్రాపచ్ఛేదమునై వినీలశిఖిపింఛాలాంఛితంబైన శ్రీ
గోపాలప్రభమూర్తి వాంఛితం బొసంగుఁ మాకు నశ్రాంతముఁ.

End :

కందర్పప్రతిమల్లకాంతివిభవం కాదంబినీబాంధవం
బృందారణ్యవిలాసినీవ్యసనినం వేషేణ భూషామయం
మందస్మేరముఖాంబుజం మధురిమావ్యామృష్టబింబాధరం
వందే కందళితార్ద్రయౌవనవనం కైశోరకం శార్ఙ్గిణః.

శా. కందర్పప్రతిమల్లధాము రమమేఘశ్యాము ప్రమోదాలస
ద్బృందారణ్యవధూరతుఁ మధురిమామృష్టాధరోష్ఠాన్వితుఁ
మందస్మేరకపోలవేషకృతనానాభూషణోద్యతుం చ
...... ందం గొల్చెద బాల్యయౌవనవిలాసాలంకృతుఁ శ్రీయుతుఁ.

Colophon : 24. B.

మ. ఇది శ్రీకృష్ణాశ్రయయోగిపంకజకృపావీక్షాంతసారస్వతా
భ్యుదయ శ్రీవిభవప్రభావచిదచిద్బోధక్షమాశాంతిస
త్యదయాభూషణ వెలగపూడి మణిపెద్దయామాత్య వెంగళాగ్రణి
గదితాశ్వాసమునై ద్వితీయ మమరుఁ గర్ణామృతశ్రీకృతిన్.

Subject :

శ్రీకృష్ణకర్ణామృతము (ఆంధ్రానువాదము) రెండవ యాశ్వాసమును, మూడవ యాశ్వాసమున గొంతభాగమును నిందు గలవు.

Remarks :

అసమగ్రము. వ్రాఁత జిలుగు. తప్పు లత్యధికము. గ్రంథపాతము గానరాదు. శైథిల్యము స్వల్పము.

---

847. శ్రీకృష్ణకర్ణామృత (సంగ్రహ)ము (ఆంధ్రానువాదము)

ŚRĪKṚSHṆAKARṆĀMṚTA (SNGRAHA)MU (Āndhrānuvādamu)

B. 10178 b. (Kāvya No. 149.) Substance-palm-leaf. Leaves 61. Lines 5 to a page. Script - Telugu. No. of Granthas 600. Author-Velagapūdi Venganna. Incomplete. Printed.

Beginning :

... ...
... ...
... ... కుట్మలాలిచే
నొక్కుచు గారవించిన మనోహరతేజము జొల్పు నామదిన్.

శ్లో. మదశిఖండిశిఖండవిభూషణం
మదనమందరముగ్ధముఖాంబుజం
వ్రజవధూనయనాంచలవంచితం
విజయతాం మమ వాఙ్మయజీవితమ్.

ఉ. చక్కని ముద్దుమోము సుమసాయకు టెక్కుల ధిక్కరించఁగా
చొక్కపు నెమ్మిబోదరును సోగసరంబు కరంబునందు పెం
పెక్క వ్రజాంగనాజననిరీక్షితవంచితమైన నాదు స
మ్యక్కృతవాక్యజీవిత మజాండకటాహము నిండి యుండెడిన్.

శ్లో. నిఖిలభువనలక్ష్మీనిత్యలీలాస్పదాభ్యాం
కమలవిపినవీథీగర్వసర్వంకషాభ్యామ్
ప్రణమదభయదానప్రౌఢగాఢోద్ధతాభ్యాం
కిమపి వహతు చేతః కృష్ణపాదాంబుజాభ్యామ్.

మ. లలితాశేషదిశాధినాథనగరీలక్ష్మీవిలాసాస్పదం
బులు నీరేరుహసర్వగర్వవిభవప్రోన్మూలనశ్రీపదం
బులు వందారుమనోరథార్థఘటనాపూర్ణానుకంపాస్పదం
బులు శ్రీకృష్ణపదంబు లూని మనమా మోదంబునం జెందుమా.

End :

శ్లో. సాయంకాలే వనాంతే కుసుమితసమయే సైకతే చంద్రికాయాం
త్రైలోక్యాకర్షణాంగం సురనరగణికామోహనాపాంగమూర్తిం
సేవ్యం శృంగారభావైర్నవరసభరితైర్గోపకన్యాసహస్రై
ర్వందేహం రాసకేళీరతమతిసుభగం వశ్యగోపాలకృష్ణం.

మ. పటుశృంగారతరంగితాంగు లగు గోపాంగనల్ గొల్వ ను
త్కటబృందావనసైకతంబుల వసంతజ్యోత్స్నలన్ రోదసీ
తటవేశ్యాతతిదృగ్విలాసములచేతన్ సొక్కు రాసక్రియా
నటనాటోపవశీకృతత్రిభువనున్ సంజన్మదిన్ గొల్చెదన్.

శ్లో. యా ప్రీతిర్విదురార్పితే మురరిపో కుంత్యర్పితే యాదృశీ
యా గోవర్ధనమూర్ధ్ని యా చ పృథుకే స్తన్యే యశోదార్పితే
భారద్వాజసమర్పితే శబరికాదత్తేఽధరే యోషితాం
యా ప్రీతిర్మునిపత్నిభక్తిరచితేప్యత్రాపి తాం తాం కురు.

మ. శ్రమణీవన్యము రాధికాధరము భారద్వాజు విందున్ ముని
ప్రమదాభక్తము మాతృదత్తకుచధారల్ విప్పుము కొంగు భ
క్ష్యము గోవర్ధనపూజయున్ విదురమృష్టాన్నంబు కుంతీసప
ర్య మదిన్ గైకొనినట్లు నాకవిత కృష్ణప్రీతిఁ జేకొంగదే.

Colophon :

శ్రీవేంకటాచలపతిసహాయం. అస్మద్గురుభ్యో నమః.

ప్లవంగనామసంవత్సరం శ్రావణమాసం 5-వ తేది తాడేపల్లి వేంకట జోస్యులకొమారుడు వేంకటసుబ్బుడు వ్రాసిన కర్ణామృతాలు. శ్రీకృష్ణస్వామిసహాయం. గోపాలాయ నమః. కరకృతమపరాధం క్షంతుమర్హంతి సంతః. సుబ్రహ్మణ్యసహాయం.

20. B.

మ. ఫలవాంఛన్ హరికీర్తిగుచ్ఛరతియున్ ఫాలాక్షసంసేవయున్
గల లీలాశుకవాక్యముల్ తెనుఁగునన్ కర్ణామృతఖ్యాతిగా
నలరం జేసితి వెల్లపూఁడి మణిపెద్దామాత్యు వెంగన్న నే
న్నలరుం దోయిటమాటికిఁ గైకొనుము కృష్ణా కల్పసంస్థాయిగన్.

41. రెండోశతకం సంపూర్ణం.

Subject :

శ్రీకృష్ణకర్ణామృత (సంగ్రహ)ము. ఆంధ్రానువాదము.

Remarks :

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. శైథిల్యము స్వల్పము. గ్రంథపాతము గానరాదు. ఇందు మూఁడు శతకము లున్నవి. కాని మూఁడును పూర్తిగా లేవు. ప్రతిశతకమునందును చాల శ్లోకములు దాని యనువాదములును వదలివేయబడియున్నవి.

మొదటి శతకమున 40 శ్లోకము లనువాదముతో నున్నవి.
రెండవ శతకమున 41 ,, ,,
మూఁడవ శతకమున 39 ,, ,,
పై కారణములచే నిది శ్రీకృష్ణకర్ణామృతసంగ్రహ మనఁదగు నేమో!

848. సూర్యదండకము

SŪRYADAṆḌAKAMU

B. 9529 b. Substance - palm-leaf. Leaves - 2. Lines 5 to a page. Script-Telugu. No. of Granthas-20. Author- ? Complete. Not printed.

Beginning :

అవిఘ్నమస్తు. శుభమస్తు.

శ్రీరామ. శ్రీసూర్యనామాలు.

శ్రీసూర్యనారాయణ ధైర్యపారాయణ లోకరక్షామణీ ధైర్య చూడామణీ ఆర్తరక్షా నమో పాపనిక్షా నమో విశ్వకర్తా నమో విశ్వభర్తా నమో నమో దేవతాచక్రవర్తీ పరబ్రహ్మమూర్తీ జగద్విది (త) కీర్తీ త్రిలోకైకనాథా.

End :

నాకు నుద్దేవురుంలేదు.శ్రుకుకులం జాయగా జాయజే కావవే కామితార్థ ప్రజా అయినట్టి ముదక్షురాల స్వరూపంబు నీ దండకం వ్రాసి కీర్తించి విన్నగా మహాజనాన్నంత్రీదారిద్రమముల్ బోయ కామ్యార్థముల్ కొంగు బంగారు తంగేయజుంన్నై ఫలించుగా వో దేవదేవ నమస్తే నమస్తే నమః.

Colophon : Nil.

Subject :

సూర్యదండకము.

Remarks :

సమగ్రము. వ్రాతః మంచిదే. తప్పులు గలవు. నైఘల్యగ్రంథపాత ములు లేవు. కర్త తెలియదు.

849. సౌందర్యలహరి
(ఆంధ్రటీక)
ŚOUNDARYALAHARĪ (Āndhratika)

B. 17143 a. (Stotra section No. 46). Substance - palm-leaf. Leaves 55. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas-1250. Author - ? Complete. Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు.
శ్రీరామ. సౌందర్యలహరి.

ఆదికాలమందు మహానుభావుండైన శంకరాచార్యులు లోకానుగ్రహార్థమై సమయరూపమైన సౌందర్యలహరీస్తోత్రము చేస్తున్నారు.

శ్లో. శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
న చేదేవం దేవో న ఖలు కుశల స్పందితుమపి
అతస్త్వామారాధ్యాం హరిహరవిరించాదిభిరపి
ప్రణంతుం స్తోతుం వా కథమకృతపుణ్యః ప్రభవతి.

టీక :-పరమమంగళస్వరూపుఁడైన మహాదేవుఁడు శక్తితో కూడుకొన్నట్లాయనా ప్రపంచనిర్మాణమందు సమర్థుఁడవును. శక్తితో కూడకున్నట్లాయనా చెలించేటందుకున్ను సమర్థుండు కాడు. ఇటనగా యేమంటేను శివశక్తు(లు యిద్దరున్ను జాయాపతులు గనక జాయనైన శక్తితో కూడుకొంటేనే ప్రపంచ మనేటి సంతానమును పుట్టించేటందుకు సమర్థుం డవును. ఆ శక్తితో కూడకుండెనా శక్తుడు గాడు. ఇటని వాచ్యార్థము. ఆగమరహస్యమైతే - శివశబ్దముచేత నవయోని చక్రమధ్యమందు చత్వార్యోన్యాత్మకమైన చక్రము చెప్పబడుచున్నది. శక్తిశబ్దముచేత నవశిష్టమైన పంచయోన్యాత్మకమైన అర్ధచక్రము చెప్పబడుచున్నది. ఈ రీతుల రెండర్థాలుం గూడి నవయోన్యాత్మకమైన శ్రీచక్ర మవును. యీ చక్రంవల్లనే జగదుత్పత్తిస్థితిలయాలు

జేచుండును. అటుగనక హరిహరబ్రంహ్మాదులచాతనున్ను ఆరా ధించతగినటువంటి నిన్ను నే స్తుతింపను. పుణ్యాపాపములేనివాడను మనో వాక్కర్మాలవల్లను నమస్కరించే టందుకున్ను స్తోత్రముచేసే టందు కున్ను యెట్లు సమర్థుం డవుదును.

End

శ్లో. కదా కాలే మాతః కథయ కవితాలక్తకరసం
పిబేయం విద్యార్థీ తవచరణనిర్ణేచనజలం
ప్రకృత్యా మూకానామపి చ కవితాకారణతయా
యదాధత్తే వాణీ ముఖకమలతాంబూలరసతాం.

టీక :-హేమాతా లాక్షారసంతో కూడుకొన్న నీ యొక్క పాదప్రక్షాళస జలమును విద్యలు కోరేవాడనై యేకాలమందుం పానం చే సే ను. చెప్పుమా. యేపాదప్రక్షాళనజలమైనాను లత్తుకతో కూడినందువల్ల రక్తవర్ణమైనదై స్వభావాన మూఢులైనవారికిన్ని కవిత్వమును యిచ్చేది గనక సరస్వతీదేవిముఖమందలి తాంబూలరసత్వమును స్వీక రింపుచున్నది. ఇపనగాను సరస్వతీదేవి నీయొక్క తాంబూలస్వీకారం వల్లను కాళిదాసాదులకు యెటువలె కవిత్వం గలిగెను. అటువలెనే నీ పాదప్రక్షాళనజలం స్వీకరించినవారిక్కిన్ని సారస్వతం గలుగు ననుటా.

శ్లో. సరస్వత్యా లక్ష్మ్యా విధిహరిసపత్నో విహరతే
రతేః పాతివ్రత్యం శిథిలయతి రమ్యేణ వపుషా
చిరం జీవన్నేవ క్షపితపశుపాశవ్యతికరః
పరబ్రహ్మాభిఖ్యం రసయతి రసం త్వద్భజనవాన్.

శ్లో. ప్రదీపజ్వాలాభిర్దివసకరనీరాజనవిధిః
సుధాసూతేశ్చంద్రోపలజలలవైరర్ఘ్యరచనా
స్వకీయైరంభోభిస్సలిలనిధిసౌహిత్యకరణం
త్వదీయాభిర్వాగ్భిస్తవ జనని వాచాం స్తుతిరియం.

Colophon

శ్రీరామచంద్రార్పణం.
శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

Subject

సౌందర్యలహరీ (ఆంధ్రటీకతో) శ్రీమచ్ఛంకరభగవత్పాదులకృతి కాం
గ్రంథానువాదము. ఇందు ప్రతిశ్లోకమునకు తెనుఁగున వచనరూప మగు
టీక వ్రాయఁబడియున్నది. అందందు కొన్ని ముఖ్యము లగు శ్లోక
ములకు రహస్యార్థములును, మహారహస్యార్థములు నతిరహస్యార్థ
ములు గూడ వ్రాయఁబడియున్నవి.

Remarks

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. గ్రంథము క్రిమిదూషి
తము, జర్జరము. కొన్ని పత్రములు విఱిగియున్నవి. Colophon కు
తర్వాత యీ క్రింది విధముగా వ్రాయఁబడియున్నది. “ పింగళనామ
సంవత్సరం పెరట్టాశినెల 25-వ తేది త్రయోదశి భానువాసరంనాడు
రామచంద్రునికి వ్రాశి యిచ్చింది సౌందర్యలహరీ, గురువయ్య. యిది
గాక ప్రతిలో వున్నప్రకారం అక్షరం లోపం లేక వ్రాసినారము. పెద్ద
లైనవార్లు చదివి జూచుకొని తప్పొప్పులు లేక దిద్దేది. ”

850. ఏకోజీసాహిత్యము
(పదములు)

ĒKŌJĪSĀHITYAMU (Padamulu)

B. 11629. Substance - palm-leaf. Leaves-22. Lines 3 to a page. Script-Telugu. No. of Granthas-270. Author - Ēkōji Mahārāja. Incomplete. Not printed.

Beginning :

శ్రీరామచంద్ర.

రాగం – కాపి. తాళం – ఆది.

పాలయ మాం సతతం శ్రీగణనాథా
పాలయ మాం సతతం
మూషికవాహన మో ....
సకలవిఘ్నహర సిద్ధిబుద్ధీశ
తుళజేంద్రపూజిత యేకేంద్రసన్నుత
నిత్యోత్సవదాయక శ్రీగణనాయక.

కల్యాణదాయక కరుణాస ....
(భక్త) హృదయరంజన భవభయమోచన
నాగకుండలధర సరసగుణాకర
దేవాదిపూజిత నిత్యానంద.

రాజహంసాంబాతనయైక రాజసేవిత
స(కలశ్రే)యోదాయక సంతానదాయక
వాసవసన్నుత వాంఛితార్థదాయక
భోసలకులదేవ శ్రీగణనాథా.

End :

పంతువరాళి – ఆది.

కోరిన కోరికె లెల్ల బాగుగా నీవయ్యా
సారసాక్ష లక్ష్మీశా సామి ప్రసన్న వేంకటేశా.

ఆరోగ్యభాగ్యము లిచ్చి అఖిలసంపదల నిచ్చి
సారమైన జయము లిచ్చి జగదీశా రక్షించవయ్యా.

సకలదీర్ఘాయుష్యము లిచ్చి సకలసంతానము లిచ్చి
సకలసామ్రాజ్యము లిచ్చి సామి మము బ్రోవవయ్యా.

సరసయేకేంద్ర తుళజేంద్రులకు సకలవరము లిచ్చి
సరససంతానము లిచ్చి కరుణించి పదివేలయేండ్లు.

ఘంటారవం – ఆది.

ప. నారాయణ గోవింద మురారే నారదస్తుత గోపాల మురారే.
కేశవ మాధవ గోవింద మధుసూదన వామన నరసింహా

వాసుదేవ శ్రీధర విష్ణు హరే ప్రద్యుమ్న అనిరుద్ధ జనార్దన.

పద్మనాభ పురుషోత్తమ కృష్ణా సంకర్షణాచ్యుత దామోదర
హృషీకేశోపేంద్ర అధోక్షజ కౌస్తుభధర కమలాక్ష కంసారే.

వేదోద్ధర మందరధర భూధర నరహరి ....
రఘురామా రామ కృష్ణా యవనహర యే...తుళజేంద్రపూజిత.

Colophon : Nil.

Subject :

ఏకోజీసాహిత్యం. ఇందు కొన్ని సంస్కృత కీర్తనలు కొన్ని మరాఠీ కీర్తనలున్ను గలవు.

Remarks :

ఇందలి తెనుఁగు కీర్తనలందు వచ్చు ముద్రలు పరస్పర విరుద్ధములుగా నున్నవి. పరస్పరవిరుద్ధము లగు ముద్రలు క్రింద నివ్వఁబడియున్నవి.

ఉదా :— (1) L. L. 13 a.

" సరస దీపాంబికావరతనయ
తుళజేంద్రధరణీశపూజితుఁడు
శరభేంద్రతనయైక జనపాలవినుతుఁడు "

(2) L L. 14 a.
" తుళజేంద్రతనయుఁడై న
లలితయేకేంద్రవినుత "

కాని పలుచోట్ల " తుళజేంద్రపుత్ర యేకేంద్ర " అని వచ్చుటచేత, తుక్కోజి యను నామాంతరము గల తుళజమహారాజు (1729-35) కుమారుఁడు బావాసాహే బను మారు పేరు గల ఏకోజీయే (1735-36) యితఁడని తోఁచుచున్నది.

శరభోజీ మహారాజు (A. D. 1711-28) ఈ యేకోజియొక్క పెదతండ్రి. కొన్ని సందర్భములలో పెదతండ్రిపై గల భక్తిపారవశ్యమున నీ యేకోజి తన్ను శరభోజికు మారుఁ డని యే చాలచోట్ల పేర్కొని యున్నాఁడు.

---

851. ఏకోజీసాహిత్యము

(పదములు)

ĒKŌJĪSĀHITYAMU (Padamulu)

B. 11637. Substance - palm-leaf. Leaves 70. Lines 3 to a page. Script-Telugu. No. of Granthas 630. Author - Ēkōji. Incomplete. Not printed.

Beginning :

(ఘం)టారవం - ఆదితాళం.

నీతిపదం.

ముఖ్యభూ......హే భువనీవరి
చాలిల్యాన పుణ్యాన చాలిల్యానపాప.
కులస్త్రీచూాస సదాపతిభక్తికరణ
కులవంత సేవకాాస నిజస్వామి సేవాకరణ.

End :

శృంగారం.

సంతోస మాయరా చాల వోరి నాసామి
మంతు కెక్కిన తుళజమహిపాలచంద్ర.

విరహము జెంది నేను విరులశయ్య నుండగ
సరసుడు నామనసు తెలిసి సరసకు వచ్చినప్పుడే.

వలరాజుబారికి నే కలగుచున్నది జూచి
తలిరుబోణి వెరువవల దని దయజేసి కౌగిలించినప్పుడే.

చతురయే కేంద్రవినుత సదయతుళజరాజేంద్ర
చతురత రతికేళిని చేరి నన్ను కూడినప్పుడే.

Colophon : Nil.

Subject :

ఏకోజీసాహిత్యం. ఇందు నీతిపదములు (18+1=19) కీర్తనలు 28 శృంగారపదములు 27 గలవు. ఈ గ్రంథము కూడ "బావాసాహే" బను మారు పేరు గల (1735-36) ఏకోజికృత మనియే చెప్ప నగును.

Remarks :

సంపూర్ణము. వ్రాలు గుండ్రన. గ్రంథపాతము గానరాదు. అందందు పత్రములు విఱిగియున్నవి. తన్మూలముగ కొంత గ్రంథ భాగము కూడ నష్టము. ఇందలి నీతిపదములకును, కీర్తనలకును, శృంగారపదములకును ప్రత్యేకముగా అనుక్రమణిక తత్తద్గ్రంథప్రారంభమున గలదు. ఇందు కొన్ని మరాఠీపదములు కూడ గలవు. గ్రంథాదిని ఈ క్రిందిరీతిగ వ్రాయబడియున్నది. "నగరిపుస్తకం పట్టు కోటలో వ్రాసిన కొత్తపదాలు నీతి 18, కీర్తన 28, శృంగారం 27, అంతు వివరం-86"

Contents :

54 A to 73 B నీతిపదములు
75 A to 94 A కీర్తనములు
21 ఆకులు —— శృంగారపదములు

శృంగారపదములు వ్రాయబడియుండు, ఆకులకు క్రమసంఖ్య యివ్వబడియుండలే.

852. త్యాగేశపదములు

TYĀGĒŚAPADAMULU

Marathi Amānath Bundle (Number less) Vahi No. 602. Substance—paper. No. of sheets-163. Lines 9 to a page. Script. Dēvanāgari. No. of Granthas - 1080. Author - Śāhamahārāja-(1684-1711) Complete. Not printed.

Beginning :

శ్రీపూర్ణానందగురువే నమః.

తెలంగీపదేం భక్తిపర.

రాగం – పూర్వి – తాళం – ఆది.

చాల ధన్యులైతిమి
దయనిధి త్యాగేశ దేవిపాదములు
దర్శనము చేసి కన్నుల చాల.

హరినేత్రార్చితపాదయుగ మిది
అహికింకిణిభూషిత మిది
హరిహయసేవిత మఖిలామరనుత
ఆనందముగ పాదములు జూచి, చాలా.

వేద అగోచరపాదయుగ మిది
వివిధతపఃఫలసమృద్ధి యిది
మోదసుఖ మొసఁగే ముద్దుపాద మిది
మొక్కి జన్మసఫలులమైు.

కాలగర్వహరపాదయుగ మిది
కామితఫలమిచ్చే దిది
బాలేందుశేఖర భోసలశాహభూ
పాలదైవ త్యాగేశరుద్రపాదము జూచి, చా

రామవసంతభైరవి - ఆదితాళం.

వీథిలో వచ్చీనీ వసంతత్యాగుఁడు
వీథిలో వచ్చెను వేడుకజూతాము రాగే
మోదముమీరను ముద్దుతేరుపై నెక్కి
కోరినజనులకు కోర్కెలీడేర్చుచు
వారిజాసనవినుతవైభవత్యాగేశుఁడు.

రత్నసింహాసనముపై రంగుగా నెక్కి నేడు
యత్నములేకనె యెంతో ఆనందముగా నాడుచు.

సకలదేవతలు సన్నుతిశాయగా
అకళంకజనములకు అభయము లిచ్చుచు
అకళంకనిజరూపుఁ డంబాస్కంధసహితుఁడు
మకరాంకబిరుదశాహామహీరాజకులదైవము.

End :

రాగం - ఘంటారవం - ఝంపతాళం.

జయమంగళం శుభమంగళం
అమ్మకును బంగారుబొమ్మకును, మరువంపు
రెమ్మకును మాపాలిసొమ్మునకును
ఇమ్మహిని కోరిన వరమ్ములను దయతోన
కొమ్మని యొసఁగు ముద్దుగుమ్మ కిపుడు, జయమంగళం.

బాలకును బాలేందుఫాలకును భక్తజన
పాలకును మంజుళసుశీలకును
లోలకును లలితగుణజాలకును విచిత్ర
లీలకును ఘనతులితనీలకచకు.

విమలకును కరధృతకమలకును సతతము
అమలకరుణానిధికి కమలాంబకు
కమలాక్షవినుతునికి కమలజార్చితునికి
కమలాపురీశత్యాగేశునికిని.

రాగం - నాటతోడ్యం - ఝంపతాళం.

జయ నతామరరాజ జయ నతామరభూజ
జయ విజితరతిరాజ జయ మహారాజ.

జయ బ్రహ్మాకృతపూజ జయ భూషితుడురాజ
జయ మిత్రరాజరాజ జయ త్యాగరాజ, జయ జయ.
వరభుజగకేయూర వనరాశిగంభీర
సరసనద్గుణహార సంతతోదారా
శరణాగతాధార శత్రుజనసంహార
గిరిజామనోహార గిరివరవిహారా, జయ జయ.
వరద శేఖరసోమ వందారుసుర భీమ
గిరిశ పురహార వ్యోమకేశ జితకామ
నరశాహన్నృపకామ సరసపూర్ణసకామ
తరణిసన్నిభధామ త్యాగేశనామా, జయ జయ.

Colophon : Nill

Subject :

త్యాగేశపదములు. ఇందు పలువిధము లగు పదములు త్యాగేశుని పేర వ్రాయఁబడియున్నవి. అవి యేవన :

1. భక్తిపదములు 50
2. భావపదములు 5
3. వైరాగ్యపదములు 9
4. శృంగారపదములు 103
5. ఆరజం (హాస్య) పదములు 14
6. నీతిపదములు 24
7. మంగళములు 3

మొత్తము పదములు 208. అందందు పలుచోట్ల ముద్రలయందు శాహామహారాజుపేరు కానవచ్చుటచేత నీగ్రంథమునకు శాహామహారాజే కర్త యగు నని తోఁచెడివి.

Remarks :

సమగ్రము. వ్రాఁత యొకతీరుగా లేదు. తప్పు లున్నవి. గ్రంథపాత మున్నట్లు తోఁచదు. గ్రంథము క్రిమిదూషితమై చాల జర్జరముగ నున్నది. ఇయ్యది కాగితములలో దేవనాగరిలిపియందు వ్రాయఁబడియున్నది. B. 11643, 11644 (పదములు) 11648, (పదములు–కీర్తనములు) M. 175, B. 11630 (త్యాగేశపదములు) సంఖ్యలు గల తాళపత్రగ్రంథములలో గల పదములు కొన్ని యందందును కొన్ని వరుసగాను నిందు గానంబడుచున్నవి.

853. త్యాగేశపదములు

TYĀGĒŚAPADAMU

B. 11626 a. Substance - palm-leaf. Leaves (1-105) 105. Lines 3 to 5 to a page. Script-Telugu. No. of Granthas 1050. Author - Śāharāja (1684-1711). Incomplete. Not printed.

Beginning :

జయ నతామరరాజ జయ నతామరభూజ
జయ విజితరతిరాజ జయ మహారాజా
జయ బ్రహ్మకృతపూజ జయ భూషితుడురాజ
జయ మిత్రరాజరాజ జయ త్యాగరాజ.

వసిభుజగకేయూర వనరాశిగంభీర
సరససద్గుణహార సంతతోదారా
శరణాగతాధార శత్రుజనసంహార
గిరిజామనోహర గిరివరవిహారా.

వరద శంకరసోమ వందారుసుర భీమ
గిరిశ పురహార వ్యోమకేశ జితకామ
వరశాహనృపకామ వరసపూర్ణసకామ
శరణిసన్నిభధామ త్యాగేశనామా.

* * * *

ఆహిరి.

ఈదుడుకు యిందు మానరా! రాజగోపాల!
ఈదుడుకు యిందు మానరా
ఇంతటి కోర్కెదాన గానరా.

వాడు నీ కేక చల్లదురా వారివీరివలె జూచే వేరా
వీధిలో అడ్డగించేది మేరా వింతమాట లిక చాలించరా.
ఒంటిగ త్తెని నన్నేచే వేరా పూరెల్లా మావారు గాడటరా
కంట సైగ చేయకురా కంటే మావారు మొత్తబొయ్యేరురా.
రాజసవగ లింటు మానరా రాజైతే నీవెవరికి ముద్దురా
రాజగోపాల నన్నంటకురా త్యాగరాజునలిగె నీవు జూపేవేరా.

End :

ఇచ్చితే దైవము నీవె యిందుశేఖర
మచ్చికను వరము లీకుంటే
మాలోన వాకఁడవు నీ వింతే
తలఁచిన కోర్కె లీకుంటే తామసుఁడ నీ వింతే
కలిగిన దుష్కర్మముల తొలగించి నాదుమనవి.
నే కోరినవస్తువ లీకుంటే నీవు వుగ్రుఁడ వింతే
సోకుడు తోలి తనకు శ్రీకరమైన శుభములు.
చనవున తెవులు మాన్ప కుంటే స్థాణువు నీ వింతే
ఘనత్యాగవైద్యేశ తనమనసు చల్లార తనయుఁ.

Colophon : Nil.

Subject :

త్యాగేశపదములు. ఇందు గల పదము లన్నియు త్యాగేశునిమీఁద వ్రాయఁబడినవి. ప్రతిపదమునకును రాగ మివ్వబడియున్నది. ఈ గ్రంథమందలి మొదటి రెండు కీర్తనలందుమాత్రము శాహామహా రాజుపేరు కానవచ్చుచున్నది. గ్రంథమందు మరెచ్చటను గాన వచ్చుటలేదు. గ్రంథముపైని "శాహామహారాజువారి సాహిత్యం" అని యున్నది.

Remarks :

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. శైథిల్యగ్రంథ పాతములు గానరావు. అందందు పత్రసంఖ్య తారుమారుగా నున్నది. ఈ గ్రంథమున త్యాగేశపదములు అను మహారాష్ట్ర గ్రంథము గూడ గలదు. (11626 B.)

854. శాహరాజపదములు
ŚĀHARĀJAPADAMULU

Marathi Amānath Bundle, Vahi No. 605, a. Substance - paper. No. of sheets-99. Lines 11 to a page. Script-Dēvanāgari. No. of Granthas 940. Author - Girirāju. Complete. Not printed.

Beginning:

శ్రీ పూర్ణానందగురవే నమః

రాగం - జోగి అసావేరి - అటతాళం

చెలువుఁడు నేఁడైన రాఁడాయ నమ్మా
అలివేణి బహుదినములాయ ముచ్చట లాడి
అల వాఁడు నను చాలా మరచి యున్నాడేమో.

కోమ్మా వాడిందు రాకుండెనా తనసుద్ది
కమ్మను వ్రాసి వేగమే అంపరాదా
సమ్మతిగా తనసుద్ది సారెకు చెలులచే
నెమ్మిగా తెలుసుకో నెనరుంచి యీవేళ.

చెలియ ప్రవాసము జేసేవారు లేరా
యిలలోన నెవ్వరైన నిట్లా సేతురా
యలిమెగా తానైన నిందు రారాదా
కలిగి నన్నందైనా పిలువ నంపరాదా.

వింతగ గిరిరాజవినుతుఁడు శాహభూ
కాంతుఁడు పరాకు నెంత జేసె నమ్మా
ఇంత నిష్టురాని కేమి నేర మమ్మా
సంతతమునువలె కాంత కేళిని గూడ.

రాగం - కాంబోది. అటతాళచాపుతాళం.

పదరి నన్నంట రాకుమి చక్కని సామి
పదరి నన్నంట రాకు పడుచుదానర మొక్కేర నీకు
మ్ఖదమున నామోవి నక్కకు సదయ శాహేంద్ర
యేల యీాదుడుకు.

పైయెద జారదీయ మందుర
    బాగుగా కౌగి లిమ్మని యందురా
ఈయెడ మావారు వింటే యేమందురా
    యెవ్వరైన నను బొట్టుకట్టుకొందురా.
వేడుకతో విడె మిచ్చే వదేరా
    వీథిలో న న్నడ్డగించేది మేరా
జాడగా సర(స)ములాడక పోరా
    స్వామిగా యిపుడు నామనవి చేకోరా.
నేను కావలెనంటె నింటికి రారా
    నీవే మావారిని వేడుకోరా
పూని మావారు నన్ను ధారాబోసితే
    గిరిరాజనుత యేలుకోరా.

End :

రాగం ... ...

యత్నముతో నెన్నిచ్చ నా
రత్నాలవెల యెంచఁడాయెనే
రత్నఘనుని వేచాయునానే
శాహరాజేంద్రుఁడీరేయి ఓచెలియా.

నీలాలు తన కేల నీముంగురులనే
నీలా లిమ్మని వేడెనే
బాలరో పగడాలు తన కేలే నీమోవి
పగడా లిమ్మని వేడెనే ఓచెలియా.

కెంపులు తన కేలే ఈవేళ నీపలు
కెంపు లిమ్మని అడిగెనే
సొంపుగా ముత్యాలు మేల నీగోళ్లనే
సొగసుముత్యా లిమ్మని పలికెనే.

రతిపతినిభ శాహావరుఁడు తా కోరిన
రత్నముల నిమ్మ
రతికేళిని తాన ధరించినపుడే
రమ్యమై యుండు నని కూడెనే.

Colophon : Nil.

Subject :

శాహరాజపదములు. ఇందు గిరిరాజకవిచే రచియింపఁబడిన (శాహ మహారాజుపై) 132 పదము లున్నవి. అన్నియు శృంగారరస ప్రధానములు.

Remarks :

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పు లధికము. గ్రంథము కీటదూషితము. గ్రంథపాతము కానరాదు. గిరిరాజకవి (1634-1711) శాహ మహారాజాస్థానమున నుండిన విద్వత్కవి. ఈ గ్రంథరచనాకాలము గూడ నదియేయై యుండ నొప్పు.

---

855. శాహరాజపదములు

ŚĀHARĀJAPADAMULU

Marathi Amānath Bundle, Vahi No. 605, b. Substance paper. No. of sheets-(101-117) 17. Lines 8 to a page. Script - Devanāgari. No. of Granthas-100. Author - Sōmakavi. Complete. Not printed.

Beginning :

శ్రీ గురుభ్యో నమః
రాగం - ? తాళం - ?

చెలియలారా మీరు బుద్ధిగా
చాల తెలుపగాను లేరు
వెలయ శాహరాజవిభుఁడు కృష్ణుడు లీలా
బలవంతముగా స్త్రీల వెలయ నేర్చుకొన్నారు.
మంచివానివలను వచ్చి వేగ నా
మంచముపై నెక్కను
అంచగమన మనమాలి మొగమాటలు
పంచశర కేళి నటించ లెమ్మనేని.

పొంగుచు కేకవేసి నాదు పైట
కొంగు జార జేసి
బంగారు నాగుబ్బలపై పగవారు సంధిరీతి
అంగడిబెట్టసాగె నమ్మ, యీవేళ.
వెలయు సోమసుకవి యంచ మించె నా
చెలువుఁడు శాహాభూపతి
కులయాల నే నని కుయ్యగా వేవేగ
బలిమి నోరు మూసి బాగుగా కూడేని.

రాగం ... ...

ఏలుకోరా మొక్కేను చక్కని సామి
చాల వలచినారా చక్కని శాహాధీర.
ఇన్నాళ్ళవలె గాదురా నావిరహాము
రెంతని యిముడుకొందురా
కన్నులవిలుకాఁడు గాసిజేసేని నేఁడు
మున్ననుగా దయతోను మోవియాని, కౌగిలిట.
కలువలచెలికాని కాక హెచ్చెను
ఘనుఁడ నే తాళలేను
కులుకుగుబ్బలపైని కొన్నెల లుంచిన
నలముకో ఆదరించి యీవేళ.
చేకొని నామనవి రతులుగూడిన
చెలిమి నేఁడు మరతురా
ఏకరాజకుమారా యిపుడు శాహాధీరా
నీకు నే దక్కినారా నిజము కర్ణావతారా.

End:

రాగం ... ... ?

సరససద్గుణసాంద్ర శాహామహారాజేంద్రా.
వినయసంతాన విజయధురీణ
మనవి నింతైన విన వేమని తెలుపుదాన
ఘనమోహాముస తాళగలదాన గాను
నెనరున జేరి మన్నించు వేడుకను.

మదనావతారా నామమతలు దీర
ముదము దైవార నీదు కెమ్మోవి విందర
పదర యింటికి దాని వదరుల కేమి
నిదుర కంటికి రాదుర నాసామి.
విరుల శయ్యను నన్నే వేళ
సరసరతులను ధర వేడ్కతోను
సోమకవివరనుత నన్ను
విరులసరుల నరిగురుల
తురిమి యెంతో హాయిగా
శాహభూవర యేతౌర.

Colophon : Nil

Subject :

శాహరాజపదములు. ఇందు సోమకవిచే రచింపఁబడిన (శాహమహా రాజుపై) 17 పదములు గలవు. అన్నియు శృంగారరసప్రధానములు.

Remarks :

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. గ్రంథము జర్జరము. గ్రంథపాతము గానరాదు.

---

856. శాహరాజపదములు
ŚĀHARĀJAPADAMULU

Mārathi Amānath Bundle - Vahi No. 605 c. Substance - paper. No. of sheets 16 (118-133) Lines 10 to a page. Script - Dēvanāgari. No. of Granthas 100. Author—Girirāju. Complete. Not printed.

Beginning :

శ్రీశంకరసహాయ. తెలంగీరాగాచీపదేం.

రాగం గౌరీ - అటతాళం.

శాహమహారాజే కాము పండుగా తనకు మంచి దాయె
బహుదినములనుండి నినుగోరిన నానోము ఫలము సఫల మాయె నేడు.

కను లుండీ కనురెప్ప తీయునా మొగడాని
నిను కనుగొన వేచి యుంటి
కినిసి వాని రెండు కన్నులాగులాలు చెలీ నా
చను లంటితివి నీవు కాగా.

అత్తగారు మిక్కిలి మితివంటిదీ యని
అయులు నీతో మాటాడ అళికి యుంటి
అత్త కన్నుల వసంతము చల్లి నీవు నా
అధర మానితివి గాగా.

గిరిరాజనుత శాహధరణీశా మేలైన
మెరగు గంధవడి నామేన పూసి
గురుతుగా మాయింటివారిని గదిమి నన్ను
కూడి సోకిచితివి గాగా.

End :

రాగం - పున్నాగవరాళి - అటతాళం.

ప. అత్తవారింటికి పోయివత్తు నా సామి
చిత్తమునా దయవుంచు శ్రీశాహరాజచంద్రా.
జోడు నిన్ను బాయక యీాడ నుండెద నంటే
కూడదు అత్తిం ... ... నేను
యేడ నుండినగాని యెమ్మెకాడ నే నీదాన
వేడుకమీర కర్పూర విడె మిమ్ము మొక్కెను.
పాపజాతిగా యెంత పలుమారు తన కెచట
దాపురపై వచ్చెనో దానరాధేయ
రాపు చేయకూడదు రాను పో ననరాదు
మాపటికి నెట్లానైన మరలివచ్చెద సామీ
కన్నె పాయమునందు కన్నులవిలతుని కేళి
నన్నుగూడినా ప్రాణనాథా వినరా
ఎన్నరాని నిందలైన నిన్ను నే మానజాలరా
వన్నెమీర గిరిరాజసన్నుతశాహరాజేంద్రా.

Colophon : Nil.

Subject :

శాహరాజపదములు. ఇందు శాహమహారాజుపై గిరిరాజకవిచే రచియింపఁబడిన 28 శృంగారపదములు గలవు.

.emarks :

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు గలవు. గ్రంథపాతములులేవు. గ్రంథము జర్జరము.

857. శ్రీరామకీర్తనలు

ŚRĪRĀMAKĪRTANALU

B. 11614 b. Substance - palm-leaf. Leaves - 42. Lines 5 to a page. Script - Telugu. No. of Granthas-300. Author - Rāmadāsu ? Incomplete. Not printed.

Beginning:

శుభమస్తు. శ్రీరస్తు.

రాగం - తోడి.

రామా నీదయ రాదుగా పతితపావన
నామాము నీబిరుదుగా
సామజవరద ని న్నేమని దూరుదు
యేమాదృష్టమో గాని యెంత వేడిన రావు. రామా.

నీకె మరులు కొంటిగా యితరులకు నే
లోకువ గాక యుంటిగా
ఆఁకొన్న వాఁడ నని అనవాల కంటి గాని
నీకే దయలేకుంటే నే నేమిసేయువాఁడ. రామా.

ఈపూల దుగజాలగా మీశ్రీపాదములు
నీవె నైయి వేలుగా
భావజజనక నాభావములో నిలిచి
యేవిధము ననైన నన్నేలుకో నీకె మ్రొక్కె.

ప్రేమ నిబ్బర మాయగా భద్రాచల
ధామా యిదేమో మాయగా
భూమిజనాయక నాస్వామివి నీ వనుచు
కామించి సేవించిన రామాదాసునిమీద. రామ నీదయ రాదుగా.

End

క. స్వరవర్గాఖండప్రా
ద్యురుబిందుప్లుతము లన ప్రయుక్తాక్షరముల్
పరువడి నెక్కుడి పోలికె
సరస లనన్ వల్గుఁ బదియు చను నిద్ధాత్రిన్.

ఉ. నవ్యశుభప్రదాయి భగణంబు జకార మురుప్రదం బగున్
ద్రవ్యము సేయు నా లయకరంబు సకారము మా శుభం బగున్
ద్రవ్యసువర్ణకారి వెతఁ దెచ్చును రేఫ విభూతి నిచ్చు తా
కావ్యములందు నాది నిడ కర్తకు భర్తకు సంబుజోదరా.

Colophon. Nil

Subject

ఛందము. ఇందు గురులఘువివేచనము ,గణవివేచనము మొదలగునవి, ఆటవెలఁది, తేటగీతి, సీసము, కందము, ఉత్పలమాల, చంపకమాల, శార్దూలవిక్రీడితం, మత్తేభవిక్రీడితం మొదలగు వృత్తలక్షణములు, వర్ణబీజములు, యతివివేచనము మొదలగునవి ప్రతిపాదితములు.

Remarks:

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు లేకపోలేదు. శైథిల్యము స్వల్పము. గ్రంథపాతము గానరాదు. గ్రంథ తత్కర్తృనామములు గానరావు.

---

859. నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhratīkatō)

M. 145 a. (M. 15421). Substance - palm-leaf. Leaves-26. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas-350. Author - ? Complete. (Ist Kānda only) Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు. శ్రీరామా.
శ్రీమతే రామానుజాయ నమః.

యస్య జ్ఞానదయాసింధోరగాధస్యానఘా గుణాః ।
సేవ్యతామక్షయో ధీరాస్స శ్రియై చామృతాయ చ ॥

పదచ్ఛేదం. యస్య + అమృతాయ చ.

అన్వయం. హే ధీరాః, జ్ఞానదయాసింధోః, అగాధస్య, యస్య గుణాః, అనఘాః, అక్షయః, సః, శ్రియై చ అమృతాయ చ సేవ్యతాం.

అర్థము. హే ధీరాః=ఓయి విద్వాంసుల్లారా, జ్ఞానదయాసింధోః, జ్ఞాన = జ్ఞానానకున్ను, దయా = దయకున్ను, సింధోః = సముద్రమైనటువంటి, అగాధస్య = విషయాభిలాష లేని, యస్య = యే దేవునియొక్క, గుణాః = గుణాలు, అనఘాః=దోషరహితాలు అక్షయః=చెడనటువంటి, సః = ఆ దేవుండు, శ్రియై చ=సంపద కొరకున్ను, అమృతాయ చ =మోక్షంకొరకున్ను, సేవ్యతాం= సేవింపబడునుం గాక.

End :

పద్మం, నలినం, అరవిందం, మహోత్పలం, సహస్రపత్రం, కమలం, శతపత్రం, కుశేశయం, పంకేరుహం, తామరసం, సారసం, సరసీరుహం, బిసప్రసూనం, రాజీవం, పుష్కరం, అంభోరుహం యివి 16న్ను తామెరపేళ్లు. ఇందు కమల మనంగాను వెయ్యి రేకులు గలది. కుశేశయ మనేది నూరు రేకులు గలది. సితాంభోజం=తెల్లతామెర

పేరు, పుండరీక మనంబడును. రక్తసరోరుహం, రక్తోత్పలం, కోమ లదం యీ 3 న్ను ఎఱ్ఱదామెర పేళ్లు. నాళం, నాళం — యీ 2న్ను తామెరకాఁడ పేళ్లు. మృణాలం, బిసం యీ రెండును — తామెర తూండ్ల పేళ్లు. అబ్జాదికదంబే=తామెర మొదలైనవాటి సమూహ మందు షండశబ్దం వర్తించును. కరహాట, శిఫాః, కందః, యీ 3 న్ను తామెరదుంపపేళ్లు. కింజల్క, కేసరః యీ 2 న్ను కతువు పేళ్లు, సంవర్తికా, నవదళం, యీ 2 న్ను లేత రేకులపేళ్లు. బీజ కోశః, వరాటః యీ 2 న్ను తామెరపువ్వునుధ్యమందలి కర్ణిక పేళ్లు.

Colophon :

ఇతి వారివర్గః. స్వః = స్వర్గవర్గువున్ను, వ్యోమః = వ్యోమవర్గువున్ను, కాలః = కాలవర్గువున్ను, దిక్ = దిగ్వర్గువున్ను, ధీః = ధీవర్గువున్ను, వాక్=వాగ్వర్గున్ను, శబ్దః = శబ్దాదివర్గున్ను, నాట్య = నాట్యవర్గన్ను గూడినటువంటి పాతాళ.........................

Subject :

నామలింగానుశాసనం (అమరం) (ఆంధ్రటీకతో) ఇందు అమరసింహ విరచిత నామలింగానుశాసనమునకు ఆంధ్రటీక గలదు. ప్రతిపద మునకు వివరముగా టీక వ్రాయఁబడియున్నది. కొన్ని పదములకు టీక వ్రాయఁబడియుండలేదు.

Remarks :

సమగ్రము. ప్రాఁత గుంద్రన. శైథిల్యము స్వల్పము. గ్రంథ పాతము గానరాదు. టీకాకర్త పే రెందును గానవచ్చుటలేదు.

860. నామలింగానుశాసనము
(ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhratīkatō)

B. 10407. Substance - palm-leaf. Leaves-135. Lines 7 to a page. Script - Telugu. No. of Granthas 3600. Author - ? Incomplete. Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు.
శ్రీగణాధిపతయే నమః.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే ॥
యస్య జ్ఞానదయాసింధోరగాధస్యానఘా గుణాః ।
సేవ్యతామక్షయో ధీరాస్స శ్రియై చామృతాయ చ ॥
హే ధీరాః జ్ఞానదయాసింధోః * * *
శ్రియై చ, అమృతాయ చ, సేవ్యతాం.

హే ధీరాః = ఓ విద్వాంసులారా ! జ్ఞానదయాసింధోః, జ్ఞాన=జ్ఞానానకున్ను, దయ = దయకున్ను, సింధోః = సముద్రుండైనటువంటిన్ని, అగాధస్య=విపయాభిలాష లేని, యస్య=యే మహేశ్వరుని యొక్క, గుణాః = గుణాలు, అనఘాః = దోషరహితాలు, అక్షయః=చెడనటువంటి, సః=ఆ దేవుండు, శ్రియై చ=సంపదకొరకున్ను,అమృతాయ చ= మోక్షంకొఅకున్ను సేవ్యతాం=సేవింపఁబడుగాక.

* * * *

ఆదిత్యాః=ద్వాదశాదిత్యులు,విశ్వాః=విశ్వేదేవతలు పదుండ్రు, వసవః =వసువులు ఎనమండ్రు, తుషితాః=తుషితులు ముప్పైయార్గురు, భాస్వరాః=భాస్వరులు అరువైనలుగురు, అనిలాః=అనిలులు నలుభైతొమ్మండ్రు, మహారాజికాః = మహారాజికులు యిరువైయార్గురు, సాధ్యాః=సాధ్యులు పన్నిద్దరు, రుద్రాః=ఏకాదశరుద్రులు ష. అమీ=

యీ 9 విధాలవారున్ను, గణదేవతాః=గణదేవతలు. విద్యాధరాః= జీమూతవాహనాదులు, అప్సరసః = రంభాదులు, యక్షః = కుబేరాదులు, రక్షాంసి=విభీషణాదులు, గంధర్వాః=హాహాదులు, కిన్నరాః= అశ్వముఖాదులు, పిశాచాః = భేతాళాదులు, గుహ్యకాః = మాణిభద్రాదులు, సిద్ధాః = విశ్వావసు మొదలైనవారు, భూతాః=బాలగ్రహాదులు, అమీ=యీ పదిదోయాలవారున్ను, దేవయోనయః= దేవతలకు జనించినవారలు.

End:

పాత్రం, పాత్రః, పాత్రీ ఇటువలెనే పుటి, పాటి, పేటి, కువల, దాడిమః. అనేవి మూడు లింగాలయందు వర్తించును. ఇతి త్రిలింగశేషః, పార్వతీపరమేశ్వరౌ, జాయాపతీ, కుక్కుటమయూరౌ, అనే స్వప్రధానమైన ఇతరేతరయోగద్వంద్వసమాసమందున్ను, అర్థం పిప్పల్యాః అర్ధపప్పలీ, అర్ధకోశాతకీ, వృక్షశాఖా, అనే తత్పురుషసమాసమందున్ను కొన నుండే శబ్దంయొక్క లింగమే ప్రధానమై వుండును. ఇతి పరలింగశేషః.

బ్రాహ్మణాయ బ్రాహ్మణార్థం ధనం, సంతానాయ సంతానార్థవిధిః. ఈ అర్థశబ్దాంతాలు, వాచ్యలింగాః, విశేష్యము యేలింగమైతేను, ఆలింగమౌను. పరిశ్రాంతః అధ్యయనాయ పర్యధ్యయనః మాణవకః, పర్యధ్యయనా శిష్యసంహతిః, పర్యధ్యయనం శిష్యకులం, అనే ఇటువలెనే, అలంజీవనః, ప్రాప్తజీవికః, ఆపన్నసత్వః, అనే శబ్దాలున్ను .... గాః=వాచ్యలింగాలు ఔను. పంచపాలః అనే తద్ధితార్థద్విగుసమాసమున్ను, ఏకో ఘటః అనే సంఖ్యావాచకాలున్ను .... అనే సర్వనామశబ్దాలున్ను, క్షేత్రాః పురుషాః అనే సంఖ్యాంతాలున్ను, తదంత్యః అనేది మొదలైన ....

Colophon : 84. B.

ఇతి = ఇటని, అమరసింహకృతౌ నామలింగానుశాసనే అనే గ్రంథమందు, ద్వితీయః=రెండవదైనటువంటి అయం= యీ.........డః, సాంగ యేవ సమర్థితః = సాంగముగానే చెప్పఁబడెను. శ్రీఉమామహేశ్వరాయ నమః, మహాదేవ్యై నమః.

Subject :

నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో) అమరసింహుని కృతి "నామలింగానుశాసనము" అను నిఘంటువునకు తెలుఁగు వివరణము.

Contents :

1 - 22	ప్రథమ కాండము	
23 - 84	ద్వితీయ	,,
85 - 135	తృతీయ	,,

Remarks :

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పు లంతగా లేవు. కడపట కొంత భాగము మాత్రము నష్టము. గ్రంథపాతశైథిల్యములు గానరావు గ్రంథము ప్రాచీనము.

---

861. నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhratīkatō)

B. 10410. Substance-palm-leaf. Leaves - 224. Lines 5 to a page. Script - Telugu. No. of Granthas - 4,500. Author - ? Incomplete. Not printed.

Beginning :

అక్షయః = ఆ విష్ణువునకు నివాసమైన, సః = ఆ సముద్రుండు, శ్రియై చ = శ్రీ మహాలక్ష్మి కొఱకున్ను, అమృతాయ చ ....
......................గాక.

సమాహృత్యాన్యతంత్రాణి. అన్యతంత్రాణి = వరరుచివాగురిగోమి వామనాదులు సేసిన త్రికాండో......చి, సంక్షిప్తైః=సంక్షేపింపబడ్డవై, ప్రతిసంస్కృతైః = పర్యాయపదాలచాతనున్ను, లింగనిర్ణయముచాత నున్ను శోధించి.........................లింగానుశాసనం నామ నామలింగానుశాసన మైన శాస్త్రము, ఉచ్యతే = చెప్పంబడీని. అను శాస్యతేనేత్యనుశాసనం. నా.....................

* * * * *

కాకుస్త్రియాం వికారో యః శోకభీత్యాదిభిర్ధ్వనే, ఇక్కడను కాకు శబ్దానకు రూపభేదముచాత లింగము తెలియరాదు.............. అని విశేషవిధి చెప్పినాడు. సాహచర్యం తెలియరాని దిక్కున తెటువలె నంటేను, స్త్రియస్సుమనసః పుష్పం – ఇక్కడ పుష్పపద సాహచర్యాన సుమనః శబ్దానకు లింగం తెలియరాదు గనక స్త్రియః అని విశేషవిధి చెప్పినాఁడు. సాహచర్యలింగాపవాద తెటువలె నంటేను.

ఖనిస్త్రియామాకరస్స్యాత్.

ఇక్కడను ఆకరశబ్దసాహచర్యాన ఖనిశబ్దానకు పుల్లింగత్వం రాగాను దాన్ని అపవదించి స్త్రియాం అనే విశేషవిధి చెప్పినాఁడు. అనేక లింగవిధి తెటువలె నంటేను రేణుర్ద్వయో స్త్రటం త్రిషు ఇత్యాదులు.

End :

ద్వంద్వశబ్దము యుద్ధానకున్ను రెండు అనే లెఖ్ఖకున్ను పేరు. మిథు నానకు రహస్యానకున్ను పేరు. సత్వశబ్దము ద్రవ్యానకున్ను, ప్రాణాలకున్ను, ఉద్యోగాలకున్ను, జంతువులకున్ను పేరు. జంతువు లకుం వేరై నప్పుడు పుల్లింగనపుంసకలింగాలు. క్లీబశబ్దం నపుంసకుని కిన్ని పేరు. అప్పుడు నపుంసకలింగము. అలసునికిన్ని పేరు. అప్పుడు మూడు లింగాలయందున్ను వర్తించును. భాంతాః. విశశబ్దం వైశ్యునికిన్ని మనుష్యులకున్ను పేరు. శకారాంతము స్పశశబ్దము వేగులవానికిన్ని అభిమతానకున్ను పేరు. అభిమతము.

... ...

Colophon : 40. B.

ఇతి వారివర్గః

ఉక్తం స్వర్వ్యోమ, స్వః = స్వర్గమున్ను, వ్యోమ = ఆకాశమున్ను, దిక్ = దిక్కులున్ను, కాల = కాలమున్ను, బుద్ధి = బుద్ధిన్ని, శబ్దాది = శబ్దస్పర్శాదులున్ను, సనాట్యకం = నాట్యంతోఁగూడు కొన్న గీతాదులున్ను, పాతాళ = పాతాళమున్ను, (భోగి=) సర్పా లున్ను, నరక = నరకమున్ను, వారి = జలమున్ను, ఏషాం = స్వర్గా దులయొక్క, సంగతం = సంబంధమైన దేవతాదులున్ను, చెప్పం బడెను.

ప్రథమకాండ సమాప్తః.

మంగళమా శ్రీ శ్రీ. శ్రీంజేయును.

Subject :

నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో) అమరసింహకృతి నామ లింగానుశాసనమునకుఁ దెనుఁగు వివరణము.

Remarks :

అసమగ్రము. వ్రాఁత సుమారు. గ్రంథపాతము లేదు. శైథిల్య మధికము. గ్రంథము చాల ప్రాచీనము. చాల పత్రములు భగ్న ములు. కాండవిభాగములు కూడ దురూహ్యములు. గ్రంథముపై గల యీకునం దీ క్రిందివిధముగ వ్రాయఁబడియున్నది.

"పేళ్లమరం మూడుకాండలు తెలుగుభాషతో అర్థముతో కూడ తెనుఁగు లిపి ఆకులు 224 అపూర్తి".

862. నామలింగానుశాసనము
(ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhraṭīkatō)

B. 10411. Substance - palm-leaf. Leaves-18. Lines 7 to a page. Script - Telugu. No. of Granthas 1150. Author - ? Incomplete. Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు.

యస్య జ్ఞానదయాసింధోరగాధస్యానఘా గుణాః ।
సేవ్యతామక్షయో ధీరాస్స శ్రియై.......... ॥

.........ధీరా = భోవిద్వాంసు (లారా) ....దయాసింధోః, జ్ఞాన = జ్ఞానమందున్ను దయాదియందున్ను, సింధోః = సముద్రుండైనటువంటి, అగాధస్య = విషయాభి.....వంటి, యస్య = యే దేవునియొక్క, గుణాః = గుణాలు, అనఘాః = దోషరహితాలు, అక్షయః = చెడనటువంటి, సః = ఆదేవుండు, శ్రియై చ = సంపద కొరకున్ను, అమృతాయ చ=మోక్షముకొరకున్ను, సేవ్యతాం = సేవింపబడుగాక.

* * * *

ఆదిత్యాః = ఆదిత్యులు 12, విశ్వే=విశ్వేదేవతలు 10, వసవః=8, తుషితాః = తుషితులు 36, భాస్వరాః = 64, అనిలాః = వాయువులు 49, మహారాజికాః = 26, సాధ్యాః = 12, రుద్రాః = 11, గణదేవతాః = 9, విద్యాధరాః = పుష్పదంతులు మొదలైనవార్లు.

End :

అగాధం, అతలస్పర్శం 2 న్ను అడుగుకానరానందుకు పేళ్ళు, కైవర్తః, దాశః, ధీవరః 3 న్ను జాలరివాని పేళ్లు. ఆనాయః, జాలం 2 న్ను వలపేళ్లు. భణసూత్రం, పవిత్రం 2 న్ను గాలపు

తాటిపేళ్లు. మత్స్యదాని, కువేణి 2 న్ను మీలపుట్టినపువ.........
...... బడిశం, మత్స్యబంధనం 2 న్ను గాలముపేళ్లు. ....
ఝషః, మత్స్యః, ... వైసారిణః, అండజః, విసారః,
8 న్ని మీలపేళ్లు. గండకః, శకులార్భకః 2 న్ను మీలపిల్లల
పేళ్లు. సహస్రదంష్ట్రః, పారి .... గల మీలపేళ్లు.

Colophon : Nil.

Subject :

నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో) అమరసింహకృతి నామలిం గానుశాసనమునకు తెనుఁగుటీక. ప్రథమకాండము మాత్రము.

Remarks :

అసమగ్రము. వ్రాఁత సుమారు. గ్రంథపాతము గానరాదు. గ్రంథము శిథిలము, ప్రాచీనము.

---

863. నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhratīkatō)

B. 10412. Substance - palm-leaf. Leaves-30. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas-800. Author-? Incomplete. (Ist Kānda only) Not printed.

Beginning :

శుభమస్తు. శ్రీగణాధిపతయే నమః.

శ్రీచంద్రమౌళీశ్వరాయ నమః.

యస్య జ్ఞానదయాసింధోరగాధస్యానఘా గుణాః ।
సేవ్యతామక్షయో ధీరాస్స శ్రియై చామృతాయ చ ॥

అన్యతంత్రాణి = తక్కిన నిఘంటువులను, సమాహృత్య=సంగ్రహించి, సంపూర్ణం = సంపూర్ణంగాను, సంక్షిప్తైః = సంక్షేపింపబడ్డటువంటి, ప్రతిసంస్కృతైః = పర్యాయపదాలచేతను, నామలింగానుశాసనం = నామలింగానుశాసనము, వర్గైః = వర్గులచేతను, సంపూర్ణం=సంపూర్ణమానట్టుగాను, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. స్వః, సర్గః, నాకః, త్రిదివః, త్రిదశాలయః, సురలోకః, ద్యౌః, దివీ, త్రివిష్టపం యీ 9 న్ని స్వర్గంపేళ్లు.

* * * *

ఆదిత్యాః = ద్వాదశాదిత్యులు, విశ్వే = విశ్వేదేవతులు పదుంద్రు. వసవః = వసువులు యెనమంద్రు, తుషితాః = తుషితులు ముప్పైన్ని ఆర్గురు, భాస్వరాః=భాస్వరులు అరువైనలుగురు, అనిలాః=అనిలులు నలభైతొమ్మంద్రు, మహారాజకాః = మహారాజకులు యిరువైఆర్గురు, సాధ్యాః = సాధ్యులు పన్నిద్దరు, రుద్రాః = ఏకాదశరుద్రులు, అమీ = యీ 9 విధాలవారున్ను, గణదేవతాః = గణదేవతలు, విద్యాధరాః = జీమూతవాహనాదులు.

End :

నళిన్యాం = తామరతీగెయందు, బిసినీ, పద్మినీ యివి మొదలైన శబ్దాలు వర్తించును. పద్మం, నళినం, అరవిందం, మహోత్పలం, సహస్రపత్రం, కమలం, శతపత్రం, కుశేశయం, పంకేరుహం, తామరసం, సారసం, సరసీరుహం, బిసప్రసూనం, రాజీవం, పుష్కరం, అంభోరుహం, యీ 16 న్ను తామరపేళ్ళు. ఇందు కమల మనంగాను వేయిరేకులు గలది. కుశేశయం = నూరురేకులతామర. సితాంభోజం — తెల్లతామరపేరు, పుండరీక మనంబడును. రక్తసరోరుహం, రక్తోత్పలం, కోకనదం యీ 4 న్ను యెఱ్ఱదామర పేళ్ళు. నాళః, నాళం, యీ 2 న్ను తామరకాడ పేళ్లు. మృణాళం, బిసం

యీ 2 న్ను తామరతూండ్ల పేళ్లు. అబ్జాదికం = తామర మొద లైనవాటి సమూహమందు షండశబ్దం వర్తించును. కరహాటకః, శిఫాః, కందః యీ 3 న్ను తామరదుంప పేళ్లు. కింజల్కః, కేసరః, యీ 2 న్ను అకరువుల పేళ్లు. సంవర్తికా, నవదళం, యీ 2 న్ను లేఁత రేకుల పేళ్లు. బీజకోశః, వరాటకః, యివి 2 న్ను తామర ముద్ది పేళ్లు.

Colophon :

ఇతి వారివర్గః

స్వః = సర్గవర్గువున్ను, వ్యోమ = వ్యోమవర్గువున్ను, దిక్ = దిగ్వర్గువున్ను, కాల = కాలవర్గువున్ను, ధీః=ధీవర్గువున్ను, వాక్=వాగ్వర్గువున్ను, శబ్దాద = శబ్దాదివర్గువున్ను, నాట్యకం = నాట్యవర్గువున్ను, పాతాళ = పాతాళవర్గువున్ను, భోగి = భోగివర్గువున్ను, నరక = నరకవర్గువున్ను, వారి = వారివర్గువున్ను, యీ వర్గులయొక్క, సంగతం= నానావిధసంబంధమున్ను, ఉక్తం= చెప్పబడును. ఇత్యమరసింహాకృతౌ నామలింగానుశాసనే = నామలింగానుశాసన మనే గ్రంథమందు, స్వరాది = స్వర్గవర్గ మొదలుగా గలిగినటువంటి, ప్రథమః కాండః, సాంగ యేవ = సాంగముగానే, సమర్థితః = సమర్థింపబడెను. శ్రీసాంబ సదాశివాయ నమః. శ్రీజగద్గురవే నమః. శ్రీఅంబికానాథాయ నమః. శ్రీపార్వతీపరమేశ్వరాభ్యాం నమః.

Subject :

నామలింగానుశాసనము. (ఆంధ్రటీకతో) అమరసింహాకృతి నామలిం గానుశాసనమున కాంధ్రటీక. ప్రథమకాండము మాత్రము.

Remarks :

అసమగ్రము. వ్రాఁత యందమైనది. గ్రంథపాతశైథిల్యములు గాన రావు. ప్రతి శుద్ధముగా నున్నది.

864. నామలింగానుశాసనము
(ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhraṭīkatō)

B. 10418. Substance - palm-leaf. Leaves - 34. Line 7 to 9 to a page. Script - Telugu. No. of Granthas - 2600. Author-? Incomplete (3rd Kānda, wants end) Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు.

విశేష్యనిఘ్నైస్సంకీర్ణైర్నానార్థైరవ్యయైరపి ।
లింగాదిసంగ్రహైర్వర్గాస్సామాన్యే వర్గసంశ్రయాః ॥

టీక. విశేష్యనిఘ్నైః=విశేష్యపదాలలోనుం గలసిన విశేషణాదులచాత నున్ను, సంకీర్ణైః=రెండుకాండలయందున్న సంకీర్ణాలై వుండే పదాలచాతనున్ను,నానార్థైః=నానావిధాలు గల అర్థపదాలచేతనున్ను, అవ్యయైః-లింగనిర్ణయము లేని పదాలచేతనున్ను, లింగాదిసంగ్రహైః= స్త్రీలింగపుల్లింగనపుంసకలింగాల సంగ్రహించిన శబ్దాలచాతనున్ను, వర్గాః = యేర్పరచిన 5 వర్గులున్ను, వర్గసంశ్రయా అపి = ఆయా వర్గులయందు అంతర్భూతాలైన కాంత ఖాంతాది వర్గువులున్ను, సామాన్యే = మూడోకాండయందు, ఉచ్యతే = చెప్పంబడుచున్నవి.

స్త్రీదారాద్యైర్యద్విశేష్యం యాదృశైః ప్రస్తుతం పదైః ।
గుణద్రవ్యక్రియాశబ్దాస్తథాస్యుస్తస్య భేదకాః ॥

టీక. యాదృశైః పదైః=యెటువంటి శబ్దాలచేతనైనాను, స్త్రీదారాద్యైః= స్త్రీ, దారా, కళత్రం, అనెడి యత్ = యేదైనానేమి, విశేష్యం = విశేష్యపదను, ప్రస్తుత=ంచెప్పబడును, తే = ఆయీ, గుణద్రవ్య క్రియాశబ్దాః - గుణ = గుణమును బలికే ప్రవీణాదిశబ్దాలున్ను, ద్రవ్య = జాతినిం బలికే దండి మొదలైన శబ్దాలున్ను, క్రియా=పచ

నాదిక్రియలున్ను పలికే పాచకాదిశబ్దాలున్ను, తస్య = ఆవిశేష్యానకు, తథా=అటువలెనే అనుకూలమై, భేదకాః స్యుః=ఆయాలింగాల గలవాను. క్షేమంకరః, అరిష్టతాతిః, శివతాతిః, శివంకరః, యివి 4 న్ను, శుభమును చేసేవాని పేరు. సుకృతిః, పుణ్యవాన్, ధన్యః, యివి 3 న్ను, పుణ్యం గలవాని పేరు.

End :

అగ్నిః, వైశ్వానరః, వహ్నిః, వీతిహోత్రః, ధనంజయః, కృపీటయోనిః, జ్వల....................ష్ణవర్త్మా, శోచిష్కేశః, ఉషర్బుధః, ఆశ్రయాశః, బృహద్భానుః, కృశానుః, (పావకః,) అనలః, రోహితాశ్వః, వాయుసఖః, శిఖావాన్, ఆశుశుక్షణిః, హిరణ్యరేతాః, హుతభుక్....................చిత్రభానుః, విభావసుః, శుచిః, అప్పిత్తం యీ 34 న్ను అగ్ని దేవుని పేళ్లు. ఔర్వః, బాడబః, బడబానలః, యీ 3 న్ను బడబాగ్ని పేరు. జ్వాలః, కీలః, యీ 2 న్ను ....

Colophon : Nil

Subject :

నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో) అమరసింహునికృతి నామలింగానుశాసనమునకు తెలుంగు టీక.

Remarks :

అసమగ్రము. వ్రాంత సుమారు. తప్పులు లేకపోలేదు. గ్రంథపాతము లేదు. శైథిల్యము స్వల్పముగా గానవగును. మూడవ కాండ మసంపూర్ణముగా నున్నది. లింగాదిసంగ్రహవర్గ కడపట గొంత లుప్తము. కడపటి నూకు ప్రథమకాండమునకు సంబంధించినది.

865. నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhratīkatō)

B. 10408. Substance - palm-leaf. Leaves - 108. Lines 6 to a page. Script-Telugu. No. of Granthas - 3600. Author - ? Complete. Not printed.

Beginning :

శుభమస్తు. అవిఘ్నమస్తు.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే ॥
యస్య జ్ఞానదయాసింధోరగాధస్యానఘా గుణాః ।
సేవ్యతామక్షయో ధీరాస్స శ్రియై చామృతాయ చ ॥
హేధీరాః, జ్ఞానదయాసింధోః * * * ।
* * * * * అమృతాయ చ, సేవ్యతాం.

హేధీరాః = ఓ విద్వాంసులారా, జ్ఞానదయాసింధోః - జ్ఞాన = జ్ఞానానకున్ను, దయా = దయకున్ను, సింధోః = సముద్రమైనటువంటివిన్ని, అగాధస్య = విపయాభిలేప లేని, యస్య=యేమహేశ్వరునియొక్క, గుణాః = గుణాలు, అనఘాః = దోషరహితాలు, అక్షయః = చెడనటువంటి, సః = ఆదేవుఁడు, శ్రియై చ = సంపదకొరకున్ను, అమృతాయ చ = మోక్షంకొరకున్ను, సేవ్యతాం = సేవింపబడుగాక.

* * * * *

ఆదిత్యాః = ద్వాదశాదిత్యులు, విశ్వే = విశ్వేదేవతలు పదుండ్రు, వసవః = వసువులు యెనమండ్రు, తుషితాః = తుషితులు ముప్పై ఆర్గురు, భాస్వరాః = భాస్వరులు అరువై నలుగురు, అనిలాః = అనిలులు నలబై తొమ్మండ్రు.

End :

ఇతి సమానలింగ శేషః. యీవర్గువందు పూర్వాపరవిరోధము అయితేను, పరం = పరలింగమై వుండును. ఇంతేకాని దుష్టమైపోదు, శేషం=యిందులోను చెప్పంగా మిగిలినదల్లాను, శిష్టప్రయోగతః = మహాకవిప్రయోగాలవల్లను, జ్ఞేయం = తెలియతగినదై వుండును.

Colophon :

ఇతి లింగాదిసంగ్రహవర్గః.

ఇత్యమరసింహకృతౌ నామలింగానుశాసనే ।
తృతీయస్సామాన్యకాండస్సాంగ ఏవ సమర్థితః ॥
కవేరమరసింహస్య కృతిరేషా వినిర్మలా ।
ఆచంద్రతారకస్థా తు నామలింగానుశాసనం ॥

శ్రీసాంబసదాశివాయనమః.

శుభమస్తు. అవిఘ్నమస్తు. శ్రీ. శ్రీ. శ్రీ. మహాదేవాయ నమః.
శ్రీ. శ్రీ. శ్రీ. శ్రీ.

Subject :

నామలింగానుశాసనము. (ఆంధ్రటీకతో) అమరసింహకృతి నామలింగానుశాసనమునకు తెలుఁగు టీక.

Contents :

1 A to 27 A ప్రథమకాండము.
28 A to 61 B ద్వితీయ ,,
62 A to 108 A తృతీయ ,,

Remarks :

సమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు లేకపోలేదు. గ్రంథపాత ముందందు గాన నగు. 15, 106, 107 పత్రములు విఱిగియున్నవి. ఈషత్ క్రిమిదూషితము. మూఁడు కాండము లిందున్నవి. ముఖపత్రమున నీక్రింది విధముగ నున్నది. "వేళ్ళమరం త్రికాండలున్న తెలుగు లిపి ఆకులు 108 పూర్తి."

866. నామలింగానుశాసనము
(ఆంధ్రటీకతో)

NĀMALINGĀNUŚĀSANAMU (Āndhratīkatō)

B. 10417· Substance - palm-leaf. Leaves - 57.(101 - 157) Lines 6 to a page. Script - Telugu. No. of Granthas - 1250. Author - ? Incomplete. (IIIrd Kānda only)

Beginning:

శుభమస్తు. మూడో కాండ.

విశేష్యనిఘ్నైస్సంకీర్ణైర్నానార్థైరవ్యయైరపి ।
లింగాదిసంగ్రహైర్వర్గై స్సామాన్యే వర్గసంశ్రయాః ॥

టీక. విశేషనిఘ్నైః = విశేష్యపదాలలో గలసినవి, విశేషణాదులచేత నున్ను, సంకీర్ణైః = యీకాండయందున్ను, యితరకాండలయందున్ను చెదరియున్న పదాలచేతనున్ను; నానార్థైః = అనేకపదార్థాలు గల పదాలచేతనున్ను, అవ్యయైః = లింగనిర్ణయం లేని పదాలచేతనున్ను, లింగాదిసంగ్రహైః = స్త్రీలింగపుల్లింగనపుంసకలింగాలయందు సంగ్రహించిన శబ్దాలచేతనున్ను, వర్గాః = యేర్పరచిన అయిదు వర్గులున్ను, వర్గసంశ్రయాః = ఆయావర్గువులందు అంతర్భూతాలైన కాంతఖాంతాది వర్గువులున్ను, సామాన్యే = మూడో కాండయందు, ఉచ్యంతే = చెప్పబడుచున్నవి.

End:

ఈవర్గువందు పూర్వాపరవిరోధము అయితేను పరం = పరలింగమై వుండును, ఇంతేకాని దుష్టమైపోదు. శేషం=ఇందులోను చెప్పంగా మిగిలినదల్లాను, శిష్టప్రయోగతః = మహాకవిప్రయోగాలవల్లను, జ్ఞేయం = తెలియతగినదై వుండును. ఇతి లింగాదిసంగ్రహవర్గః.

Colophon :

ఇత్యమరసింహకృతౌ నామలింగానుశాసనే ।
తృతీయస్సామాన్యకాండస్సాంగ ఏవ సమర్థితః ॥
కవేరమరసింహస్య కృతిరేషా వినిర్మలా ।
ఆచంద్రతారకం స్థాతుం నామలింగానుశాసనమ్ ॥
శ్రీసాంబసదాశివాయ నమః.

Subject :

నామలింగానుశాసనము (ఆంధ్రటీకతో) ఇందు మూఁడవ కాండముమాత్ర మున్నది. అమరసింహకృతి నామలింగానుశాసనమున కాంధ్రటీక.

Remarks :

అసమగ్రము. వ్రాఁత గుండ్రన. తప్పులు లేకపోలేదు. శైథిల్యగ్రంథ పాతములు లేవు. ముఖపత్రమున—

" పేర్ల అమరం మూడోకాండ తెలుగులిపి ఆకులు 127 పూర్తి "

అని యున్నది.

---

867. నామలింగానుశాసనవ్యాఖ్య

(గురుబాలప్రబోధిక)

NĀMALINGĀNUŚĀSANAVYĀKHYĀ (Gurubālaprabōdhika)

B. 10419. Substance - palm-leaf. Leaves - 109. Lines 7 to a page. Script - Telugu. No. of Granthas-3800. Author - Tāllapāka Tiruvēngaḷārya. Incomplete. (Ist Kānda only.) Printed.

Beginning :

శ్రీ గురుభ్యో నమః. శుభమస్తు. అవిఘ్నమస్తు.

శ్రీవెంకటేశన సరోవిజాతా సేయం సరోజాలయలాలనీయా ।
ఇతీవ సత్యం హృదయారవిందే నివేశితా మాం కమలాలయావ్యాత్ ॥
ఆసివా సేతుసీహారగిరివిఖ్యాతనామవాక్ ॥

తాళ్ళపాకాన్నమాచార్యో వేంకటేశపదాంచితః ॥
తతోభవత్తిరుమలగురుర్గురుసమానధీః ।
భారద్వాజాన్వయపయఃపారావారకళానిధిః
తస్మాదభూన్నందవరవరహరిహరిన్మణిః ।
దీక్షితశ్చినతిమ్మాఖ్యో ముక్తాఛత్రద్వయాంకితః ॥
తదాత్మజన్మాతిరువేంగళాఖ్యో ఋగ్వేదసఖ్యో విబుధైకవంద్యః ।
సోహం జనానామతిబుద్ధిదం ప్రియం బాలప్రబోధాఖ్యమిదం కరోమి ॥
ఆలోక్య దీక్షితీయాది టీకా బాలప్రబోధికా ।
టీకామమరసింహస్య రచయత్యాంధ్రభాషయా ॥

ప్రారబ్ధమైన గ్రంథానకు విఘ్నము రాక నెరవేరేదికొరకు గ్రంథకర్త ఇష్టదేవతానమస్కారము స్తుతిరూపాన జేస్తున్నాఁడు-యస్యేతి ॥ హేధీరాః -ఓ విద్వాంసులారా! జ్ఞానదయాసింధోః.

*　　*　　*　　*

ఈ నామములకు లింగనిర్ణయం జెప్పేటట్టైతేను ప్రతిపదాలకున్ను లింగనిర్ణయం సేస్తేను సంక్షేపము గాదు. శాయకవుంటే సంపూర్ణము గాదు. అని యీ శంక రాగా తత్పరిహారార్థమై మూడు శ్లోకములచాతను యీ గ్రంథమందు తా జెప్పే గురుతు లల్లా సంజ్ఞారూపాన తెలుపుచున్నాఁడు- ప్రాయశ ఇతి.

End:

ఇతి వారివర్గః.

అటుతరువాత కాండను ముగియింప నిశ్చయించినవాడై యీ కాండమందు చెప్పంబడ్డ వర్గువుల నెల్లా సంక్షేపాన జెప్పుచున్నాడు- ఉక్తం అని. స్వః = స్వర్గమున్ను, వ్యోమ = ఆకాశమున్ను, దిక్ = దిక్కులున్ను, కాల = కాలమున్ను, ధీ = బుద్ధిన్ని, శబ్దాది = శబ్దం మొదలయిన రసగంధాదులున్ను, సనాట్యకం = నాట్యసహితమైన గీతవాద్యాదులున్ను, పాతాళ = పాతాళమున్ను, భోగి = సర్పా

లున్ను, నరక = నరకమున్ను, వారి = జలమున్ను, ఏషాం = ఈ స్వర్గాదులయొక్క, సంగతం=సంబంధవస్తువులున్ను, అది యెటువలె నంటేను – స్వర్గసంగతమైనవి దేవతాదులున్ను, వ్యోమసంగతమైన మేఘాదులున్ను, దిక్సంగతమైన దిగ్గజాదులున్ను, కాలసంగతమైన గ్రహణాదులున్ను, ధీసంగతమైన విచారాదికమున్ను, శబ్దసంగతమైన ఉదాత్తాదులున్ను, నాట్యసంగతమైన భ్రూకుంసాదికమున్ను, పాతాళసంగతమైన కుహరాదులు, భోగిసంగతమైన కంచుకాదులున్ను, నరకసంగతమైన బాధాదులున్ను, వారిసంగతమైన నౌకాదులున్ను చెప్పబడెను.

Colophon :

ఇతి స్వరాది ప్రథమః సాంగ ఏవ సమర్థితః. ఇది మొదటికాండ సవ్యాఖ్యానంతో సాంగ మాయును.

Subject :

నామలింగానుశాసనవ్యాఖ్య (గురుబాలప్రబోధిక. ప్రథమకాండము)

Remarks :

అసమగ్రము. వ్రాఁత మంచిదే. తప్పులు లే వనవచ్చును. గ్రంథ పాతము లేదు. శైథిల్య మత్యల్పము. ప్రథమకాండము మాత్ర మిందు పూర్తిగ నున్నది. ఈ గ్రంథము ముద్రితమై యున్నప్పటికిని ముద్రితప్రతికిని నీప్రతికి పాఠభేదములు పెక్కు లున్నవి. Colophon కు తర్వాత నీ క్రిందివిధముగ నున్నది.

గీ. వ్రాఁతతప్పువలన వాచకు లగువారు
తప్పు గలిగె నేని తగినయెడల
వలయు నక్షరములు వెలయఁగ బెట్టుఁడీ
సుకవు లయినవారు సురుచిరముగ.



శ్రీమత్సీతాలక్ష్మణభరతశత్రుఘ్నశ్రీరామచంద్రార్పణమస్తు.

ముఖపత్రముమీఁద నీ క్రిందివిధముగ నున్నది.

"అమరానికి తెలుగు టీకా గురుబాలబోధనీ మొదటికాండ."

868. నామలింగానుశాసనవ్యాఖ్య
(గురుబాలప్రబోధిక)

NĀMALINGĀNUŚĀSANAVYĀKAYA (Gurubālaprabōdhika)

B. 10420. Substance - palm - leaf. Leaves - 209. Lines - 8 to a page. Script - Telugu. No of Granthas - 9400. Author - Tāllapāka Tiruvēngaḷāchārya. Incomplete. (II nd Kānd only) Printed.

Beginning :

ఈప్రకారాన మొదలికాండను ముగియించి రెండోకాండయందుఁ జెప్పే వర్గువు లల్లా సంక్షేపానం జెప్పుచున్నాఁడు- వర్గాః పృథ్వ్యా అని. ఇహ = ఈ కాండయందు, సాంగోపాంగై = మృత్తికాదులైన అంగాలతోఁడనున్న కూడుకొన్నవువంటి, పృథ్వీపురక్ష్మాభృద్వనౌషధిమృగాదిభిః = భూపురశైలవనౌషధిసింహ్వాదులచాతనున్న, నృబ్రహ్మక్షత్రవిట్ శూద్రైః = మనుష్యబ్రహ్మక్షత్రియవైశ్యశూద్రుల చాతనున్న, ఉపలక్షితాలైనవర్గువులు, ఉదితాః = పుట్టగలవు. భూశబ్దం మొదలు ఇరువైయేడు భూమిపేళ్లు. సర్వం భవత్యస్యామితి భూః, భూమిశ్చ. సర్వమున్న దీనియందు కలుగుంగాఁగా, భూః, భూమిన్ని. భూసత్తాయాం, భూశబ్దము, ఊకారాంతము. రేఫాంతమైన అవ్యయ మనిన్ని అందురు. న చలతీత్యచలా - చలించనిది గాఁగా అచల ; చలకంపనే.నాస్త్యంతోఽస్యాః అనంతా-అంతము లేనిది గాఁగా అనంత.

End :

అత్ర = యీశూద్రవర్గయందు, యే యౌగికాః = యేదైనానేమొక యౌగికాలైనవువంటి మాయాకార మార్దంగికవైణవికకర్మకరనియోజ్యచౌరాక్షదేవిశబ్దాలు మొదలైన శబ్దాలు, భూరిప్రయోగత్వాత్ = ప్రయోగబాహుళ్యంవల్లను, యేకస్మిన్ = ఒక పుల్లింగమందే, వుక్తాః = చెప్పంబడెను, తే = అవశబ్దాలు, తాద్ధర్మ్యాత్ = ఆయోయోగంవల్లను, అన్యతోవృత్తాః = స్త్ర్యాదులయందు వర్తింస్తున్నవై లింగాంత రేపి = స్త్రీలింగనపుంసకలింగాలయందున్ను, పూర్ణా =

వ్యూహింపఁదగినవి. మాయాకారీ స్త్రీ, మాయాకారం బృందం, కర్మకరీ స్త్రీ, కర్మకరం బృందం, అక్షదేవినీ స్త్రీ, అక్షదేవి బృందం, అని అయౌగికాలై జాతివాచకాలైన కరణకుంభకారాదిశబ్దా లయితేను శూద్రాదిశబ్దాలవలెను పుల్లింగస్త్రీలింగాలయందు వర్తించును.

Colophon :

ఇతి శూద్రవర్గః.

శ్రీగురుభ్యో నమః. శ్రీరామచంద్రాయ నమః.

శ్రీరామ.

Subject :

నామలింగానుశాసనవ్యాఖ్య - గురుబాలప్రబోధిక (ద్వితీయకాండము)

Remarks :

అసమగ్రము. వ్రాఁత యందమైనది. ఒకే తీరున నున్నది. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇందు రెండవ కాండము మాత్రము పూర్తిగ నున్నది.

ప్రతి శుద్ధముగ నున్నది. ముద్రితప్రతికి నీప్రతికి పాఠభేదములు పెక్కులున్నవి. ముఖపత్రమున నీక్రిందివిధముగ నున్నది. “అమరానికి తెలుగు టీకా గురుబాలబోధని రెండో కాండ తెలుగులిపి ”.

869. నామలింగానుశాసనవ్యాఖ్య

(గురుబాలప్రబోధిక)

NĀMALINGĀNUŚĀSANAVYĀKHYA (Gurubālaprabōdhika)

B. 10421. Substance - palm-leaf. Leaves-403. Lines 4 to 6 to a page. Script - Telugu. No. of Granthas - 9400. Author - Tāllapāka Tiruvēngaḷāchārya. Incomplete. (IInd kānda only) Printed.

Beginning :

శుభమస్తు. రెండో కాండం మొదలు.

అస్మద్గురుభ్యో నమః.

ఈప్రకారానను మొదటికాండనం ముగియించి రెండోకాండయందుం జెప్పే వర్గువుల నల్లా సంక్షేపానం జెప్పచున్నాఁడు- వర్గాః పృథ్వీ అని. ఇహ = ఈ కాండయందు, సాంగోపాంగైః = మృత్తికాదులైన అంగలతోడనున్న కూడుకొన్నటువంటి, పృథ్వీపురక్ష్మాభృద్వనౌష ధిమృగాదిభిః = భూపురశైలవనౌషధిసింహ్యాదులచాతనున్న, నృబ్ర హ్మక్షత్రవిట్ఛూద్రైః = మనుష్యబ్రంహ్మక్షత్రియవైశ్యశూద్రుల చాతనున్న ఉపలక్షితాలైన వర్గువులు, ఉదితాః = పుట్టంగలవు. భూశబ్దం మొదలు యిరువైయేడు భూమిపేళ్లు. సర్వం భవత్య స్యామితి భూః, భూమిశ్చ. సర్వమున్ను దీనియందు కలుగుం గాఁగా భూః, భూమిన్ని. భూ సత్తాయాం. భూశబ్దము ఊకారాంతము. రేఫాంతమైన అవ్యయ మనిన్ని అందురు. న చలతీత్యచలా. చలించనిది గాఁగా అచల. చల కంపనే. నాస్త్యంతోస్యా అనంతా. అంతము లేనిది గాఁగా అనంత.

End :

అత్ర = యీశూద్రవర్గయందు, యే యౌగికాః = యేవైనానే యొక యౌగికాలైనటువంటి మాయాకారమార్దంగికవైణవికకర్మకరని యోజ్యా చొరాక్షదేవి శబ్దాలు మొదలైన శబ్దాలు, భూరిప్రయోగత్వాత్ = ప్రయోగబాహుళ్యంవల్లను, యేకస్మిన్ = ఒక పుల్లింగమందే, వుక్తాః =

చెప్పంబడెను. తే = అవశబ్దాలు, తాద్దమ్యాత్ = ఆయాయోగం వల్లను, అన్యతో వృత్తాః=స్త్ర్యాదులయందు వర్తింస్తున్నవై, లింగాంతరేపి = స్త్రీలింగనపుంసకలింగాలయందున్ను పూర్ణా = పూహింపదగినవి. మాయాకారీ స్త్రీ, మాయాకారం బృందం, కర్మ (కరీ) స్త్రీ, కర్మకరం బృందం, అక్షదేవినీ స్త్రీ, అక్షదేవి బృందం, అని అయాగికార జాతివాచకాలైన కరణకుంభకారాది శబ్దాలైతేను శూద్రాదిశబ్దాలవలెను పుల్లింగాలయందు వర్తించును.

Colophon :

ఇతి శూద్రవర్గః, శ్రీ గురుభ్యో నమః, శ్రీ మహాగణపతయే నమః.

Subject :

నామలింగానుశాసనవ్యాఖ్య. గురుబాలప్రబోధిక (ద్వితీయకాండము.)

Remarks :

అసమగ్రము. వ్రాత నానావిధములు. తప్పు లధికము. శైథిల్యము గలదు. గ్రంథపాతము నశ్లే. పత్రసంఖ్య తారుమారుగనున్నది. రెండవ కాండమాత్ర మిందున్నది. గ్రంథాంతమున విటిగిన పత్రమున నీ క్రిందివిధముగ నున్నది.

"అమరసింహావ్యాఖ్యానం రెండోకాండకు గురుబాల ప్రబోధిక పూర్తి ఆకులు 409. ఇందుకు కృష్ణభట్లు రాశిన ఆకులు 159. గ్రంథం - 3300, వెంకటసుబ్బయ్య రాశింది ఆకులు 158. గ్రంథం - 3000, చిన్న సుబ్బయ్య రాశిన ఆకులు 32. గ్రంథం - 856. వెంకటరాఘవయ్య గ్రంథం రాశిన ఆకులు 54. గ్రంథం - 134. వెంకట్రామయ్య రాశిన ఆకులు 6. గ్రంథం - 100. మహాల్లో భాగవతులున్ను లేఖర్లున్ను రాశింది. ఇహిదేజి లేదు. 30 తేది రాసకర్దనం."

870. నామలింగానుశాసనవ్యాఖ్య

(గురుబాలప్రబోధిక)

NĀMALINGĀNUŚĀSANAVYĀKHYA (Gurubālaprabōdhika)

B. 10422. Substance - palm-leaf. Leaves-87 (110-196; 177th leaf wanting) Lines 7 to a page. Script-Telugu. No. of Granthas-6500. Author - Tāllapāka Tiruvēngaḷāchārya. (IInd Kānda) Incomplete. Printed.

Beginning :

శుభమస్తు. రెండోకాండ మొదలు.

ఈ ప్రకారానను మొదటికాండను ముగించి రెండోకాండయందు జెప్పే వర్గువుల నల్లా సంక్షేపానం జెప్పుచున్నాఁడు- వర్గాః పృథ్వీ అని. ఇహ = ఈ కాండయందు, సాంగోపాంగైః = వృత్తికాదులైన అంగాలతోడనున్న కూడుకొన్నటువంటి, పృథ్వీపురక్ష్మాభృద్వనౌషధిమృగాదిభిః=భూపురశైలవనౌషధి సింహ్యాదులచాతనున్న, నృబ్రహ్మక్షత్రవిట్ఛూద్రైః = మనుష్యబ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులచాతనున్న ఉపలక్షితాలైన వర్గువులు, ఉదితాః = పుట్టంగలవు. భూశబ్దం మొదలు ఇరువైయేడు భూమిపేళ్లు. సర్వం భవత్యస్యామితి భూః, భూమిశ్చ. సర్వమున్ను దీనియందు కలుగుం గాఁగా భూః, భూమిన్ని. భూ సత్తాయాం. భూశబ్దము ఉకారాంతము. రేఫాంతమైన అవ్యయ మన్నిన్ని అందురు. న చలతీత్యచలా. చలించనిది గాఁగా అచల. చల కంపనే. నాస్త్యంతోస్యాః అనంతా. అంతము లేనిది గాఁగా అనంత.

End :

కపోతానా(ం సమూ)హః కాపోతం. గువ్వలయొక్క సమూహము కాపోత మనంబడును. శుకానాం సమూహః శాత్రం? (శౌకం) చిలుకల యొక్క సమూహం శౌక మనంబడును. మయూరాణాం సమూ(హః మాయూరం)నెమళ్లయొక్కసమూహం మాయూర మనంబడును.

తిత్తిరీణాం సమూహస్తైత్తిరం. తితువల సమూహం తైత్తిర మనం బడును. క్రీడార్థమై పెంచంబడి యిల్లు మరగిన చిలుక మొదలైన పక్షులు యిట్టి మొదలైన ప్ర ....

Colophon: Nil.

Subject:

నామలింగానుశాసనవ్యాఖ్య. గురుబాలప్రబోధిక (ద్వితీయకాండము.)

Remarks:

అసంపూర్ణము. వ్రాత మంచిదే. తప్పులు గలవు. శైథిల్య గ్రంథపాతము లత్యల్పములు. 177 వ సంఖ్యగల పత్రము గానరాదు. ముఖపత్రమునం దీ క్రిందివిధముగ నున్నది. "అమరానికి తెలుగు టీకా గురుబాలబోధినీ రెండోకాండ తెలుగులిపి ఆకులు 185. అపూర్తి."

---

871. నామలింగానుశాసనవ్యాఖ్య
(గురుబాలప్రబోధిక)

NĀMALINGĀNUŚĀSANAVYĀKHYA (Gurubālaprabōdhika)

B. 10415. Substance - palm-leaf. Leaves - 38 (23 to 60) Lines 6 to 10 to a page. Script - Telugu. No. of Granthas - 1500. Author - Tāllapāka Tiruvēngaḷāchārya. Incomplete. (IInd Kānda only, wants Beginning) Printed.

Beginning:

పుష్పం, జాతిమల్లికాయాః పుష్పం

వుండును. వ్రీహాయ=వ్రీహాలు, ఫలే = ఫలం చెప్పేటప్పుడు తమ తమ లింగాలై వుండును. యెటువలె నంటేను-వ్రీహీణాం ఫలాని వ్రీహాయః, అని పుల్లింగమై వుండును. విదార్యాద్యస్తు = నేలగుమ్మడి అనేది. విదారి మొదలైనవి, మూలే = వేళ్లు చెప్పేటప్పుడున్ను స్త్రీలిం

గాలై వుండును. పాటలా=పాదిరింజేరైన పాటలాశబ్దము, పుష్పేపి= పుష్పము చెప్పేటప్పుడున్ను స్త్రీలింగమై వుండును. నపుంసకరూప మున్ను వుండును. అది యెటువలె నంటేను - పాటలం, పాటలా అని రెండు రూపాలై వుండును.

End :

అత్ర=యీ ... నేవర్గువందు, యే యౌగికాః = యేవైనానే మొక యౌగికాలైనటువంటి, మాయాకారమార్దంగికవైణవకాదిశబ్దాలు, భూరిప్రయోగత్వాత్ = ప్రయోగబాహ్యం? వల్లను, యేకస్మిౝ = ఒక్క పుల్లింగమందే, వుక్తాః = చెప్పంబడెను, తే = ఆశబ్దాలు, తద్ధర్మాశ్రయత్ = ఆయోగంవల్లను, అన్యతోవృత్తాః = స్త్రీనపుంసక లింగాలయందు వర్తింస్తున్నవై, లింగాంతరేపి = స్త్రీలింగనపుంసక లింగాలయందున్ను వూహ్యాః = వూహింపదగినవి.

Colophon :

ఇత్యమరసింహకృతౌ నామలింగానుశాసనే ।
ద్వితీయో భూమికాండోయం సాంగ ఏవ సమర్థితః ॥
ఈ విధానను అమరసింహునికృతి అయిన నామలింగానుశాసన మనే గ్రంథమందు రెండోదైనటువంటి, అయం = యీ, భూమికాండ అనే రెండోకాండ, సాంగ ఏవ = సాంగంగానే సమర్థితః = చెప్పంబడెను.

Subject :

నామలింగానుశాసనవ్యాఖ్య,గురుబాలప్రబోధిక. (ద్వితీయకాండము.) వనౌషధివర్గమధ్యమం దారంభించి కడపటివరకున్నది.

Remarks :

అసమగ్రము. వ్రాత చాల సూక్ష్మమైనది. అందందు పత్రములు విఱిగియున్నవి. గ్రంథపాతము గానరాదు. గ్రంథము ప్రాచీనము. ముఖపత్రమున "పేళ్లమరం రెండోకాండ తెలుగులిపి ఆకులు 40 అపూర్తి" అని యున్నది.

872. నామలింగానుశాసనవ్యాఖ్య

(గురుబాలప్రబోధిక)

NĀMALINGĀNUŚĀSANAVYĀKHYA (Gurubālaprabōdhika)

B. 10416. Substance-palm-leaf. Leaves - 40. Lines 6 to 7 to a page. Script - Telugu. No. of Granthas - 1300. Author - Tāllapāka Tiruvēngaḷāchārya. Incomplete. (IInd Kāndā Available from the middle portion) Printed.

Beginning:

...... క్తకః. చేదుగలది గనక తిక్తము. దేహాపటుద్ర్వాతుత్వా త్పటు. దేహానకు పటుత్వమునుం జేసేది గనక పటువు. కటు వని కొందరందురు. కూశ్మాండకర్కారు శబ్దాలు రెండు గుమ్మడిపేళ్లు. కుత్సిత ఊష్మా అండేషు బీజేష్వస్యేతి కూశ్మాండః, ... విత్తులయందుం గలది గనక కూశ్మాండము. కూష్మాండ మని షకార మధ్యమముగా కొందరు చెప్పుదురు. తృప్తిం కరో(తీ)తి కర్కః. ఇయ ర్తీతి ఆరుః, కర్కశ్చాసావరుశ్చ కర్కారుః. తృప్తినిం జేశిదిన్ని వ్యాపించేదిన్ని గనక కర్కారువు .... ఉర్వారు కర్కటీశబ్దాలు రెండు దోసచెట్టు పేళ్లు.

End:

విద్యామాయుర్వేదమధీతే వేత్తి వా వైద్యః. ఆయుర్వేదవిద్యను చదివినవాడు గాని, యెరింగినవాఁడు గాని వైద్యుండు. చికిత్సతి, చికిత్సకః. చికిత్స చేసేవాడు గనక చికిత్సకుండు. వార్తశబ్దం మొదలు నాల్గు తెవులువల్ల బాసినవాని పేళ్లు. వృత్తిః పునర్జీవనమస్యాస్తీతి వార్తః. వృత్తి యనంగా తిరుగం బ్రతుకుట, అదిగలవాడు గనక వార్తుండు. నిర్గతః ఆమయాదితి నిరామయః. వ్యాధివల్ల బాసినవాడు గనక నిరామయుండు. అరోగతయా కలాసు సాధుః కల్యః. కళ యందు వొప్పేవాడు గనక కల్యుండు. వుల్లాఘతే సమర్థోభవతి వుల్లాఘః. సమర్థ ....

Colophon : Nil.

Subject :

నామలింగానుశాసనవ్యాఖ్య. గురుబాలప్రబోధిక (ద్వితీయకాండ) మధ్యమందు కొంతభాగము.

Remarks :

అసమగ్రము. వ్రాంత యందమైనది. తప్పులు తక్కువ. శైథిల్య గ్రంథపాతములు లేవు. రెండవ కాండ 201 వ శ్లోకము మొదలు 306 వ శ్లోకము వరకు గల భాగ మున్నది.

వనౌషధివర్గ కడపటిభాగమునుండి మనుష్యవర్గ మధ్యభాగమువరకు. ముఖపత్రము మీఁద " పేర్ల అమరం రెండోకాండ తెలుగులిపి ఆకులు 40 అపూర్తి " అని యున్నది.

---

873. గౌళికాశకునప్రబంధము

GOUḶIKĀŚAKUNAPRABANDHAMU

B. 11065 d. (b.) Substance - palm-leaf. Leaves 6. Lines 7 to a page. Script-Telugu. No. of Granthas 200. Author - Kṛshnayāmātya. Complete. Not printed ?

Beginning :

ఉ. శ్రీకరుఁడై సదాశ్రితశివ(ం)కరుఁడై కరుణారసైకర
త్నాకరుఁడై జటామకుటనవ్యసుధాకరుఁడై సమస్తవి
ద్యాకరుఁడై ప్రభాజితసహస్రవిభాకరుఁడై సుబోధము
ద్రాకరుఁడైన శంకరుఁ డుదారుఁడు నై నను బ్రోచుగావుతన్.

సీ. వరసీరదములోని మెరుపుతీగె యనఁగ
కబరిల నచ్చంద్రకల వెలుంగ
పూర్ణచంద్రునిపై పొడవెన్నె లనంగ
ముఖమునం దరహాసములు చెల్గంగ

వారిజంబులపైని పరఁగు తేఁటు లనంగ
నేత్రభాస్వత్కనీనిక లెసంగ
శైలేంద్రములపైని జారు నేరు లనంగ
భూరిసత్కుచహారములు తగంగ

గీ. నీలరుచి రత్నరుచి గూడి నెగడినటుల
శివుని సామేన నిరతంబు చెన్నుగన్న
శౌరిసోదరి కౌమారి గౌరి లోక
మాత నను జాతకృపచాత మనుచుగాత.

మ. సరలావాలహృదంతరాళకరుణాసారంబు తోరంబునై
యురమం దుద్భవ మందుచందమున నింపొందన్ ప్రకాశించు స
ద్వరహారాంతరకౌస్తుభప్రభలు తేవన్ వృద్ధియై కోటి భా
స్కరులన్ మీరఁగ నొప్పు శ్రీహరిని వాంఛాపూర్తికేన్ గొల్చెదన్.

* * * *

సీ. శబ్దశాస్త్రోక్త సుశబ్దాపశబ్దంబు
లివి యంచు పరికించు నెరుక లేక
బాహుళ్యక్షణపక్షవిపక్షంబు
లివి యంచు కణిశించు నెరుక లేక
బహువిధాలంకారవిహితావిహితవృత్తు
లివి యంచు నూహించు నెరుక లేక
సకలాంశుమధురవిస్తారచిత్రకధార
లివి యంచు భావించు లెరుక లేక

గీ. సాంప్రదాయకకవితాలసత్కవీంద్ర
కృతచమత్కృతుల్ గల సారకృతుల నెపుడు
పలుకుయుక్తుల సాక్షేపములను జేయు
సుకవుల గుణంబు లెంతురే సుకవిజనులు.

వ. అని యిష్టదేవతావందనంబును సుకవినందనము మందమతికుకవినిందనముం ఘటియించియొక కృతి నొనరింపగ నెంచి వేడ్కనుండెడు వేళనూ.

* * * * *

శా. సారాకారవటాదివీరసముదంచద్వర్తికిన్ మానవం
దారుజ్ఞానదకీర్తికిన్ కమలముద్రాభద్రవీణామణీ
హారగ్రంథసమాశ్రితోజ్జ్వలితబాహాగ్రాబ్జవిస్ఫూర్తికిన్
శ్రీరమ్యాద్భుతమూర్తికిన్ గురువరశ్రీదక్షిణామూర్తికిన్.

గీ. అంకితముగాను నాచేత పొంగబరచు
పరమగౌళికాశాస్త్ర ప్రభావవచన
కలితరసబంధురార్థప్రకాశమాన
కావ్యకథకును మార్గ మేకరణి యనిన.

గీ. పుణ్యనైమిశారణ్యసన్మునివరేణ్యు
లకిలసూతపురాణికుం డొకవినోద
మొసంగ నిటు పల్కె మును విన్న బిసరుహోద్భ
వసుతచిరజీవిమానిసంవాదకథను.

End:

క. అని పల్కరించు సూతుని
ఘనవాఙ్మకరందరసము కర్ణామృతమై
నను మానిపాలిమోదం
బున గాంచి నుతించె నతని బోధామతికిన్.

మాలిని. కమలనిధినిషంగా కైరవాప్తోత్తమాంగా
సమదవృషతురంగా సామగానప్రసంగా
కమలకరసురంగా కాంతకాంతాంతరంగా
విమలగుణతరంగా విశ్రుతామేయలింగా.

ముక్తపదగ్రస్తచంపకం

సురగిరిధర్మ ధర్మగుణసూరిమనోబ్జనివాస వాసవా
మరనుతరాజరాజరమండనమండిత కేశ కేశవా
దరనుతిభావ భావభవదాహవిరాజితసార సారస
స్ఫురదురునేత్ర నేత్రధరమోహమహీంద్రేశ తారతారకా.

అంత్యనియమపంచచామరం

పరిరాజితారిఘోషణా ప్రభావిభూతిరూషణా
పరోపదేశభాషణా ప్రపన్నపాపశోషణా
పరాసురేంద్రభీషణా విపన్నలోకపోషణా

*　　*　　*　　*

Colophon :

గద్య. ఇతి శ్రీభక్తజనానుగ్రహోద్యుక్త దక్షిణామూర్తిలీలావతార రామచంద్రేంద్ర దేశికకటాక్షవీక్షణలబ్ధలలితకవితసుధారసపాత్ర ఆపస్తంబసూత్ర లోహితగోత్ర వెల్లబూడి నారసింహార్య పౌత్ర నరహామంత్రిపుత్ర స్వామికార్యైక వాగ్విచిత్ర సకలసుకవిజనమిత్ర కృష్ణయామాత్య ప్రణీతంబైన గౌళికాశకున ప్రబంధంబు నేకాశ్వాసము. శ్రీ.

క. సకలము తానై తనలో
సకలంబును వెలయ గాంచు సద్గురుకరుణన్
ప్రకటంబగు భుక్తిము-
క్తికి మూలము వెల్లబూడి కృష్ణుం డెలమిన్ .

గురుకరుణాకటాక్షవీక్షణోపలబ్ధియు గల్గి.

శ్రీకల్యాణసుందరేశ్వరాయ నమః.

Subject :

గౌళికాశకునప్రబంధము. పార్వతీపరమేశ్వరుల సంవాదరూపమున నున్న దీ గ్రంథము. వారముల గ్రహముల ననుసరించి గౌళివాక్ఫలములు వివరముగా నిందు జెప్పఁబడియున్నవి.

Remarks :

సమగ్రము. వ్రాఁత యందమైనది. శైథిల్యము లేదు. గ్రంథపాత మధికముగ లేదు. తప్పులు లేవు. 179 సంఖ్యగల కడపటి పత్రమందు "రక్తాక్షి సంవత్సరం ఫాల్గునమాసం మధ్యస్థులు వేదమూర్తి సదాశివ భట్లు లాండిగవారి అధికారమందు జ్యోతిషం భీమన్న పద్యాలు వ్రాయించినది. 4710" అని యున్నది.

---

874. ప్రశ్నచింతామణి

PRAŚNACINTĀMANI

B. 11014. (Jyōtisha No. 46). Substance-palm-leaf. Leaves-107. Lines 4 to a page. Script - Telugu. No. of Granthas-430. Author - ? Complete. Not printed.

Beginning :

శుభమస్తు.

ప్రశ్నచింతామణి చూచేప్రకారం.

గంధాక్షతధూపం దీపం పుష్పం తాంబూలం నైవేద్యం షోడశోప చారలచేత పూజ చేసి తొమ్మిది గవ్వలున్ను అర్చించి వొక కన్య పడుచును అర్చించేది. లేకపోతేను ఒక బ్రాహ్మణుడైనాను శుచి ర్భూతుడై తలచిన కార్యం చూచేప్రకారం, గవ్వలు తొమ్మిదిమాట్లు వేయుఁగా వెల్లవెలకలగా పడఁగా గవ్వలు యెంతమాత్రం లెక్క

అవునో అంతమాత్రం తొమ్మిది తోసి మిగిలింది యంత లెక్క వస్తున్నదో అన్యో ఆకు అన్యో బంతి చూచేది. ఓం కుమారి స్వాః అనేందు చేతను మంత్రించేది. అర్చించేది. ప్రార్థించేది.

శ్రీరామ.

End :

ఈతడు వచ్చునో రాడో :

1. ఇతడు సర్వదా వచ్చును.
2. ఇతండి యింటి ఆడపడుచు దొంగ.
3. ఈ మొగవాడు మునుపుగా వచ్చును.
4. ఈ కన్నికవంక మేలు కద్దు.
5. ఈ గర్భిణిస్త్రీకి మూత్రరోగం కద్దు.
6. ఈ దేవరవంక రాజమన్నన కద్దు.
7. ఇక్కడ వున్నవారికి రాజమన్నన కద్దు.
8. ఈ వస్తువ అమ్మీన్మాని, విచారం వద్దు.
9. ఇతనికి గ్రహం పీడించును, కన్యకులకు పెట్టితే మేలు.

శ్రీరామ.

Colophon : Nil.

Subject :

ప్రశ్నచింతామణి.

సకలవిధములైన ప్రశ్నలకు నిందు నిష్టానిష్టసమాధానములు గలవు. ఇందు ప్రశ్నచేయు విధముగూడ గ్రంథాదిని గలదు.

Remarks :

సమగ్రము. వ్రాంత సుమారు. తప్పులు గలవు. శైథిల్య గ్రంథ పాతములు లేవు. గ్రంథముపైని "ఆరూఢప్రశ్నం" అని యున్నది.

875. ప్రశ్నచింతామణి

PRAŚNACINTĀMANI

B. 11015 b. (Jyōtisha No. 48) Substance - palm-leaf. Leaves-109. (1 to 109.) Lines 4 to a page. Script-Telugu. No. of Granthas-430. Author - ? Complete. Not printed.

Beginning:

శుభమస్తు. అవిఘ్నమస్తు. శ్రీరామ నీవే గతి.

ఈ సాగినాల పొస్తకం సగినాలు చూస్తె మహామంచిది.
యీ సగినాలుచే కూడివచ్చును.

ఈ గుడి గట్ట మంచిదో శబ్బరో ;

1. ఈ గుడి కట్ట మంచిది.
2. వినినాయకున్ని వెంచై నటుచును.
3. ఈ ప్రాంతం పాడ చెలిమి గద్దు.
4. ఈ తిరానాలకు పోను మంచిది.
5. ఈ తీర్తాడ చేటుబుద్ధి గద్దు.
6. ఈ రెండుకాళ్ల జీవుడు చడ్డది, కానడు.
7. ఈ రెండుకాళ్ల జీవుడు కొంట్యె కానకపోను.
8. ఇక్కడ బిడ్డ గంట్యె దేవుని యిఘ్ననం గద్దు.
9. ....

End: L. L. 108. A.

ఈ సకలమైయినా కారియం మంచిదో శబ్బరో ;

1. ఈ సకలామైయినా కారియం మంచిది.
2. ఈండిన్ని కొలావాను భాగ్యం కద్దు.
3. ఈ సరుకు ముందరా అమ్మను మంచిది.
4. ఈ కారిలితానెయి.........ల అవును.
5. ఈ ధానాన బహుభేదం వచ్చును.
6. ఇక్కడ బిడ్డ కనను మహా మంచిది.
7. ఈ అప్పు యిచ్చించి కాలాపం లేక వచ్చును.

8. ఈ వృర్ణ్లో కాఁపు వుండును, బహుభాగ్యం కద్దు.

9. ఈ సగినాలు.........ట్టు మీాదను చూచేది.

ఈ బందుకట్టు ఎట్లాను అంక్యే నూటమెమీాది యింట్లో లెక్క-చూచి చెప్పేది.

శ్రీరామా నీవే గతి.

మంగళమహాశ్రీం జేయును.

Colophon : Nil.

Subject :

ప్రశ్న చింతామణి.

సకలవిధము లైన ప్రశ్నములకును నిందు నిష్టానిష్టఫలములు చెప్ప బడి యున్నవి. ఇందు ప్రశ్న చేయువిధ మివ్వఁబడి యుండలేదు.

Remarks :

సమగ్రము. వ్రాఁత సుమారు. తప్పు లున్నవి. గ్రంథపాతము లేదు. అందందు కీటదూషితము. గ్రంథాంతమున పాము మంత్ర ములు, వేదాంత కీర్తనము, జోతిశ్శాస్త్రవిషయము వ్రాయఁబడి యున్నవి. గ్రంథముపైని “ శకునావతి ” యని యున్నది.

---

876. బృహజ్జాతకటీకా

BṚHAJJĀTAKAṬĪKĀ

B. 10981 a. Substance - Palm - leaf. Leaves - 18 (1-18) Lines 5 to a page. Script - Telugu. No. of Granthas - 190. Author - Vishnuvardhana. Incomplete. Not printed.

Beginning :

శుభమస్తు. శ్రీరామ.

సుహృత్ స్వద్రగాణనవాంశై స్థానజనస్వగ్రహోపతైశ్చదిక్షు ।
బుధాంగిరసౌ రవిభౌమౌ సూర్యసుతసితసితకాచ ॥

క్షితను వుచ్చ నున్న గ్రహమున్ను తన మిత్రక్షేత్రమున నున్న గ్రహమున్ను తన మూలత్రికోణముల నున్న గ్రహమున్ను స్థానబలవంతుని యెరిగేది. ఇది సామాన్యక్రియ. ఇకను గణితక్రియ యెట్లన్నను ఆగ్రహములు తమ తమ అత్యుచ్చభాగాలనుండి ఉక్తఫలము నిత్తురు. దానిని ఆరూపఫలము లౌను. 108 ఇ భాగల ప్రమాణం బగును.

End :

ఇట్లు వొకరి కొకరు అధికబలు లని యెరిగేది. కుజాదులకు రవితో యోగ మైనను అస్తమించు నని యెరిగేది. శనియోగ మైనను సమాన మని యెరిగేది. కుజాదులకు తమలో దాము యోగ మైనను యుద్ధ మనంబడును.

Colophon :

ఇట్లు వరాహమిహిరాచార్యులు చెప్పినట్లు గ్రహయోనిభేదాధ్యాయమునకు రాశీశాన్వయం విష్ణువర్ధనమైన దండనాయకులు చెప్పిన తెలుగు లోకహితార్థవృత్తిః. సమాప్తిః ఇతి శ్రీ వరాహమిహిరాచార్యకృతే బృహజ్జాతకే గ్రహ యోని భేదాధ్యాయో నామా ద్వితీయః.

Subject :

బృహజ్జాతకటీక. సంస్కృతమునకు ఆంధ్రటీక. టీకాకర్త పేరు విష్ణువర్ధను డగునేమో !

Remarks :

అసమగ్రము. వ్రాఁత మంచిది. తప్పులు గలవు. గ్రంథపాతము లేదు. గ్రంథము జర్జరముగా నున్నది. ఇందే హోరాప్రదీపిక యను మఱియొక జ్యోతిషగ్రంథము కూడ గలదు.

877. భీమన్నపద్యాలు

BHĪMANNAPADYĀLU

B. 11065 d. (a.) (Jyōtisha No. 102.) Substance - palm-leaf. Leaves - 168. Lines 7 to a page. Script-Telugu. No. of Granthas-5,000. Author - ? Incomplete. Not printed.

Beginning :

శుభమస్తు. మేషలగ్నం.

ప్రభవసంవత్సర చైత్రమాసంబునను మేష
లగ్నంబునను జనన మొందిన యతనికి ?

లగ్నమందు రవి శేరాజు బుధశుక్రులు రెంట రాహు

చ్చు డగు నారిట శని నెన్మిదింట కేతు
తొమ్మిదింట గురు పదింట కుజుడు
రహిఁ నుచ్చనీచగ్రహంబు లున్న గణింప
సింధుదుర్గము జన్మసీమ యగును

రంజిల్లు కృశశరీరము మొల్లకన్నును
కడు నపస్మారంబు కల్గియుండు.

నాడుతోఁ బుట్టువు లనుజులు నెనమండ్రు
బుట్టుదు రింతులు ముప్వు రగుదు
రం దగ్రసతి దూష్య యై యుండు కూతులు
కొడుకు లేగురు గల్గి కులము వెలయు
వాహనప్రముఖసంపదలు ధనంబును
ఛత్రచామరములు చాల గల్గి
రాజపూజితుఁ డయి తేజరిల్లు యశోభి
రాముఁడై దిక్కుల ప్రబలి యుండు

తరగని శివభక్తి తద్దయు దనరారు
విద్యను బుద్ధి వివేకమునను

చతురత వాక్ప్రౌఢి నతిధర్మవర్తన
వైభవంబున కడు వార్త కెక్కు

గీ. ముప్పదియు నాలుగు హాయనములకు తల్లి
తండ్రి మృతు లౌదు రాతఁడు ధరణి బ్రతుకు
డెబ్బదియు రెండు వర్షంబు లబ్బురముగ
ననిరె వేములవాడ భీమనయు తొల్లి.

End :

సీ. శ్రీరమూవరపార్వతీశ్వరవిఘ్నేశ
ముఖ దేవతాలయంబులు ఘటింప
గోపురప్రాకారగురుసౌధమందిరో
జ్జ్వలఖేయపట్టణాదుల్ఘు ఘటింప
నధితతమహాగ్రహారోపవనకూప
వాపీతటాకముల్ పస ఘటింప
గ్రామాంతరావాసగమనంబు లొనరింప
శకునంబులందు హెచ్చుగ గుణింప

గీ. నదియు గాకను సకలకల్యాణములకు
తొలుతఁ శుభసూచకంబైన ఫలము నిచ్చు
బల్లి శకునంబు దీని ప్రభావ ముడువు
వక్తలకు నిత్తు నెవ్వారు వాంఛితములు.

క. ... ...

Colophon : Nil

Subject :

భీమన్న పద్యాలు. ఇందు మేషాదిలగ్నములందు జనించినవారి కన్ని విధములైన నవాంశలయందును వివరమైన ఫలములు చెప్పఁబడి యున్నవి. మకరలగ్న ఫలములో కట్టకడపటి భాగమునఁ గొంత లుప్తము. పత్రసంఖ్య 1-106 తరువాత (107-112)మహాదశాఫలములు తత్తద్భుక్తులతోఁ జెప్పఁబడియున్నవి. (రవిదశ మొదలు గురుదశ వరకు) 112-155 మేషాదిలగ్నాంశ ఫలములు (కన్యాలగ్నంలోఁ

గొంతభాగమువరకు) 156-168 వృశ్చికలగ్నాద్యంశఫలములును సామాన్యగ్రహఫలములును, ఆహారాధాదివిషయములును గలవు. కడపట ఆశ్లేషా 3 వ పాదఫలము కొంతవరకే యున్నది. తుదిని అసంపూర్ణముగ "గౌళిఫలములు" 7 పంక్తులు మాత్ర మున్నవి.

Remarks:

అసమగ్రము. వ్రాఁత యందమైనది. పలుతెరఁగు లగు లిపులు గలవు. గ్రంథపాతము గన్పట్టు. శైథిల్యము గానరాదు. తప్పు లధికము. వేములవాడ భీమనకవి సంస్కృతమున విరచించిన జ్యోతిషగ్రంథమున కనువాదము. గ్రంథకర్త తెలియదు. గ్రంథాదిని భీమన్నకవి చరిత్రను దెలుపు నీ క్రింది సీసమాలిక యొకటి కలదు.

సీ. శ్రీకరంబై ధర చెలువు గాంచినయట్టి
భీమపురంబున ప్రేమమీర
భీమేశ్వరుండును ప్రియముతో భక్తుల
కోర్కెలొసఁగుచు కొమరుమిగుల
నొకనాడు తత్పురి యువతెలు కొందరు
భక్తి భీమేశ్వరభవనమునకు
బోయి బుత్రుల వేడ ముగ్ధత్వమున నొక
విధవ కుమారుని వేడ్క గోరె
నాలేమ ముగ్ధత కపహాసింపుచు నల
భీమేశ్వరుఁడు పుత్రు ప్రీతి నొసఁగె
ఆకాంత గర్భిణి యై గాంచె తనయుని
కలియుగాదిని ప్రేమ గడలుకొనఁగ
ప్రభవర్షంబు(న) శ్రావణమాసంబు
శుక్లపక్షంబున్న శోభనంబు
మీర పంచమి శుక్రవారంబు నల హస్త
(యందు) కన్యాలగ్నమందు వెలయ
వెలిబెట్టి రక్కాంత విధవ పుత్రుని గాంచె
నని నింద లొడిగట్టి యఖిలజనులు

నంత తత్తనయుడు నై దేండ్లబాలుడై
　　పురి బాలకులతోడ బొసంగ నాడ
జను లెల్ల గోళకు డని నిందజేసిన
　　రోషించి యాతఁడు దూషిత యని
రా యెత్తి తల్లిపై వ్రేయ బోయిన యది
　　భీమేశ్వరుడు తండ్రి వ్రేయ మనిన
వెస జని యాతని వ్రేయ నుక్కించిన
　　భీమేశ్వరుఁడు దయ పెద్ద గలిగి
ప్రత్యక్షమై వత్స రమ్మని దయ జేరి
　　పశుపక్షిమృగముఖప్రాణికోట్ల
గల్పించు కడు నన్ను యదియును నడుచును
　　జెప్పిన కవనము యుర్విలోన
కలిగించి శక్తియు కరమొప్ప జనులకు
　　బెడ్డెల నాయువు పెంపుదనర
సంపద లొసగేటి సామర్థ్యమును మరి
　　కానిది యౌ నని యైన దెల్ల
కాదని యట్టుల గావించు బలమును
　　మున్నను రాగల యది దెల్ప
పావణ్యమును నిచ్చి ప్రబలుము నీ వని
　　వర మిచ్చె పదియారు వర్షములకు
...　...　...　...　...
...　...　...　సరస్వతీ సహాయమై
యతఁ డెటు జెప్పిన నట్ల జేయుచు నుండె
　　సరిలేని కీర్తి(చే) జగతి వెలసి

గీ. అతఁడు జెప్పిన శాస్త్రమం దధికభక్తి
గలిగి నిజ మని దలచిన గలుగు శుభము
కోర్కె లెల్లను ఫలయించు గురుతరముగ
సకలజనులకు తప్పదు జగతిలోన.

878. భీమన్న పద్యాలు

BHĪMANNAPADYĀLU

B. 11065 E. (a.) Substance - palm-leaf. Leaves - 16. (1-16) Lines 14 to a page. Script - Telugu. No. of Granthas - 1080. Author - ? Incomplete. Not printed.

Beginning :

శ్రీరామజయం. కుందవచనం.

సీ. అశ్విని బుట్టిన యతఁడు కృశాంగుడు
రక్తవర్ణుండును రమ్యరూప
వంతుండు కుబ్జుండు వారిజాయతనేత్రుఁ
డన్యకాంతాలోలుఁ డరయ మఱియు
మంత్రివర్యుఁడు రాజమాన్యుండు ధనవంతుఁ
డగు నాతనికి ముప్వ రనుజు లొక్క
యనుజాత జనియింతు రంగనల్ ముగు రాదు
రందు పుత్రులు ముప్వ రాత్మజాత
యొక్కతె గలుగుదు రొప్పారగ సమీర
పితృతారకోవితాహితులు గల్గి
యుందురు కరితురగోత్కరవాహన
ప్రముఖసంపదలచే ప్రాభవంబు
దనర వర్తించును తద్ద రాజద్రోహి
యై యుండు నలుఁబది హాయనములు
బ్రతుకు శస్త్రాహతి మృతి నొందు తుద నతఁ
డహితులవలన సత్యంబుగాఁగ

గీ. ననుచు వచియించె శాస్త్రజ్ఞు లభినుతింప
నఖిలశాస్త్రవిశారదుఁ డన నెగడిన
ఘనుడు వేములవాడ భీమనయు తొల్లి
సకలజనులకు హితముగ జగతిలోన.

సీ. భరణి జనించిన నరుడు శ్యామలవర్ణుఁ
డాజానుబాహుండు నగును మఱియు
జననదేశము బాసి చని పరదేశంబు
నందుండు ముగు రాదు రతని భార్య
లం దగ్రసతి మృత యగును స్ఫోటకమున
శిగ్గ దీరకమున్నె చెలువుమీఱ
రెండవ కాంత పుత్రికలను మువ్వుర
తనయుల మువ్వుర గని జ్వరమున
మృతి పొందు మూఁడవ సతి రూపవతియును
దూషిత యై యుండు రోష మెడలి
పదునెన్మిదేండ్ల కప్పుడతియు విధవయై
సవతిపుత్రులతోడ శాత్రవంబు
బూని యర్వాది వర్షములు ధర జీవించు
తలపటిజాతకు డలఘుకీర్తి
శాలివాహనముఖసంపదన్వితుఁడును
ధనవంతు డధికవిద్యావిశార

గీ. దుండు నై యుండు దత్తపుత్రుండు నగును
తండ్రు లిరువురు మువ్వురు తల్లు లగుదు
రతని కాతడు నల్బదియారు వత్స
రములు జీవించు నిజము శాస్త్రంబు దెలియు.

End :

జన్మమందలి సుతుని గని మృతి గాంచెను
